సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 187

గురువారం | 2 మే 2024 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ నవమి రా.10.49, ధనిష్ఠ రా.11.09, వర్జ్యం ఉ.5.55 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.47 నుంచి 10.38 వరకు తిరిగి 2.55 నుంచి 3.46 వరకు

## ఇక్కడ మీ అన్న పవన్ కల్యాణ్ ఉన్నాడు



3లో

● విశాఖ జిల్లా పెందుర్తిలో వారాహి విజయభేరి సభ ● ప్రభుత్వాన్ని తీసుకెళ్లి తుంగలో తొక్కాలన్న పవన్ ● జగన్‌ను గద్దె దింపి, కూటమిని ప్రభుత్వంలోకి తీసుకురావాలని పిలుపు ● తనపై ఎర్ర కండువాలు విసిరితే ప్రయోజనం లేదన్న జనసేనాని ● నిలబడి పోరాడితేనే న్యాయం జరుగుతుందని స్పష్టీకరణ

## కేసీఆర్‌పై 48 గంటల పాటు ఈసీ నిషేధం

● తన మాటలను అధికారులు సరిగ్గా అర్థం చేసుకోలేదన్న కేసీఆర్ ● స్థానిక మాండలికాన్ని అధికారులు అర్థం చేసుకోలేదని వ్యాఖ్య ● కాంగ్రెస్ విధానాలు, హామీల అమల్లో వైఫల్యాన్నే తను ప్రశ్నించానన్న కేసీఆర్



6లో

## కేంద్రం కక్ష సాధింపు



6లో

● ప్రధాని తీరు విడ్డూరం ● మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం

రాష్ట్రంలో ఛోటా భాయ్ డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అన్న ప్రధాని మోదీ, మరి ఛోటా భాయ్ నిర్వాకాన్ని ఎందుకు క్షమిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. డబుల్ ఇంజిన్ సర్కార్కు సహకరిస్తారని ఆయన్ను వదిలేస్తున్నారా? అని అడిగారు.

## మే 13న మోడీ నామినేషన్



6లో

● ముహూర్తం ఖరారు చేసిన బిజేపీ ● వారణాసి నుంచి బరిలో దిగనున్న ప్రధాని ● ముచ్చటగా మూడో సారి పోటీ ● గెలుపు నల్లేరు మీద నడకేనంటున్న కమలనాథులు

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడో సారి ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్నారు. ఆ క్రమంలో ఆయన నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు అయింది. మే 13వ తేదీ ఆయన నామినేషన్ వేయనున్నట్లు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే ఆ రోజు ర్యాలీలో పాల్గొనే ముందు ప్రధాని మోదీ.. కాశీ విశ్వేశ్వరుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఆయన వారణాసిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. 2014 ఎన్నికల నుంచి వారణాసిలో మోదీ ఎన్నికవుతూ వస్తున్న సంగతి తెలిసిందే.

## అయోధ్యలో రాష్ట్రపతి ప్రత్యేక పూజలు

● ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో అయోధ్య ఎయిర్ పోర్ట్‌కు రాక ● స్వాగతం పలికిన యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్

అయోధ్యలో కొలువు తీరిన శ్రీరాముడిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ బుధవారం దర్శించుకున్నారు. ఆ క్రమంలో శ్రీరాముడికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ముర్మ అయోధ్య ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు.



6లో

## రష్యా క్షిపణి దాడిలో హ్యారీపోటర్ కోట ధ్వంసం..!



6లో

● ఉక్రెయిన్ తీరప్రాంత నగరమైన ఒడెస్సాలో టూరిస్ట్‌స్పాట్ ● విద్యాలయ భవనంగా గొప్పపేరు ● ఇసికందర్ క్షిపణిపై క్లస్టర్ వార్‌హెడ్‌ను అమర్చినట్లు అనుమానాలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఢిల్లీలో మోడీని, గల్లీలో కేడీని ఓడించాలి



3లో

● కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో కేసులు, అరెస్టులు తప్ప ఏమీ అభివృద్ధి చేశారు ● తన ఎంపీ గెలుపులో కూకట్ పల్లిది కీలకపాత్ర ● అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్‌పల్లిలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రూపు రేఖలు మార్చేవాడిని ● మల్కాజిగిరి ఎంపీగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించండి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

## వివేకా హత్యకు రూ. 40 కోట్ల డీల్



2లో

● సీబిఐ ఆధారాలతో అవినాష్ పనేనని తెలిసింది ● ఆధారాలు ఉన్నా అవినాష్‌ని జగన్ కాపాడుతున్నాడు ● నిందితుడికి ఎంపీ సీటు ఇవ్వడం అన్యాయం ● జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతాడు? ● బద్వేలులో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విమర్శలు

## పేదల గురించి మాట్లాడితే బాబుకు కోపం

● బాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమే ● వాళ్లకి ఓటేస్తే.. పథకాలు ఆగిపోవటం ఖాయం ● పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి ● ఏలూరు రోడ్ షోలో సిఎం జగన్ పిలుపు

బాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనని అన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. జగన్‌కు ఓటేస్తే.. సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, పొరపాటున బాబుకు ఓటేస్తే.. పథకాలు ఆగిపోతాయని మండిపడ్డారు.



3లో

## అంతా ఇంతే!




అసలే ఎండలు మరోసారి తిట్టండి సార్ ఇంకో నాలుగు రోజులు రెస్టు వస్తుంది

## జగన్‌కి ఓటేస్తే ప్రజల ఆస్తి గోవిందా



2లో

● జగన్ లాండ్ గ్రాబియింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం ● జే బ్రాండ్లతో ప్రజల ప్రాణాలను హరిస్తున్న జగ్గుభాయ్ ● డ్రైవింగ్ తెలియక రివర్స్ పాలన చేస్తున్న డ్రైవర్ జగన్ ● టిడిపి వెన్నుముక బీసీలకు తోడుగా నిలబడతాం ● చేనేత కార్మిక కుటుంబాలను ఆదుకుంటాం ● ఆయారాం, గయారాంలకు టిడిపిలో చోటు లేదు ● ప్రజల పొట్ట కొట్టి తన పొట్ట నింపుకునే దళారి జగన్ ● చీరాల ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

## తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు




● తెలంగాణలో మే 13న పోలింగ్ ● రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు పోలింగ్ సమయం పొడిగింపు ● సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్న పోలింగ్

వివరాలు-6లో

## వైసిపిని భూస్థాపితం చేసేందుకే పొత్తు



2లో

● జగన్‌కు తెలిసింది దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే ● విజనరీ, ప్రిజనరీకి మధ్య తేడాను రాష్ట్ర ప్రజలు గుర్తించాలి ● వందరోజుల్లో యువత కోసం స్కిల్ డెవలప్ మెంట్ మళ్లీ తెస్తాం ● నెల్లూరు యువగళం సభలో టిడిపి యువనేత నారా లోకేష్

# జగన్‌ను చంపేస్తానని చంద్రబాబు బహిరంగంగా వ్యాఖ్యానించినా బీజేపీ స్పందించలేదు



● జగన్‌ను చంపుతానని చంద్రబాబు బహిరంగంగా వ్యాఖ్యానించారన్న పోసాని ● రెండు సీట్ల కోసం చంద్రబాబుతో బీజేపీ చేతులు కలిపిందని ఎద్దేవా ● చంద్రబాబు నుంచి జగన్‌ను సీజేఐ కాపాడాలని విన్నపం

జగన్ ను చంపేస్తానని టీడీపీ అధినేత చంద్రబాబు బహిరంగంగా వ్యాఖ్యానించినా బీజేపీకానీ, మేధావులు కానీ స్పందించలేదని సినీ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణమురళి విమర్శించారు. కేవలం రెండు ఎంపీ సీట్ల కోసం అవినీతిపరుడైన చంద్రబాబుతో బీజేపీ చేతులు కలిపిందని అన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకుని చంద్రబాబు దేవుడైపోయాడని చెప్పారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫేక్ వీడియోకు ఉన్న విలువ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రాణాలకు లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు బారి నుంచి జగన్ ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కాపాడాలని కోరారు. కేజ్రీవాల్ ను జైల్లో పెట్టిన బీజేపీ... వేల కోట్ల ప్రజాధనాన్ని తిన్న సుజనా చౌదరిని ఎందుకు జైలుకు పంపలేదని ప్రశ్నించారు. బీజేపీలో ఉంటే ఎన్ని వేల కోట్లయినా తినొచ్చా? అని ప్రశ్నించారు. చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పోసాని అన్నారు. చంద్రబాబు మోసాలు ప్రజలందరికీ తెలుసని చెప్పారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని జగన్ సొంతం చేసుకున్నారని కొనియాడారు. ఎంత మంది కలిసి వచ్చినా జగన్ ఓడించడం సాధ్యంకాదని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో జగన్ కు ప్రజలు మరోసారి ఘన విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



# జగన్‌కి ఓటేస్తే ప్రజల ఆస్తి గోవిందా

● జగన్ లాండ్ గ్రాబియింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం ● జే బ్రాండ్లతో ప్రజల ప్రాణాలను హరిస్తున్న జగ్గుభాయ్ ● డ్రైవింగ్ తెలియక రివర్స్ పాలన చేస్తున్న డ్రైవర్ జగన్ ● టిడిపి వెన్నుముక బీసీలకు తోడుగా నిలబడతాం ● చేనేత కార్మిక కుటుంబాలను ఆదుకుంటాం ● ఆయారాం, గయారాంలకు టిడిపిలో చోటు లేదు ● ప్రజల పొట్ట కొట్టి తన పొట్ట నింపుకునే దళారి జగన్ ● చీరాల ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు



చీరాల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : చీరాల అంటే చరిత్ర కలిగిన ప్రాంతం. 1919లో చీరాల పేరాల ఉద్యమంలో బ్రిటీష్ వాళ్లు మున్సిపాలిటీ చేసి పన్నులు బాధుడే బాదుడు చేశారు. ఇప్పుడు సైకో అదే విధంగా అదే పని చేస్తున్నారు. నాడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య నేతృత్వంలో పోరాటం చేశారు. ఈ పన్నులు తట్టుకోలేక ఊరుకే ఊరే ఖాళీ చేసి రాంనగర్ అనే ఊరునే నిర్మాణం చేసుకొని నిరసన తెలిపారు. అలాగే ఉద్యమం చేసిన వారసులు ఈ చీరాల ప్రజలు. ఎన్నికల ముందు అందరి దగ్గరకు వచ్చి ముద్దులు పెట్టాడు, నెత్తిన చెయ్యి పెట్టాడు, బుగ్గలు నిమిరాడు, తీరా అధికారంలోకి వచ్చాక పిడి గుద్దులు గుద్దాడు.

**బ్రిటిష్ వాళ్లను మించిన పన్నులు ఏపీలో**

ఐదేళ్లల్లో అన్ని ధరలు పెరిగాయి, యువతకు ఉద్యోగాలు వచ్చాయా? ఈ ప్రజలు పడిన కష్టాలు చూస్తే బాధ కలుగుతుంది. టిడిపి ప్రభుత్వం ఏనాడు కరెంట్ పెంచలేదు. అదే జగన్ 9 సార్లు పెంచారు. ఒకప్పుడు రూ.200 ఉన్న కరెంట్ ధర ఇప్పుడు రూ.1000 పెరిగింది. ఇలాంటి పరిపాలన కావాలా? బ్రిటిష్ వాళ్లను మించి పన్నులు బాధుతున్నాడు. నిత్యావసర ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. బియ్యం, పప్పు, వంటనూనె, చెక్కర చేదయ్యింది.

**జే జగ్గుభాయ్ బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చలగాటం**

జగన్ ఒక దళారి, ప్రజల పొట్ట కొట్టాలో తెలిసిన వ్యక్తి. ప్రజల బలహీనతను సొమ్ము చేసుకున్నాడు. క్వార్టర్ రూ.65 ఉన్న మద్యం ధర నేడు రూ.200 పెరిగింది. తోపుడు బండ్లలోను ఆన్ లైన్లు ఉంటే మద్యం షాపులో ఆన్ లైన్ ఉందా? మ్యానిఫాక్చర్, హోల్ సేల్, రిటైల్ మనుషులందరూ జగన్ వాళ్లే. పేద వాళ్ల రక్తం తాగుతున్నారు. దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లు ఏపీలోనే ఉన్నాయి. అదే జే బ్రాండ్ అంటే జగ్గు భాయ్ బ్రాండ్లు తెచ్చారు. నాశిరకం మద్యంతో 30వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లు తెచ్చారు.

**ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టిన విధ్వంసకారి జగన్**

ఒకప్పుడు ఇసుక ఉచితంగా దొరికేది. ఇప్పుడు ట్రాక్టర్ ఇసుక రూ.5000 పెంచేశారు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా ఆత్మహత్యలు చేసుకున్నారు, రోడ్లు పాలయ్యారు. కాని జగన్ కి ఏమాత్రం లెక్కలేనితనం వచ్చేసింది. బెదిరించి భయభ్రాంతులకు గురి చేసి ఈ రాజ్యాన్ని నియంతలా పాలించాలనుకున్నారు. జగన్ అహంకారి, సైకోకి తోడు విధ్వంసమే అలవాటు. ఏ ముఖ్యమంత్రి అయినా మంచి సాంప్రదాయంతో పాలన చేశారు. కాని జగన్ మాత్రం ప్రజావేదిక కూల్చివేసి పాలన మొదలుపెట్టాడు. నేరాలు, ఘోరాలు చేయడం ఈయనకు అలవాటు. పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని అణచివేసే కుట్రకు తీశారు. దీనికి తోడు బందిపోట్లకు మించిన దోపిడీ. ఇసుక, మైనింగ్, లిక్కర్, లాండ్ మాఫియాల రాజ్యం. ఎక్కడ చూసిన ప్రైవేట్ ఆర్మీ, మరొక వైపు పోలీసుల వత్తాసు. నిన్నటి వరకు సెటిల్ మెంట్లు జరిగాయి.

**డ్రైవింగ్ తెలియక రివర్స్ పాలన చేస్తున్న డ్రైవర్ జగన్**

ఈ దుర్మార్గులను తుదముట్టించి ప్రజాస్వామ్యం నిర్మాణం చేసే బాధ్యత కూటమిది. పరిపాలన తెలిసిన వాడు ఒక పద్దతి ప్రకారం సంక్షేమానికి తోడు అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉంటుంది. కాని ఈ ముఖ్యమంత్రికి పరిపాలన చేతగాని దద్దమ్మ. డ్రైవర్ కి డ్రైవింగ్ తెలియకపోతే రివర్స్ గేర్ లో వెనక్కి వెళ్లినట్లు రాష్ట్రం రివర్స్ పాలన జరుగుతుంది. ఏ శాఖ అయినా పని చేస్తుందా? స్కూళ్లకు రంగులు కొడితే పిల్లలకు చదువు వస్తుందా? ఒక టీచర్ ని నియమించలేదు? టీచర్లను బ్రాందీ షాపుల దగ్గర కాపలా పెట్టాడు. విద్య విలువ తెలియని వ్యక్తి గురువును కూడా అవమానించారు. రూ.13 లక్షల కోట్లు అప్పు తెచ్చారు. ఆదాయం లేదు. జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే మేనిఫెస్టోపై చేతులు ఎత్తేశాడు. సంపద సృష్టిస్తే ఆదాయం వస్తుంది. నాడు నేను చేసిన అభివృద్ధిని అడ్డం పెట్టుకొని అప్పులు తెచ్చారు. ఇప్పుడు అప్పులు తెచ్చే పరిస్థితి లేదు.

**రాజధాని పేరు చెప్పలేని దౌర్భాగ్యం తెలుగు జాతిది**

జగన్ రూ.10 ఇచ్చి రూ.100 దోచేసుకుంటే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందా? ఎన్నికల మేనిఫెస్టో అధిరిపోయేలా ఇచ్చాం. అందరూ ఒక సారి చదవండి. అభివృద్ధి, సంక్షేమాలను ముందుకు తీసుకువెళ్లే సత్తా ఉన్న కూటమి. 2047కి దేశం ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలని వికసిత్ భారత్ అనే కార్యక్రమంలో ఒక విజన్ తయారు చేశారు. నాడు గతంలో 2020 విజన్ తయారు చేశాను. నాడు నేను అనుకున్న పనులన్ని హైదరాబాద్ లో నెరవేరాయి. నేడు ఆ ప్రాంతం తెలంగాణకు ఉండిపోయింది. హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు, ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మిస్తే తరువాత రాజశేఖర్ రెడ్డి ఏది కూల్చేయలేదు. కాని జగన్ ప్రజావేదిక కూల్చి అమరావతిని నాశనం చేశారు. అమరావతి పూర్తి అయ్యి ఉండి ఉంటే నేరుగా అక్కడకు వెళ్లి పనులు చక్కబెట్టుకోవచ్చు. సంక్షేమాన్ని పెంచే ఆదాయానికి అమరావతి సెంటర్ గా ఉండేది. చీరాల, బాపట్లలో పనుల కోసం హైదారబాద్, చైన్నైకి వెళ్లే దుస్తితి ఇప్పటికి ఉంది. రాజధాని పేరు చెప్పలేని దౌర్భాగ్యం తెలుగు జాతికి ఉంది. కృష్ణా డెల్టాలో నీళ్లు రాకపోతే పోలవరం ఆలస్యం అవుతుందని పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి ఆ నీళ్లు కృష్ణా డెల్టాకి ఇచ్చి ఒక నెల కంటే ముందు ఖరీఫ్ వేసేలా చేశాను. పట్టిసీమను నేను నిర్మించానన్న ద్వేషంతో నీళ్లు ఉపయోగించుకోలేని దుర్మార్గుడు జగన్. అదే జగన్ చేసిన తప్పుడు పనులను సరి చేస్తాను కాని అతనిలా విధ్వంసం చేయను.

**ఆడబిడ్డలకు పుట్టిల్లు తెలుగుదేశం పార్టీ**

ఏ పని చేసినా ప్రజలకు ఉపయోగపడాలి. మే 13 ఎప్పుడెప్పుడు వస్తుందా? కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలందరూ కసి మీద ఉన్నారు. స్వేచ్ఛగా ఆలోచించి భవిష్యత్ ఓటు వేయండి. అగ్రవర్ణాల్లో ఉండే పేదవాళ్లకు రిజర్వేషన్లు లేవని బాధపడేవారు. మొదటి సారిగా అగ్రవర్ణ పిల్లలకు 10 శాతం ఉద్యోగాలు రిజర్వ్ చేశాం. ఏ వర్గంలో ఎక్కవ మందిలో వారికి ఎక్కువ వస్తాయి. టిడిపి ఆడబిడ్డలకు పుట్టిల్లు. ఆడబిడ్డలకు ఆస్థిలో సమాన హక్కు, విద్యకు ప్రాధాన్యం ఇచ్చింది ఎన్టీఆర్. డ్వాక్రా సంఘాలను పెట్టింది కూడా టిడిపినే. దీపంతో వంట గ్యాస్ సిలెండర్లు ఇచ్చాం. మరుగు దొడ్లు కట్టించాం. పసుపు కుంకుమ కింద రూ.10వేల కోట్లు ఇచ్చాం. డ్వాక్రా సంఘాల రుణాలు కొంత వరకు మాఫీ చేశాం. అదే విధంగా ఇప్పుడు ప్రతి ఆడబిడ్డ 19 సంవత్సరాల పైబడిన వారికి నెలకు రూ.1,500 ఇస్తాం. సంవత్సారానికి రూ.18వేలు, ఐదేళ్లల్లో రూ.90వేలు ఆడబిడ్డల ఖాతాలో వేస్తాం. ఇంట్లో ఎంత మంది ఉంటే అందరకి ఇస్తాం. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలుంటే అందరికి రూ.15వేలు ఇస్తాం. ముగ్గురుంటే రూ.45వేలు, నలుగురుంటే రూ.60వేలు ఇస్తాం. వివక్షత, కటింగ్ లు లేకుండా అందరికి ఇచ్చే బాధ్యత మాది. దీపం పథకం కింద 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. చేప ఇవ్వడం కాదు చేప పట్టుకొనే విధంగా నేర్పించి ఆడబిడ్డలు ఆర్థికంగా పైకి తెచ్చే బాధ్యత తీసుకున్నాం. అందుకే ఆడబిడ్డలను శక్తివంతమైన ఆడబిడ్డలుగా, గౌరవం బ్రతికి విధంగా తయార చేసే బాధ్యత మాది.

**భూ చట్టాన్ని తెచ్చినందుకు ప్రజలందరికి జగన్ క్షమాపణలు చెప్పాలి**

జాబు రావాలంటే బాబు రావాలి. మేము రావాలంటే కూటమికి ఓటు వేయాలి. సైకోని ఇంటికి పంపించాలని అందరిలో కసి ఉంది. ఎండ ఉందని ఏమారితే కొంపలు కూలిపోతాయి. మొన్నటి వరకు బలవంతంగా సెటిల్ మెంట్లు చేసి ఆస్తులు రాసుకున్నారు. ఇప్పుడు కొత్తగా జగన్ ల్యాండ్ గ్రాబియింగ్ యాక్ట్ తీసుకువచ్చారు. మీరు ఓటు వేస్తే మీ ఆస్థి గోవిందా గోవిందా. ఇంతకముందు మీ ఆస్థి లాక్కోవడానికి బెదిరించేవాళ్లు ఇప్పుడు ఆ పని లేదా రికార్డు మార్పించేస్తారు. మీ భూమి పైన సైకో ఫోటో. మీకు జగన్ తాత భూమి ఇచ్చాడా? రేపటి నుంచి మీ భూమి మీ భూమి కాదు మనందరం ఆయన బానిసలం ఉండాల్సి వస్తుంది. భూ యాజమాన్య చట్టాన్ని ఎందుకు రద్దు చేయడం లేదు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం డీఎస్సీ తరువాత జగన్ లాండ్ గ్రాబింగ్ చట్టం రద్దుపై సంతకం చేస్తాం. ఎన్నికల వచ్చాయి కాబట్టి ఇప్పుడు జగన్ ఏం చేయలేడు కనీసం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్నో ఏళ్లుగా సెంట్ కోసం ఊళ్లల్లో గొడవలు పడతాం. అలాంటిది ఎకరాలకు ఎకరాలు మాయం అవుతున్నాయి. ఒంటిమిట్టలో రికార్డులు తారుమారు చేస్తే కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. అత్యంత దురాసకి మొత్తం బలైపోయే పరిస్థితికి వచ్చారు.

**ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా**

యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది సంవత్సరానికి 4 లక్షల ఉద్యోగాలు చొప్పున ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఫిష్ మార్కెట్ లో ఉద్యోగాలు కాదు పెద్ద పెద్ద కంపెనీల్లో, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తాం. స్కిల్ సెంటర్లు పెట్టి మీకు స్కిల్ నేర్పించి ఉద్యోగాలు ఇస్తాం. చీరాలలో ఐటీ టవర్ కడతాం. చిన్న మధ్య తరహా పరిశ్రమలకు రూ.10 లక్షల వరకు సబ్సిడీ ఇస్తాం. సామాజిక పింఛన్లు అన్ని పెంచుతాం. బీసీలకు డిక్లరేషన్ తీసుకువచ్చాం. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తాం. పింఛన్ తెచ్చింది, పెంచింది టిడిపి. రూ.4వేల పింఛన్ పెంచింది ఏప్రిల్ నుంచి ఇస్తాం. జగన్ 2028కి రూ.250, 2029కి రూ.250 పెంచానని అంటున్నారు. కాని మేం ఏప్రిల్ నుంచే పెంచుతాం. అంటే జులైలో రూ.7ఇస్తాం. దివ్యాంగులకు రూ.6వేలు ఇస్తాం. పూర్తి కాళ్లు, చేతులు లేని వాళ్లకు రూ.15వేలు ఇస్తాం. కిడ్నీ, తలసేమియాతో బాధపడే వారికి రూ.10వేలు ఇస్తాం. చంద్రబీమా ద్వారా సహజ మరణానికి రూ.5 లక్షలు, ప్రమాదశాత్తు చనిపోతే రూ.10 లక్షలు ఇస్తాం. ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా ఇస్తాం. వీటితో కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవచ్చు. డిజిటల్ హెల్త్ కార్డులు ఇస్తాం. బీపీ. షుగర్ ఉంటే ఉచిత మందుల సరఫరా చేస్తాం.

**టిడిపికి వెన్నుమొక, కంచుకోట బీసీలు**

బీసీ డిక్లరేషన్, జయహో బీసీ పెట్టాం. రూ.1.50 కోట్లు బడ్జెట్ పెడతాం. సంవత్సరానికి రూ.30వేల కోట్లు, 50 ఏళ్లకే పింఛన్ ఇస్తాం. రూ.5 వేల కోట్లు ఆదరణ కింద ఆదునిక పని ముట్లు, రూ.10వేల కోట్లతో ఉపాధి కల్పిస్తాం. చేనేత కార్మికులకు పవర్ లూం ఉంటే 500 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తాం. హ్యాండ్ లూమ్ 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇస్తాం. ప్రతి చేనేత కుటుంబానికి రూ.24వేలు ఆర్థిక సాయం అందిస్తాం. జీఎస్టీ కట్టాల్సిన అవసరం లేదు. స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ పెడతాం. మత్స్యకారులకు వేటకు వెళ్లని సమయంలో రూ.20వేలు సంవత్సరానికి ఇస్తాం. 217 జీవోను రద్దు చేస్తాం. నాయి బ్రాహ్మణులకు దేవాలయాల్లో పని చేస్తే రూ.20వేలు గౌరవ వేతనం ఇస్తాం, 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇస్తాం. యాదవులకు అనేక పథకాలకు అందిస్తాం. పాడి రైతులకు దాణా, మందులు కొనుగోలు, గోకులాలు ఏర్పాటు చేస్తాం, మేతకు డబ్బులిస్తాం. అన్న క్యాంటీన్ తీసుకువస్తాం. మద్యాన్ని నియంత్రిస్తాం. విద్యుత్ చార్జీలు కంట్రోల్ చేస్తాం. 100 రోజుల్లో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతాం. ఆక్వారైతులకు రూ.1.50 కరెంట్ ఇప్పిస్తాం. ఉచిత ఇసుక విధానం తెస్తాం. రైతన్నకు అన్నదాత కింద రూ.20వేలు ఇస్తాం.

**సంపద సృష్టించి పెంచిన ఆదాయాన్ని పేదవాళ్లకు పంచుతాం**

నియోజకవర్గంలో 2019లో టిడిపిపై అభిమానంతో ఏకపక్షంగా ఓట్లేసి గెలిపించారు. కాని అతను ఎక్కడున్నాడు? పనుల కోసం కక్కుర్తి పడే వాళ్లు రాజకీయాలకు అవసరమా? గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, పరుచూరి సాంబశివరావులకు ఇబ్బందులు ఉండవా? వాళ్లు అడ్డదారులు తొక్కలేదు. కాని ఇక్కడ గెలిచి అడ్డదారులు తొక్కుతున్నారు. అటువంటి మోసం చేసే వ్యక్తులకు గుణపాఠం చెప్పాలి. ఆయారాం, గయారాంలు మనకు అవసరం లేదు. నిక్కచ్చిగా నష్టాన్ని, కష్టాన్ని తట్టుకున్న వాళ్లనే ప్రోత్సహిస్తాం కాని వెళ్లిపోయిన వ్యక్తులు మళ్లీ పార్టీలోకి వస్తే చేర్చుకోం.

**చీరాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం**

ప్రతి గ్రామానికి తాగు నీటి సమస్య పరిష్కరిస్తాం. కుళాయి ద్వారా సురక్షిత మంచి నీరు ఇస్తాం. పంట కాలవలు రిపేర్ చేయలేని వ్యక్తి మూడు రాజధానులు కడతారంటా? తోటవారి ఎత్తిపోతల పథకానికి కృష్ణ నీరు అందిస్తాం. వ్యాపారస్థులను అన్ని విధాలుగా ఆదుకుంటాం. వైకుంతపురం రైల్వే బ్రిడ్జ్, పేరాల రైల్వే బ్రిడ్జ్ నిర్మిస్తాం. చేనేతలను ప్రోత్సహిస్తాం. టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం. సముద్రమే పొంగి ఇక్కడకు వచ్చిందా అన్న సందేహం కలుగుతుంది. మే 13న తిరుగుబాటుగా తయారయ్యి వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి బంగాళఖాతంలో కలిపేసి మన భవిష్యత్ ని మళ్లీ ముందుకు తీసుకుపోవాలన్నారు.

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వైసీపీ అరాచక పాలనను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని విజయవాడ పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 39వ డివిజన్ లో సుజనా పర్యటించారు. విద్యాధరవురం క్వారీ సెంటర్, అరవింద వీధి, టీవీ కృష్ణారావు స్ట్రీట్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలువునిచ్చారు. వైసీపీ అరాచక పాలనను ఇంటికి సాగనంపేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో కూల్చివేతలు, అరాచకాలు, అభద్రత, అశాంతి మినహా అభివృద్ధి-సంక్షేమం ఏ మాత్రం లేవన్నారు. అన్ని రంగాల్లో ఏపీకి తీవ్రమైన నష్టం వాటిల్లిందన్నారు. ఏపీని గాడిన పెట్టుకునే అవకాశం ఎన్నికల రూపంలో వచ్చిందని, విధ్వంస పాలనను సాగనంపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేంద్ర మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా సేవలందించిన తాను మాటమీద నిలబడేవాడినని పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేంద్రబిందువుగా మారుస్తానని హామీ ఇచ్చారు. సుజనాకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్ ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పైలా సోమినాయుడు జనసేన నాయకులు బాడిత శంకర్, అమ్మిశెట్టి వాసు, 39వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణ్, జనసేన డివిజన్ అధ్యక్షులు ఏలూరి శరత్ కుమార్ బీజేపీ డివిజన్ అధ్యక్షులు పచ్చిపులుసు వెంకట శివ ప్రసాద్, జనసేన డివిజన్ నాయకులు వినోద్, అబ్దుల్, రత్నకుమార్, కిరణ్, బీజేపీ నాయకులు బబ్బూరి శ్రీరామ్, పీయూష్ దేశాయ్ పాల్గొన్నారు.

## వివేకా హత్యకు రూ. 40 కోట్ల డీల్

● సీబీఐ ఆధారాలతో అవినాష్ పనేనని తెలిసింది ● ఆధారాలు ఉన్నా అవినాష్‌ని జగన్ కాపాడుతున్నాడు ● నిందితుడికి ఎంపీ సీటు ఇవ్వడం అన్యాయం ● జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతాడు? ● బద్వేలులో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విమర్శలు



బద్వేల్: బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు రూ. 40 కోట్ల డీల్ జరిగిందని వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. వివేకాను హత్య చేయించిన వ్యక్తి అవినాష్ రెడ్డి అని, ఆ సమయంలో తమకు ఈ విషయం తెలియదని, ఆధారాలు చూపించిన తర్వాత నమ్మాల్సి వచ్చిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల చెప్పారు. బద్వేల్ నియోజకవర్గం, పోరు మామిళ్లలో జరిగిన సభలో వైఎస్ షర్మిల మాట్లాడూ.. వివేకాను అవినాష్ రెడ్డి హత్య చేశాడు అని అన్ని ఆధారాలు చెబుతున్నాయని, మొబైల్ రికార్డ్స్,గూగుల్ లోకేషన్ లు అన్ని అవినాష్ వైపు చూపించాయని పేర్కొన్నారు. వివేకా హత్య కేసులో అన్ని ఆధారాలు ఉన్నా అవినాష్ రెడ్డిని సీఎం జగన్ కాపాడుతున్నారని ఆరోపించారు. ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్ట్ కాకుండా కర్ఫ్యూ సృష్టించారు. సీబీఐకి సహకరించకుండా చేసి అవినాష్ రెడ్డిని అరెస్టు కాకుండా చూశారని మండిపడ్డారు. ఇది అన్యాయం, అధర్మం అని, తాను వైఎస్సార్ బిడ్డను కనుక నిజం కోసం పోరాడతానని స్పష్టం చేశారు. గతంలో కడప ఎంపీగా వైఎస్ రాజశేఖరరెడ్డి (వైఎస్సార్), వైఎస్ వివేకా సైతం ఎంపీగా గెలిచి సేవలు అందించారు. ఇప్పుడు వారి దారిలో నడవాలని వైఎస్సార్ బిడ్డనైన తాను కడప ఎంపీగా పోటీ చేస్తున్నానన్నారు షర్మిల.గతంలో ఏం జరిగిందో తెలియక అవినాష్ రెడ్డికి టికెట్ ఇచ్చినట్లయితే, ఇప్పుడు బాబాయ్ వివేకా హత్య కేసుతో సంబంధం ఉందని తెలిసినా ఎంపీ సీట్ ఇవ్వడం అన్యాయం అన్నారు. న్యాయం కోసమే ఎంపీగా పోటీ చేస్తున్నానని, మీరు న్యాయం వైపు ఉంటారా ? అన్యాయం వైపు ఉంటారా ? అని ప్రజల్ని ఆలోచించుకోవాలన్నారు. తాను పుట్టిన గడ్డకు సేవ చేసేందుకు వచ్చాను. ఇక్కడే ఉంట.. ప్రజలకు సేవ చేస్తాను. కడప ఎంపీగా తనను గెలిపిస్తే.. కేంద్రం మంత్రిని కూడా అయి- ప్రత్యేక హోదా సాధించుకొని వస్తానని షర్మిల హామీ ఇచ్చారు.ఏపీ సీఎం జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతాడు? ఆయన ఆశయాలను ఒక్కటైనా అమలు చేశాడా ? అని షర్మిల ప్రశ్నించారు. వైఎస్సార్ కొడుకు అధికారంలో ఉండి రైతులను అప్పుల పాలు చేశాడు, వైఎస్సార్ హయాంలో వ్యవసాయం పండుగ, నేడు ఏపీలో అప్పు లేని రైతు ఎక్కడ లేడు అని విమర్శించారు. పంట నష్టపరిహారం అని జగన్ మోసం చేశాడు. ధరల స్థిరీకరణ నిధి అని మోసం, 2.35లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని నిరుద్యోగులను మోసం చేసిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. రాష్ట్రంలో 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని షర్మిల పేర్కొన్నారు.

# వైసిపిని భూస్థాపితం చేసేందుకే పొత్తు పెట్టుకున్నాం

● జగన్‌కు తెలిసింది దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే ● విజనరీ, ప్రిజనరీకి మధ్య తేడాను రాష్ట్ర ప్రజలు గుర్తించాలి ● వందరోజుల్లో యువత కోసం స్కిల్ డెవలప్ మెంట్ మళ్లీ తెస్తాం ● టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే ట్రిపుల్ ఇంజన్ అభివృద్ధి ● నెల్లూరు యువగళం సభలో టిడిపి యువనేత నారా లోకేష్

నెల్లూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఓట్లు చీలికతో ఎపి నష్టపోకూడదన్నదే మా లక్ష్యం. చంద్రబాబును అక్రమంగా జైలులో పెట్టినపుడు పవనన్న రాజమండ్ర వచ్చి కలిసి పోరాడదామని చెప్పారు. అభివృద్ధిని గాడిలో పెట్టడమే మా లక్ష్యం. సైకో సిఎంను తరిమికొడతాం, వైసిపిని భూస్థాపితం చేసేందుకే పొత్తు పెట్టుకున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు విఆర్ సి మైదానంలో నిర్వహించిన యువగళం సభలో యువనేత మాట్లాడారు. కార్యక్రమానికి హాట్ నెట్ సోషల్ మీడియా ఫౌండర్, విశాఖ, హైదరాబాద్ లో 50కిపైగా స్టార్టప్ కంపెనీలు ఏర్పాటుచేసిన ఔత్సాహిక పారిశ్రామికవేత్త, ఫోర్బ్స్ 30లో స్థానం సంపాదించిన మోటివేషన్ స్పీకర్ ఫ్రెడిక్ దేవరంపాటి కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. జగన్ కు తెలిసింది దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే. తండ్రి అధికారంలో ఉన్నపుడు భారతిసిమెంట్, సాక్షిసిమెంట్ అలాగే స్థాపించారు. సిఎం అయ్యాక మద్యం, ఇసుక గ్రావెల్ ద్వారా యథేచ్ఛగా దోచుకున్నారు. ఆయనకు స్టార్టప్ అంటే అర్థం తెలియదు. ఆయనకు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అంటే తెలియదు. దానివల్ల చాలా నష్టపోయాం. నెట్ ఫ్లిక్స్ లో కొత్త షో వచ్చింది, దానిపేరు బ్యాండేజి బబ్లూ, యాక్టర్ జగన్, డైరక్టర్ భారతి, ప్రొడ్యూసర్ ఐప్యాక్, ఇప్పటికే ఆ నాటకానికి భాస్కర్ అవార్డు వచ్చింది, గులకరాయి స్పెషల్ ఎఫెక్ట్ చూశాం. ప్రిజనరీ, విజనరీ మధ్య తేడా ను రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలి. చంద్రబాబు విజనరీ. ఎపి విభజన ఎలా జరిగిందో మీకుతెలుసు. 2014లో కట్టుబట్టలతో బయటకు వచ్చిన పరిస్థితుల్లో సచివాలయం, అసెంబ్లీ హైదరాబాద్ లో ఉండగా, చంద్రబాబు అమరావతి రాజధాని బిల్లు పెట్టారు. ఆ తర్వాత కియా, అపోలో, షామీ ఫోన్లు, టిసిఎల్, మెట్రో బోగీలు తయారుచేసే పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయి. 16లక్షలకోట్ల పెట్టుబడులు, 35లక్షల ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం చేసుకున్నాం. 5ఏళ్లలో 40వేల పరిశ్రమలు, 6లక్షల ఉద్యోగాలు కల్పించామని అసెంబ్లీలో గౌతం రెడ్డి స్వయంగా చెప్పారు.

**జగన్మోహన్ రెడ్డి ఓ ప్రిజనరీ... అన్నింటా విధ్వంసమే**

జగన్మోహన్ రెడ్డి ఓ ప్రిజనరీ. ఆయన హయాంలో గంజాయి, బూమ్ బూమ్, త్రీ క్యాపిటల్, 9 హార్స్, కోడికత్తి, స్పెషల్ గులకరాయి మేడిన్ ఆంధ్రగా మార్చారు. అడుగడుగునా కంపెనీలను ఇబ్బంది పెట్టారు. సోలార్ ఎనర్జీ పిపిఎ లు రద్దుచేశారు. అమర్ రాజాను పక్కరాష్ట్రానికి పంపేశారు. లులూనువిశాఖకు తెస్తే తెలంగాణాకు పంపారు. రిలయన్స్ , హెచ్ఎస్ బిసిని పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. రాజకీయ లబ్ధికోసం వృద్ధులకు పెన్షన్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు. వాలంటీర్లను రాజకీయాలకు వాడటంతో పక్కనబెట్టారు. ప్రభుత్వ సిబ్బందితో ఇవ్వాలని మేం చెప్పాం. వారు నియమించిన సిఎస్ ఉండటం వల్లే సకాలంలో రాలేదు. నెలలో ప్రజాప్రభుత్వం వచ్చాక వాలంటీర్లతో ఇళ్లవద్దకే పెన్షన్ ఇస్తాం. జగన్ ప్రభుత్వం విద్యార్థులకు పీజీ ఫీ రీఎంబర్స్ మెంట్, విదేశీ విద్య రద్దుచేసింది, మేం రాగానే అవి రెండు మళ్లీ పునరుద్ధరిస్తాం. మెడికల్ కాలేజిలో మెడికల్ సీట్లు అమ్మకానికి పెట్టింది. మేం వచ్చాక వైద్యకళాశాలల్లో ఫ్రీ సీట్లు పెంచుతాం.

**వాలంటీర్ ఉద్యోగం కావాలా? ఐటి ఉద్యోగం కావాలా?**

రాష్ట్రంలో యువత ఆలోచించాలి. 5వేలు ఇచ్చే వాలంటీర్ కావాలా? 50వేలు వచ్చే ఐటి ఉద్యోగం కావాలా? అనంతవురంలో పాదయాత్ర చేసేటవుడు ఒక చెల్లి కలిసింది. కియాలో ఉద్యోగం చేస్తూ నెలకు 30వేలు సంపాదిస్తున్నానని చెప్పింది. గతంలో హౌస్ వైఫ్ ని, ఇప్పుడు ఇల్లు నేనే నడువుతున్నానని చెప్పింది. ఇప్పుడు ఆమె ఏటా 3.5లక్షల జీతం అందుకుంటోంది. ప్రజాప్రభుత్వం వచ్చాక యువత అధునాతన ప్రాజెక్టులతో వస్తే ప్రభుత్వరంగంలో వారి టెక్నాలజీ ఉపయోగించుకుంటాం. నేను స్టాన్ ఫోర్డ్ లో క్రమశిక్షణ నేర్చుకున్నా. ఎగ్జామ్స్ కు ఇన్విజిలేటర్లు ఉండరు. తప్పుచేయకూడదు, తప్పును క్షమించరాదు. 80మందిలో ఒక్కరు కూడా ఎగ్జామ్స్ సమయంలో అటూఇటూ చూసేవారు కాదు. జీవితంలో పట్టుదల, క్రమశిక్షణ అవసరం, అప్పుడే అనుకున్నది సాధిస్తామన్నారు.

**జోడెడ్ల బండిలా అభివృద్ధి, సంక్షేమం ముందుకు సాగాలి**

అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా సాగాలి. సిఎం ప్రతిసారీ బటన్ నొక్కినా అంటున్నారు. బటన్ నొక్కేందుకు అప్పులు చేశారు. కరెంటు చార్జీలు 9సార్లు, ఆర్టీసి చార్జీలు 3సార్లు, ఇంటిపన్ను, చెత్తపన్ను, క్వార్టర్ బాటిల్ ధరలు పెంచారు. బటన్ నొక్కడమే సిఎం బాధ్యత కాదు. ముఖ్యమంత్రికి విజన్ ఉండాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. సమాంతరంగా సంక్షేమం కూడా చేయాలి. అప్పులు చేసి సంక్షేమం చేస్తే శ్రీలంక మాదిరి అవుతుంది. 12లక్షల కోట్లు అప్పుచేశారు. ఆ అప్పు కట్టాల్సిన బాధ్యత రాష్ట్రప్రజలదే. మా మొదటి హామీ 20లక్షల ఉద్యోగాలు. 8లక్షల ఉద్యోగాలతో రాష్ట్ర ఆదాయం రెట్టింపు అవుతుంది. సంపద సృష్టి ద్వారా వచ్చే ఆదాయాన్ని నిరుపేదలను పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు ఖర్చుపెడతాం. కియాతో అనంతవురంలో తలసరి ఆదాయం 30వేలు పెరిగిందన్నారు.

**చట్టాలను అధికారపార్టీకి చుట్టంగా మార్చారు**

2019కి ముందు నాపై ఒక్క కేసు లేదు. ఏనాడు పోలీసు స్టేషన్ కు వెళ్లలేదు. ప్రపంచబ్యాంకులో పనిచేశాను. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆరేడు సార్లు స్టేషన్ కువెళ్లివచ్చా. టిడిపి,జనసేనతో పాటు ప్రజలను కూడా తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టారు. అందుకే పాదయాత్రలో దొంగకేసులు ఎత్తివేస్తానని శిలాఫలకం వేశాను. జగన్ ప్రభుత్వంలో ఎపి ప్రజలంతా బాధితులయ్యారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయింది, కార్మిక, ఉద్యోగ, విద్యార్థి సంఘాలు కూడా బయటకు రాలేని పరిస్థితి. ఫీ రీఎంబర్స్ మెంట్ అడిగితే విద్యార్థులపై కేసులు పెట్టారు. ఎయిడెడ్ విద్యాసంస్థల ప్రైవేటీకరణపై ఆందోళనచేస్తే కళాశాలల్లోకి పోలీసులను పంపారు. అందుకే చట్టాలను ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టను అని చెప్పాం రాజ్యాంగ బాధ్యతను విస్మరించి చట్టాన్ని ఏలినవారికి చుట్టంగా మారిస్తే రాజ్యాంగం ఎందుకు? అధికారంలోకి వచ్చాక చట్టాలను ఉల్లంఘించి ప్రజలు, కార్యకర్తలను ఇబ్బందిపెట్టిన వారిని జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి జైలుకు పంవుతాం. పవన్ వాలంటీర్ల గురించి మాట్లాడితే క్రిమినల్ కేసు పెట్టారు. చంద్రబాబును 53రోజులుకు పంపారు,



నారాయణను వేధించారు. వీటన్నిటికీ మేం వచ్చాక ఫుల్ స్టాప్ పెడతాం.

**మూడేళ్లలో నెల్లూరుకు ఎయిర్ పోర్టు తెస్తాం**

చంద్రబాబు సింహం లాంటి వారు. ఎక్కడ ఉన్నా సింహం సింహమే. స్కిల్ డెవలప్ మెంట్ ఆయన గట్టిగా నమ్మారు. సీమెన్స్ తో ఒప్పందం చేసుకున్నాం. ఐటితోపాటు బ్లూకాలర్ స్కిల్స్ కూడా నేర్పించాం. ఆర్ ఎఫ్ పిలో స్పష్టంగా చెప్పాం. అందువల్లే తప్పుడు ఆరోపణలతో సిఐడి కోర్టులో చార్జిషీటువేసినా తీసుకోలేదు. మొదటి వందరోజుల్లో స్కిల్ డెవలప్ మెంట్ తెస్తాం. మా వద్ద ఉన్న అద్భుత దీపం పేరు సిబిఎన్, రాష్ట్ర ప్రజలకు కష్టాల్లోనే చంద్రబాబు గుర్తుకు వస్తారు. 2014లో సిఎం అయ్యాక సంక్షేమం, అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్లారు. 200 పెన్షన్ 2వేలుచేశారు, పరిశ్రమలు తెచ్చారు. ఆదాయం పెంచి అభివృద్ధి చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక అదే వరవడిని ముందుకు తీసుకెళ్తాం. గతంలో మాదిరిగా ఐటి పరిశ్రమలు ఎపికి తెస్తాం. విశాఖలో ఐటికి ఎకో సిస్టమ్ ఉంది. గతంలో అక్కడ అనేక పరిశ్రమలు తెచ్చాం. కృష్ణాకు హెచ్ సిఎల్, చిత్తూరుకు జోహో వంటివి తెచ్చాం. నెల్లూరుకు ఐటితోపాటు మ్యానుఫ్యాక్చరింగ్ తెచ్చే బాధ్యత నాది. కర్నూలులో ఎయిర్ పోర్టు కట్టింది చంద్రబాబు, విజయవాడ విమానాశ్రయాన్ని విస్తరించింది చంద్రబాబు. విజయవాడ ఎయిర్ పోర్టు అభివృద్ధికి గత ప్రభుత్వం భూసేకరణ చేస్తే ఈ ప్రభుత్వం ఆపేసింది. భోగావురం ఎయిర్ పోర్టుకు భూసేకరణ చేసి జిఎంఆర్ కు ఇచ్చింది కూడా చంద్రబాబే. నెల్లూరుకు ఇంకా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది. మొదటి మూడేళ్లలో నెల్లూరుకు ఎయిర్ పోర్టు తెస్తాం.

**నెల్లూరులో వార్ వన్ సైడ్ ఖాయం**

నెల్లూరును నారాయణ ఎలా అభివృద్ధి చేశారో చూశాం. 4,500 కోట్లతో అభివృద్ధి చేశారు. భూగర్భ డ్రైనేజి, పేదలకు 4వేల ఇళ్లు నిర్మించారు. 43వేల ఇళ్లకు శంకుస్థాపన చేశారు. భూగర్భ డ్రైనేజి పెండింగ్ పనులు పూర్తిచేయలేని దద్దమ్మ సర్కారు జగన్ ప్రభుత్వం. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో టిడిపికి 10కి 10 టిడిపికి ఇవ్వండి... అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం. నెల్లూరుకు పెట్టుబడులు తెస్తాం, ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటాం. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా నెల్లూరుకు సెంబ్ కార్ప్ వంటి పరిశ్రమలు తెచ్చాం. కేవలం రాజధాని తరలిస్తే అభివృద్ధి వికేంద్రీకరణ జరగదు. మెగా డిఎస్సీ అన్నారు, 2.30లక్షల ఉద్యోగాలు, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ అన్నారు. ఒక్క అవకాశం మాయలో పడి రాష్ట్రం సర్వనాశనమైంది. మా మొదటి సంతకం మెగా డిఎస్సీపైనే... అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం, ఉద్యోగాలువచ్చే వరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు.

## లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన వెంకటగిరి ప్రముఖులు



నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలన్న నారా లోకేష్ పిలువునకు విశేష స్పందన లభిస్తోంది. నెల్లూరు జిల్లా వెంకటగిరి రూరల్ మండల ఎంపీపీ తంబిరెడ్డి తనూజా రెడ్డి, ఆమె భర్త శివారెడ్డితో పాటు 20 కుటుంబాలు నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. నెల్లూరులోని పీఎస్ఆర్ కల్యాణమండపం వద్ద యువగళం క్యాంప్ లో వీరికి పసువు కండువాలు కప్పి యువనేత సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. కొత్త పరిశ్రమలు రాకపోగా.. ఉన్న పరిశ్రమలనే తరిమివేశారు. దీంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్తున్నారు. రాష్ట్ర వునర్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం కృషిచేయాల్సిన అవసరం ఉంది. పార్టీలో చేరిన వారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం గెలువునకు కృషిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో వెంకటగిరి వైస్ ఎంపీపీ భూపతి సుధాకర్, ఎంపీటీసీ గోగుల మల్లికార్జున్, సీనియర్ నాయకులు గొట్లకుంట రామచంద్రరెడ్డి, వులి సుబ్రహ్మణ్యం రెడ్డి, గున్నేరి జనార్థన్ రెడ్డి, కాపిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వెంకటగిరి సొసైటీ మాజీ అధ్యక్షులు తోట మురళీకృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి మండల పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి పాల్గొన్నారు.

## ఇది అమలు చేయడానికి సాధ్యం కాని మేనిఫెస్టో



● ఇది టీడీపీ, జనసేన మేనిఫెస్టోగానే ప్రజల్లోకి వెళుతుందన్న ఐవైఆర్ ● బీజేపీ అంటీముట్టనట్టుగానే ఉందని వెల్లడి ● ఒక రకంగా ఇది ఉమ్మడి కాని ఉమ్మడి మేనిఫెస్టో అని వివరణ

నిన్న బీజేపీ నేత సిద్ధార్థ్ నాథ్ సింగ్ సమక్షంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ విడుదల చేసిన మేనిఫెస్టోపై బీజేపీ నేత, మాజీ ఐఏఎస్ అధికారి ఐవైఆర్ కృష్ణారావు స్పందించారు. దీన్ని ఉమ్మడి మేనిఫెస్టో అనలేమని అభిప్రాయపడ్డారు. ఒక రకంగా ఉమ్మడి కాని ఉమ్మడి మేనిఫెస్టో అని అభివర్ణించారు. ఈ మేనిఫెస్టోతో బీజేపీ అంటీముట్టనట్టుగా ఉందని తెలిపారు. ఇది అమలు చేయడానికి సాధ్యం కాని మేనిఫెస్టో అని ఐవైఆర్ పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న చాలా అంశాల్లో స్పష్టత లేదని అన్నారు. టీడీపీ, జనసేన ఇచ్చిన హామీలకు, బీజేపీ విధానాలకు సారూప్యత కుదరడం లేదని స్పష్టం చేశారు. అనేక అంశాల్లో బీజేపీ జాతీయ విధానం అవలంబిస్తోందని, అందుకే ఏపీలో మేనిఫెస్టోకు దూరంగా ఉంటామన్న వైఖరిని బీజేపీ కనబర్చిందని వివరించారు. ఆ మేనిఫెస్టోను ప్రధానంగా టీడీపీ, జనసేన మేనిఫెస్టోగానే భావిస్తారని ఐవైఆర్ తెలిపారు. ఆ మేనిఫెస్టోకు బీజేపీ మద్దతు ఉంటుంది అనేది పార్టీ మాట అని అన్నారు.

# ఢిల్లీలో మోడీని, గల్లీలో కేడిని ఓడించాలి



● కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో కేసులు, అరెస్టులు తప్ప ఏమీ అభివృద్ధి చేశారు ● తన ఎంపీ గెలుపులో కూకట్‌పల్లిది కీలకపాత్ర ● అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్‌పల్లిలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రూపురేఖలు మార్చేవాడిని ● కూకట్‌పల్లి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధిస్తాం ● ఆంధ్రప్రదేశ్ 26 కులాల వారికి న్యాయం చేస్తాం ● మల్కాజిగిరి ఎంపీగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించండి ● సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఢిల్లీలో మోడీని రాష్ట్రంలో ఇప్పటికే కేడిని ఓడించామని పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలువునిచ్చారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ డివిజన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి తరఫున సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 10 సంవత్సరాలలో కెసిఆర్ చేసిన పాలనలో అక్రమ కేసులు, కార్యకర్తల మీద దాడులు, తెలంగాణ లో జరిగిన దోపిడీని ఎన్నో చూశాం అని అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో తాను అభ్యర్థిగా నిలబడితే కూకట్ పల్లి నియోజకవర్గం నుండి ఎంతోమంది కష్టపడితే ఎంపీగా గెలిచామన్నారు. తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన బండి రమేష్ గెలిచి ఉంటే కూకట్ పల్లి నియోజకవర్గ రూపు రేఖలు మార్చి ఉండే వారిమని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బస్తీలలో ఉన్న అన్నీ సమస్యలను తీర్చే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మోడీ, కేడి కలిసి ఇంట్లో ఉన్న సిలిండర్ ను 1200 చేశారని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 500 రూపాయలకే అందించామన్నారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఉచితంగా 200 యూనిట్ల కరెంటును సైతం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. మోడీ 10 ఏళ్ల పాలనలో ఐటిఐఆర్ క్యారీడర్, బయ్యారం ఉక్కు కర్మాగారం ఇవ్వలేదు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదు, మెట్రో రైల్ చందానగర్ నుంచి బీహెచ్ఈఎల్ ఇవ్వకపోగా మోడీ బీజేపీ ప్రభుత్వం చెవిలో పువ్వు పెట్టి గాడిద గుడ్డు ఇంటికి పంపించారు. అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీ కు గాడిద గుడ్డు ఇచ్చిన బిజెపికి మధ్య పోటీ జరుగుతుంది అని అన్నారు. మల్కాజ్గిరి ఎంపీగా సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు తనకు వేసే ప్రతి ఓటు సీఎం రేవంత్ రెడ్డికే ఓటు వేసినట్టు అవుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సంబంధించిన 26 కులాల గురించి ఆలోచిస్తామని న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మల్కాజ్గిరి నుండి సునీత మహేందర్ రెడ్డి కి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పరిశీలకులు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి బండి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, శేరి సతీష్ రెడ్డి, తూము శ్రీనివాసరావు, తూము ఎల్లారావు, గొట్టిముక్కల దేశాల్, ఎం భీమ్ రావు, ఏం. లక్ష్మయ్య, నల్లల రమేష్, గంధం చంద్రశేఖర్, తూము వినయ్ కుమార్, తూము సంతోష్ కుమార్, మేకల మైకెల్, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, వినయ్ కుమార్, రాజేష్ గౌడ్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టో అమలుపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు



కూటమి మేనిఫెస్టో అందరికీ ఆమోదయోగ్యంగా ఉందని ప్రజలే చెబుతున్నారని, కూటమి మేనిఫెస్టోపై వైసీపీ తప్ప మిగిలిన రాజకీయ పార్టీలన్నీ మెచ్చుకున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ మేనిఫెస్టోతో ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఇవాళ ఆయన మీడియా( జూమ్ మీటింగ్) సమావేశంలో మాట్లాడుతూ....జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, ఈ వినాశనం నుండి ఉన్నత స్థితికి తీసుకువెళ్లడానికి ప్రజా మేనిఫెస్టోను రూపొందించామని స్పష్టం చేశారు. ఈ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రూ. 14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. ఈ మేనిఫెస్టోను ఎలా అమలు చేస్తారన్న అనుమానాలు కొంతమంది వ్యక్తం చేస్తున్నారు. దాన్ని నివృత్తి చేయడం కూటమి బాధ్యత. ఉన్న సహజ వనరులను ఉపయోగించుకుంటే ప్రభుత్వానికి చాలా ఆదాయం చేకూరుతుంది. ఉన్న వనరులను వినియోగించుకుని ప్రైవేట్ పరం అవుతున్న ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు మళ్లించడం ద్వారా ప్రభుత్వం ఆదాయం పెరుగుతుంది. దీంట్లో వైసీపీ పూర్తిగా ఫెయిల్ అయ్యింది. మైన్స్ ను దుర్వినియోగం చేశారు. మద్యంలో అక్రమాలకు పాల్పడ్డారు.

## బీసీ అభ్యర్థులను గెలిపించుకుంటాం

### బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు



తెలంగాణ బ్యూరో' ప్రతినిధి:తెలంగాణలో అన్ని పార్లమెంట్ పరిధిలో బరిలో ఉన్న బీసీ అభ్యర్థులను పార్టీలకు అతీతంగా గెలిపించుకొని పార్లమెంటుకు పంపే విధంగా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ద్వారా ముందుకెళుతున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు అన్నారు.. బుధవారం బీసీ సమాజ్ ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ సమాజ్ చాలా రోజులుగా తెలంగాణలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో తమ బీసీ సమాజ్ ఆధ్వర్యంలోని కుల సంఘాల, ప్రజా సంఘాల ద్వారా 'మన ఓటు మనమే వేసుకుందాం' అనే ఒక నినాదంతో ముందుకెళ్తూ పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బరిలో నిలిచిన బిసి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. మల్కాజిగిరి నుంచి ఈటెల రాజేందర్, భువనగిరి నుంచి బూరనర్సయ్య గౌడ్, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్, మెదక్ నుంచి నీలం మధు ముదిరాజ్, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సికింద్రాబాద్ నుంచి పద్మారావు గౌడ్, హైదరాబాద్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ లకు బీసీ సమాజ్ మద్దతు తెలువుతున్నట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడాల శ్రీనివాస్ సాగర్, యువజన నాయకుడు నల్లతీగల రాజు, హైదరాబాద్ జిల్లా నాయకులు మానేకర్ విజయ్ కుమార్, జల్లి సావంత్ గిరి మందుల తదితరులు పాల్గొన్నారు.

# పేదల గురించి మాట్లాడితే బాబుకు కోపం

● బాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమే ● వాళ్లకి ఓటేస్తే.. పథకాలు ఆగిపోవటం ఖాయం ● పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి ● ఈ ఎన్నికలు.. అయిదేళ్ల భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి ● మంచి చేసిన జగన్‌కి మీరంతా అండగా నిలవాలి ● ఏలూరు రోడ్ షోలో సీఎం జగన్ పిలుపు



ఏలూరు: బాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనని అన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. జగన్‌కు ఓటేస్తే.. సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, పొరపాటున బాబుకు ఓటేస్తే.. పథకాలు ఆగిపోతాయని మండిపడ్డారు. వచ్చే ఎన్నికలు జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్నవి కావు.. పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్నవని పేర్కొన్నారు. ఇది కులాల మధ్య యుద్ధం కాదు.. క్లాస్ వార్ అని తెలిపారు. ఈ యుద్ధంలో ఓ వైపు పేదలు ఉంటే మరోవైపు పెత్తందార్లు ఉన్నారని అన్నారు. ఏలూరులో సీఎం జగన్ ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. సీఎం జగన్ ప్రచార సభకు ప్రజాభిమానం పోటెత్తింది. జై జగన్ నినాదాలతో ఏలూరు మార్మోగిపోయింది. ఈ సందర్భంగా సభకు హాజరైన జనసమూహాన్ని ఉద్దేశిస్తూ సీఎం మాట్లాడారు వచ్చే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు.. అయిదేళ్ల భవిష్యత్తును నిర్ణయిస్తాయని చెప్పారు.. మంచి చేసిన జగన్ పేదల పక్షాన ఉన్నాడని తెలిపారు. పేదల పక్షాన ఉన్న జగన్‌ను చూసి బాబుకు కోపమొస్తుందని దుయ్యబట్టారు. తాను పేదల గురించి మాట్లాడుతుంటే చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మకు కోపం వస్తుందని మండిపడ్డారు.

## మహిళలకు ఏదైనా సాధ్యమే



గుంటూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : కష్టపడే తత్వం, పట్టుదలతో సాధించడం వంటి లక్షణాలు మహిళలను సమాజంలో ప్రత్యేకంగా నిలువుతాయని నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి ఆటోనగర్ లోని పై కేర్ డేటా సెంటర్ ను ఆమె సందర్శించారు. 2017లో ఐటీ మంత్రిగా నారా లోకేష్ ఆహ్వానం మేరకు పై కేర్ కంపెనీ మంగళగిరికి వచ్చింది. ఈ కంపెనీలో ప్రస్తుతం 635 మంది యువతీయువకులు ఉద్యోగం చేస్తున్నారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ సరైన ప్రోత్సాహం ఇవ్వాలే కానీ మహిళలు అద్భుతాలు సృష్టిస్తారు. ఒక ఐటీ కంపెనీలో ఇంతమంది మహిళలు పనిచేయడం నేను మొదటిసారి చూస్తున్నాను. నేనివ్వాళ హెరిటేజ్ ఫుడ్స్, బసవతారకం క్యాన్సర్ హాస్పటల్, ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహణలో భాగస్వామిని అయ్యానంటే అందుకు నా భర్త నారా లోకేష్ గారు, మా అత్తమామల సహకారమే కారణం. గడిచిన ఐదేళ్లుగా రాష్ట్రం నుంచి అనేక కంపెనీలు వెళ్లిపోయాయి. కొత్త కంపెనీల జాడ లేదు. యువత ఉద్యోగాలు లేక పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు తలెత్తాయి. నేను మీ యువతను కోరేది ఒక్కటే. జాగ్రత్తగా ఆలోచించి ఓటేయండి. అభివృద్ధికి పట్టం కట్టండి. మన ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నిరుద్యోగం అనే మాట వినబడదు. అలాగే..రాబోయే కాలంలో ఈ పై కేర్ కంపెనీ 10 వేల మందికి ఉపాధి కల్పిస్తుందని నాకు నమ్మకం ఉంది. పై కేర్ కంపెనీ చైర్మన్ శ్రీమన్నారయణ మాట్లాడుతూ 2014-19 మధ్య ఏపీకి వచ్చిన మొట్టమొదటి ఐటీ కంపెనీ మా ఈ పై కేర్ డేటా సెంటర్. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని నారా లోకేష్ ఎంతో తపన పడేవారు. ఆయన ప్రోత్సాహంతోనే మంగళగిరిలో కంపెనీ ప్రారంభించాం. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి మాకు ఎటువంటి సహకారం అందలేదు. అయినప్పటికీ మేము ధైర్యంగా కంపెనీ నడుపుతున్నాం. భవిష్యత్ లో మరింతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. నారా బ్రాహ్మణితో మాట్లాడేందుకు ఐటీ ఉద్యోగులు ఉత్సాహం కనబరిచారు. భవిష్యత్ లో మరిన్ని కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. కార్యక్రమం జరిగినంతసేవు కంపెనీ ప్రాంగణమంతా జై బాలయ్య నినాదాలతో హోరెత్తింది.

## ఎన్నికల్లో దళితులు జగన్‌కు బుద్ధి చెప్పాలి




విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : జగన్ మోహన్ రెడ్డి 5 సంవత్సరాల పాలనలో ఈ దేశ చరిత్ర లోనే మెదటి సారి 15 వేల కోర్టు ధిక్కరణ కేసులు నమోదయ్యాయని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి.సురేంద్ర బాబు అన్నారు. బుధవారం ఏలూరులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. న్యాయ వ్యవస్థ లేకపోతే ,లేదా న్యాయస్థానాలు స్పందించకపోయి ఉంటే మన పరిస్థితి ఏమిటో ఒకసారి ఆలోచించాలని కోరారు. ప్రభుత్వం బిల్డింగ్ లకు పాఠశాలకు, పంచాయతీలకు, గ్రామ సచివాలయాలకు ప్రభుత్వ డబ్బులతో వైఎస్ఆర్ పార్టీ రంగులు వేస్తే కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా లెక్క చేయకుండా పబ్లిసిటీ పిచ్చితో రంగుల పిచ్చిలో ఉన్న జగన్ ప్రభుత్వాన్ని హైకోర్టు పిలిచి చీవాట్లు పెడితేగాని విన్నని పరిస్థితి. రాజధాని అమరావతి కక్ష పూరితంగా సర్వనాశనం చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కోర్టు మొట్టికాయలు వేస్తే కాని విన్నని పరిస్థితి. అమరావతి దళిత రైతులు పైనే ఎస్సీ ఎస్టీ అట్రా సీటి కేసులు పెడితే కోర్టు పోలీసులను పిలిచి చీవాట్లు పెడితేగాని విన్నని పరిస్థితి. అక్రమ ఇసుక తవ్వకాలు పైన నేషనల్ గ్రీన్ ట్రిబ్యూన్ చెప్పిన, కోర్టు చెప్పిన వినని వైనం మన రాష్ట్రంలో ఉంది. సుప్రీంకోర్టు తిడితేగాని విన్నని పరిస్థితి. పేద విద్యార్థులకు బెస్ట్ అవెలబుల్ పథకం ద్వారా అంద వలసిన ఫీజులు హైకోర్టు చెప్పిన విన్నని పరిస్థితిలో , సుప్రీంకోర్టు పిలిచి చీవాట్లు పెడితేగాని విన్నని పరిస్థితి. డాక్టర్ సుధాకర్ కేసు, కోడికత్తి శ్రీను కేసు, జగనన్న కాలనీల భూములు, జీవో నెంబరు 1, పోలవరం కాలువ మట్టి తరలింపు, కొత్తూరు తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ లో అక్రమ మైనింగ్ కేసు ఇలా అనేక కేసులో కోర్టు లు, కాగ్ లాంటి వ్యవస్థలు చీవాట్లు పెట్టిన పరిస్థితులు. దీనిని బట్టి అర్థం అవుతుంది జగన్ పాలన ఎలా సాగిందో. ప్రతి మీటింగ్ లో నా ఎస్సీ లు, నా ఎస్టీ లు , నా మైనారిటీ లు అని చెప్పే జగన్ ఎస్సీ లకు గత ప్రభుత్వాలు అమలు చేసిన 27 పథకాలను రద్దు చేశాడు. చట్టబద్ధంగా ఎస్సీ ఎస్టీలకు అందవలసిన సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలకు దారి మళ్లించిన వ్యక్తి జగన్. దళితులు ఎక్కువగా ఉన్న అమరావతి రాజధాని పూర్తిగా నాశనం చేసి దళితుల భూములు లాక్కున్న వ్యక్తి జగన్. దళితులను చంపి డోర్ డెలివరీ చేపించిన వ్యక్తి జగన్.

# ఇక్కడ మీ అన్న పవన్ కల్యాణ్ ఉన్నాడు

● విశాఖ జిల్లా పెందుర్తిలో వారాహి విజయభేరి సభ ● ప్రభుత్వాన్ని తీసుకెళ్లి తుంగలో తొక్కాలన్న పవన్ ● జగన్‌ను గద్దె దింపి, కూటమిని ప్రభుత్వంలోకి తీసుకురావాలని పిలుపు ● తనపై ఎర్ర కండువాలు విసిరితే ప్రయోజనం లేదన్న జనసేనాని ● నిలబడి పోరాడితేనే న్యాయం జరుగుతుందని స్పష్టీకరణ



విశాఖ జిల్లా పెందుర్తి వారాహి విజయభేరి సభలో జనసేనాని పవన్ కల్యాణ్ ప్రసంగించారు. ప్రభుత్వాన్ని మార్చండి... తీసుకెళ్లి తుంగలో తొక్కండి అని పిలువునిచ్చారు. మార్చుదాం... సంకల్పిద్దాం... బలమైన భవిష్యత్తును నిర్మించుకుందాం అని పేర్కొన్నారు. అంతకుముందు ఆయన తన ప్రసంగంలో వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఏ మూలకు వెళ్లినా భూ కబ్జా బాధితులు కనిపిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వం మూడు కబ్జాలు, ఆరు సెటిల్మెంట్లతో ఉందని విమర్శించారు. దీనిపై మాట్లాడాల్సింది, చొక్కా పట్టి నిలదీయాల్సింది ప్రజలేనని, ప్రజలు రోడ్లపైకి వచ్చి పోరాడితేనే మార్పు తథ్యం అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అంతేతప్ప, తాను ప్రసంగిస్తుంటే ఎరువు కండువాలు విసిరితే ప్రయోజనం లేదని పవన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక సమస్యపై ధైర్యంగా నిలబడాలి, తిరగబడాలి... మీకు జగన్ ఉద్యోగాలు ఇవ్వలేదు, ఫీజు రీయింబర్స్ మెంట్ చేయలేదు, ఉపాధి అవకాశాలు కల్పించలేదు... అతడికి ఓటేస్తారా? మరి ఏం చేద్దాం... జగన్ ను గద్దె దించుదాం, మన కూటమి ప్రభుత్వాన్ని స్థాపిద్దాం. పరిశ్రమల్లో స్థానిక యువతకు 75 శాతం ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నాడా, లేదా? పరిశ్రమల్లో యువత ఉపాధి పొందేందుకు అవసరమైన స్కిల్ డెవలప్ మెంట్ కు చర్యలు తీసుకున్నాడా? ఓట్లేయించుకుని రూ. 5 వేల జీతంతో వాలంటీరు ఉద్యోగాలిస్తే సరిపోతుందా? ఇలాంటి వాళ్లకు మీరు ఓట్లేస్తారా? ఇక్కడ పెందుర్తి నుంచి జనసేన అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల రమేశ్ బాబు, అనకాపల్లి ఎంపి స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా సీఎం రమేశ్ పోటీ చేస్తున్నారు. వారిద్దరికీ మీ విలువైన ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి. ఇవాళ మీరు అడగొచ్చు... అన్నా మీరు ఫలానా వారికి ఓటేయాలని చెబుతున్నారు... ఓటు వేసిన తర్వాత పనులు చేయకపోతే ఎట్లా అంటే... మీ అన్న పవన్ కల్యాణ్ ఉన్నాడు... వాడు ఉండగా మీకు కష్టం ఏంటి? నేనున్నాను కదా... నేను పని చేస్తా, ఈ ఇద్దరితో పని చేయిస్తా. ఈ మేరకు హామీ ఇస్తున్నా. నేను పారిపోను. కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడవని అధికారం ఎందుకు? అంటూ పవన్ పేర్కొన్నారు.

## కార్మికులకు అండగా కలవపూడి శివ



పశ్చిమగోదావరి: కార్మికులకు అండగా నిలబడి వారి సంక్షేమానికి కృషి చేస్తానని ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేటుకురి శివరామరాజు కలవపూడి శివ అన్నారు. బుధవారం మే దినోత్సవం సందర్భంగా పలువురు కార్మికులకు మే డే సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులతోనే దేశ రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని కార్మికులు కష్టపడి పనిచేసే తత్వం ఉంటుందని కష్టపడ్డవాడికే కమనైన భోజన ధర్మాలన్న ఉద్దేశంతో చట్టాలు రూపొందించాలని దేశానికి స్వతంత్రం సిద్ధించి 70 సంవత్సరాల అయినప్పటికీ ఇంకా కార్మికులు ఇబ్బందుల్లోనే ఉండడం దురదృష్టకరమన్నారు. తననుండి నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా కార్మిక దినోత్సవం సందర్భంగా విస్సాకోడేరు సమీప గ్రామాల భవన నిర్మాణకార్మికుల ఆహ్వానం మేరకు కలవపూడి శివ తనయుడు అభిరామ్ వర్మ కార్మిక దినోత్సవ వేడుకలలో పాల్గొని కార్మికుల కోసం శివ గతంలో ఏం చేశారో వివరించి ఈసారి జెండాలని చూసి కాకుండా మనుషులను చూసి శివ జనం కోసం ఏమి చేశారో చూసి ఓటు వేయాలని కార్మికులతో మాట్లాడుతూ కోరారు.తన తండ్రి ని సింహం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.జెండాలను కాదు, మనుష్యులను చూసి, ఓటు వేయమన్నారు. తెలుపు రంగు బ్యాలెట్ బాక్స్ పై ఉన్న 9 వ నెంబర్ సింహం గుర్తు పై ఓటు వేసి శివ ను గెలిపించాలని కోరారు దీనికి కార్మికుల నుండి ప్రజల నుండి ఆశించినంతగా స్పందన లభించింది.

# ప్రజలను మోసగించడానికే చంద్రబాబు ప్రయత్నం

● చంద్రబాబు బూటకపు హామీలు...అబద్ధపు మాటలను ప్రజలు నమ్మడం లేదు ● అధికారం కోసం టిడిపి కూటమి అడ్డదారులు ● డిప్యూటీ సీఎం, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్

జలుమూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ప్రజలను మరోసారి మోసగించడానికి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నాడని, ప్రజలెవ్వరు చంద్రబాబు కూటమి మాయ మాటలు అబద్ధపు హామీలు వినే పరిస్థితుల్లో లేరని మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. బుధవారం జలుమూరు మండలం చల్లపేట, రావిపాడు పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు కూటమి పైన ప్రజలెవరికి విశ్వాసం లేదని, చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో మీద అసలు నమ్మకమే లేదని ఆయన ఆరోపించారు. గతంలో చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోను తెలుగు దేశం పార్టీ వెబ్సైట్ నుండి తొలగించిన విషయం ప్రజలందరూ గుర్తు చేసుకుంటున్నారని, మేనిఫెస్టో హామీలను చెత్తబుట్టలో వేసిన ఘనత చంద్రబాబుదైతే వైయస్సార్ మేనిఫెస్టో నీ ఒక భగవద్గీతగా కురాన్ గా బైబిల్ గా భావించి 99శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ ఇప్పటికే బలంగా జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మళ్ళీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరూ మేలు చేసిన జగన్మోహన్ రెడ్డికి మళ్లీ మద్దతుగా నిలవాలని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన పిలువునిచ్చారు. అలాగే ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ ను కూడా గెలిపించుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందని, నాకు వేసిన ప్రతి ఓటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ కు కూడా వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా చల్లవానిపేట రావిపాడు పంచాయతీల్లో ప్రచారం చేపట్టిన వైసీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణ దాస్ కు ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది. అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు దాస్ అన్న ఎన్నికల ప్రచారంలో పాల్గొని దాస్ అన్న వెంట నడిచారు. ఇంటింటా నుదుటి తిలకాలు పెట్టి కర్పూర హారతులు ఇచ్చారు. మహిళల సైతం వైయస్సార్ కండువాలు కట్టుకొని భుజాన వైసిపి జెండాను ఎత్తుకొని ఫ్యాను గుర్తుకే మన ఓటు అంటూ నినాదించారు. అలాగే ఈ ప్రచారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, యువ నాయకులు ధర్మాన రామలింగం నాయుడు (పెదబాబు) కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, పిఏ సిఎస్ అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు, మొజ్జాడ శ్యామలరావు, జేసి ఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, మాజీ పిఎ సిఎస్ అధ్యక్షులు బుక్కా లక్ష్మణరావు, ఎంపిటిసి పోన్నాడ విజయ్ కుమార్, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి గురువిల్లి రమణి, యువజన విభాగం అధ్యక్షుడు జుత్తు నేతాజీ, కోన దాము, దాము మన్మధరావు, ధర్మాన రమణ, తర్ర జీవరత్నం, వాన గోవిందరావు, అలాగే స్థానిక నాయకులు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



భారత క్రికెట్ జట్టు వికెట్ కీపర్ బ్యాట్స్ మ్యాన్ రిషబ్ పంత్ అంటేనే దూకుడైన షాట్ లకు, హార్డ్ హిట్టింగ్ బ్యాటింగ్ కు మారుపేరు అనే విషయం ప్రతి భారత క్రికెట్ జట్టు అభిమానికి విధితమే.ఒక విధంగా చెప్పాలంటే అత్యంత విజయవంతమైన కెప్టెన్,వికెట్ కీపర్ బ్యాట్స్ మ్యాన్ గా భారత క్రికెట్ జట్టుకు విశేషమైన సేవలు అందించిన మహేంద్ర సింగ్ ధోని తర్వాత భారత క్రికెట్ జట్టుకు లభించిన కోహినూర్ వజ్రం ఈ రిషబ్ పంత్. ఇప్పటికే 30 టెస్టుల్లో 2 వేలకు పైగా పరుగులు, వన్డే ల్లో 850 పైగా పరుగులు, టీ - 20 క్రికెట్ లో 960 పైగా పరుగులు, ఐపీఎల్ మ్యాచుల్లో 4000 పైగా పరుగులు, టెస్టు మ్యాచుల్లో 5 సెంచరీలు తన ఖాతాలో వేసుకోవడంతో పాటు కీపర్ గా సైతం దాదాపు 118 మందిని పెవిలియన్ కు చేర్చి అందరి చేత శెభాష్ అనిపించుకున్నారు ఈ అసలు సిసలు వికెట్ కీపర్ బ్యాట్స్ మ్యాన్ రిషబ్ పంత్. అయితే తన కెరీర్ ఉచ్ఛ దశలో వున్నప్పుడు అన్యూహంగా, విధి వక్రీకరించి కారు ప్రమాదానికి గురి అయ్యి దాదాపు చాలా రోజుల వరకు ఆసుపత్రి లోనే పంత్ ఉండాల్సి వచ్చింది.శస్త్ర చికిత్సలు, స్కానింగ్ పరీక్షలు, రిపోర్టుల తోనే అతని కాలం సాగిపోయింది. అయితే అంచెలంచెల పట్టుదల,ఎనలేని ఆత్మస్థైర్యం, కఠోర సాధన తో మళ్ళీ క్రికెట్ రంగం లోకి కాలు మోపారు ఈ డేర్ అండ్ డాషింగ్ బ్యాట్స్ మ్యాన్ రిషబ్ పంత్. అందులో

## పడిలేచిన కెరటం రిషబ్ పంత్

భాగంగా ఇటీవల ఐపీఎల్ మ్యాచుల్లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తరపున కెప్టెన్ గా మళ్ళీ రంగప్రవేశం చేయడమే కాదు, మళ్ళీ పూర్వపు పంత్ ను గుర్తు చేస్తూ బ్యాటింగ్ లో పదును, వికెట్ కీపింగ్ లో చురుకుదనం, మైదానంలో అతని కదలికలు,కెప్టెన్సీ నైపుణ్యం వెరసి కొత్త పంత్ ను మనమంతా చూస్తుండటం ఎంతైనా హర్షణీయం. అంతేకాదు బ్యాటింగ్ లో గతంలో లాగే ర్యాంప్ షాట్ లు, స్విచ్ హిట్ లు, ఒంటి చేత్తో సిక్సర్లు, ఏ బౌలర్ ను వదలకుండా ఊచకోత కోయడం సగటు క్రికెట్ అభిమానులను సంతృప్తి పరచాయి అనే మాట సత్య దూరం కాదు.ఇక ఈ వికెట్ కీపర్ బ్యాట్స్ మ్యాన్ రిషబ్ పంత్ యొక్క వీర బ్యాటింగ్ ప్రతాపం విషయానికి వస్తే అంతర్జాతీయ క్రికెట్ లో ఆస్ట్రేలియా ఆటగాడు ఆడమ్ గిల్ క్రిస్ట్ ను స్ఫురణ కు తెచ్చేలా ఉంటుంది. ఎందుకంటే ఈ 27 ఏళ్ల యువ కెరటం రిషబ్ పంత్ యొక్క అత్యంత అమూల్యమైన కెరీర్ విషయానికి వస్తే తన మూడవ టెస్టు లోనే ఇంగ్లాండ్ గడ్డపై అద్భుత సెంచరీ తో ఆకట్టుకోవడమే కాదు, తర్వాత ఏడాది ఆస్ట్రేలియా పై సిడ్నీ లో 159 పరుగులతో తన బ్యాటింగ్ పదును చూపించడం భారత జట్టు ఆస్ట్రేలియా లో తొలి సిరీస్ గెలిచేందుకు ఇది ఉపకరించింది. ఇక ఆ తర్వాత ఏడాది సిడ్నీ లోనే 97 పరుగులతో రాణించిన అతను ఈ మ్యాచ్ ను డ్రా గా ముగించడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే అసలు ఘనత తర్వాత టెస్టు లోనే బ్రిస్ బేన్ లో వచ్చింది, భారత్ కు ఓటమి తప్పదనుకున్న ఆ మ్యాచ్ లో అజేయంగా 89 పరుగులతో అతను జట్టుకు గెలిపించిన తీరు ఆ సిరీస్ విజయాన్ని చిరస్మరణీయంగా మార్చింది.

ఏదిఏమైన ఇప్పటికే ఎన్నో మరెన్నో రికార్డులను, ఘనతలను తన పేర లిఖించుకున్న ఈ యువ సంచలనం రిషబ్ పంత్ తనకు ఎదురైనా గత చేదు అనుభవం నుంచి, పదునైన గాయం నుంచి తిరిగి బయటపడి ఈ క్రికెట్ ప్రపంచంలోకి పునరాగమనం చేయడమే కాదు, ఇటీవల ఐపీఎల్ మ్యాచుల్లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ గా మంచి నైపుణ్యం కనబరచడంతో పాటు మునుపటిలా బ్యాటింగ్ లో చిచ్చరపిడుగులా చేలరేగి పోతుండటం అనేది భారత క్రికెట్ జట్టుకు సంబంధించి ఒక గొప్ప శుభ పరిణామం. ఏమైనా ముమ్ముందు భారత క్రికెట్ జట్టుకు సైతం అనేక ఆఖండ విజయాలు కట్ట బెట్టే దమ్ము, సత్తా వున్న ఈ వికెట్ కీపర్ బ్యాట్స్ మ్యాన్ రిషబ్ పంత్ ఇలాగే తన ఫామ్ ను కొనసాగించి ప్రత్యర్థి జట్టు బౌలర్ల పాలిట సింహ స్వప్నంగా నిలిచి భారత క్రికెట్ జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకోవడంతో పాటు నంబర్ వన్ బ్యాట్స్ మ్యాన్ గా అవతరించి అనేక రికార్డులను తన వశం చేసుకోవలని ఆశేష కోట్లాది మంది భారత క్రికెట్ జట్టు అభిమానులం అయిన మనమందరం మనసా,వాచ, కర్మణ కోరుకుందాం! హ్యాట్సాఫ్ టూ రిషబ్ పంత్! జయ జయ హె టీం ఇండియా!

# ప్రజల ఆస్తులకు రెక్కలు తొడుగుతున్న ఏపి సర్కార్

- ఎన్నికల వేళ వివాదాస్పద ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రాక
- చట్టం అమలులో కీలకమైన ల్యాండ్ అథారిటీ ఏర్పాటుచేస్తూ రహస్య జీవో
- జనం ఆస్తులు కొట్టేసేందుకు కుట్రలు చేస్తున్న పాలకులు
- 135 రకాల ఒరిజినల్ డాక్యుమెంట్లకు పూర్తిగా జిరాక్సులే గతి
- నిరసనలను పట్టించుకోకుండా సబ్ రిజిస్ట్రార్లకు ఆదేశాలు


మన్నవ సుబ్బారావు
9949777727


ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వివాదాస్పద ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు పావులు కదుపుతున్నారు. చట్టం అమల్లోకి రాలేదని పైకి చెబుతున్నా.. రహస్యంగా చట్టం అమలులో కీలకమైన ల్యాండ్ అథారిటీని ఏర్పాటుచేస్తూ జీవో ఇచ్చారు. విపక్షాలన్నీ రాజకీయ ప్రచారాల్లో తలమునకలై ఉండగా.. జనం ఆస్తులు కొట్టేసేందుకు జగన్ రెడ్డి తన కుట్రలను అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రజలకు వారి ఆస్తులు ఒరిజినల్ పత్రాలు ఇవ్వకూడదని నిర్ణయించారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 135 రకాల డాక్యుమెం ట్లను పూర్తిగా జిరాక్సులే ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒరిజనల్ పత్రాలు ఇవ్వకూడదని హుకూం జారీ చేశా రు. మరో రెండు వారాల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్యాలయాల్లో జిరాక్స్ పత్రాలే ఇస్తారు. నిరసనలను పట్టించుకోకుండా సబ్ రిజిస్ట్రార్లకు ఆదేశాలు ఇవ్వడం జగన్ రెడ్డి అప్రజాస్వామిక విధానాలకు నిదర్శనం. క్రిటికల్ రివర్ అనే కంపెనీకి ప్రజల ఒరిజినల్ పత్రాలు భద్రపరిచే బాధ్యత ఇచ్చారు. దీంతో ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి ప్రజల ఆస్తులు, వివరాలు వెళ్తాయి.

టైటిల్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీలు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ లు ఆందోళనలు నిర్వహించారు. దీనికి ప్రజామద్దతు కూడా ఉంది. టైటిల్ చట్టంపై హైకోర్టులో కేసు కూడా దాఖలైంది. అయితే తాము ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని జగన్ రెడ్డి అబద్దాలు చెప్పారు. ఇదే అంశంపై అఫిడవిట్ వేయాలని న్యాయస్థానం కోరింది. హైకోర్టును కూడా తప్పుదోవ పట్టించేలా టైటిల్ చట్టంలోని కీలకమైన ల్యాండ్ అథారిటీని ఏర్పాటుచేస్తూ గత డిసెంబర్ 29న జీవో 630 తీసుకువచ్చారు. దీనిని కూడా రహస్యంగానే ఉంచారు. జగన్ రెడ్డి ఏ చట్టం తీసుకు వచ్చినా కోర్టులతో పాటు అందరూ ఆమోదించాలనే మొండిపట్టు పడుతున్నారు. చట్టం అమలుకు రూల్స్ ఇవ్వలేదని చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. చట్టం గతేడాది అక్టోబర్ 31 నుంచే అమల్లోకి వచ్చినట్లుగా జీవో 512 ఇచ్చారు. దానిని ప్రభుత్వం వెనక్కి తీసుకోలేదు. జగన్ రెడ్డి పైకి చెప్పేది ఒకటి, చేసేది మరొకటి. అంతకుముందే 2022 నుంచే శాశ్వత భూహక్కు పేరిట పాసు పుస్తకాలు ఇచ్చారు. ఆర్వోఆర్ చట్టం-1971 అమల్లో ఉండగా.. టైటిల్ చట్టం పేరిట భూహక్కు పత్రాలు ఎలా ఇస్తారో సమాధానం లేదు. ఇది పూర్తిగా చట్టవిరుద్ధం.

ప్రజల హక్కులను కొల్లగొడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా చట్టాలు చేయడం వల్ల ప్రజాస్వామ్యం మరింత ప్రమాదంలో పడుతుంది. భూహక్కు చట్టం రాష్ట్రంలోని వివాదాస్పద ప్రైవేటు భూములను పాలకపక్షం భక్షించేందుకు దోహదపడుతుంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఉన్న లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములు మాత్రమే జగన్ రెడ్డి అండ్ కో కబ్జా చేశారు. అసైన్డ్, ఎండోమెంట్, ఇతర భూములన్నీ భవిష్యత్ ప్రజావసరాలకు ఏమీ మిగల్లేదు. ఏపీ భూహక్కు చట్టంపై ప్రజల్లో అనేక అనుమానాలు, అపోహలు ఉన్నాయి. వాటిని నివృత్తి చేయకుండా, వాటిపై కనీసం చర్చ కూడా జరపకుండా ప్రజలపై బలవంతంగా రుద్దడం ఎంతవరకు సమంజసం? జగన్ రెడ్డికి న్యాయవ్యవస్థపై ఏమాత్రం విశ్వాసం లేదు. అవినీతి, లంచగొండితనానికి మారుపేరైన రెవెన్యూ అధికారుల చేతుల్లో ఈ చట్టాన్ని ఉంచడం ద్వారా రైతులకు ఏ మేరకు లాభం చేకూరుతుంది? ప్రజల హక్కులు కాలరాసేందుకే ఈ చట్టాన్ని అమలుచేస్తున్నారు. దీనివల్ల ప్రజలకు మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుంది. అనేక వివాదాల కేంద్రబిందువైన రెవెన్యూ శాఖ వివాదాలు పరిష్కరిస్తుందని చెప్పడం మరింత హాస్యాస్పదంగా ఉంది. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న రెవెన్యూ యంత్రాంగం ఇప్పటికే ప్రజలను పీల్చిపిప్పి చేస్తూ వివిధ రూపాల్లో దోపిడీ చేస్తోంది. భూహక్కు చట్టం వల్ల అవినీతి మరింత పెచ్చరిల్లేది. జగన్ రెడ్డి తీసుకున్న ఈ అనాలోచిత నిర్ణయం వల్ల స్థిరాస్థి యజమానులు ఆందోళన చెందుతున్నారు. ఈ చట్టం పౌరుల ఆస్తి హక్కును హరించేలా ఉంది. భూ వివాదంలో 553 సివిల్ కోర్టుల అధికారాల్ని సెక్షన్ 38 నిషేధిస్తోంది. ఏ వ్యక్తినైనా లాండ్ టైటిల్ ఆఫీసర్ గా నియమించవచ్చునని సెక్షన్ 5(1) పేర్కొంటోంది. రెవెన్యూ రికార్డుల్లో భూయజమాని పేరు మార్పు చేయాలంటే వారికి నోటీసు ఇచ్చే అవకాశం లేదు. సివిల్ జడ్జిల అధికారాలన్నీ రెవెన్యూ అధికారులకు బదిలీ చేశారు. వివాదాలను సృష్టించేది, విచారించేది, తీర్పులిచ్చేది ఒకే శాఖ అయితే న్యాయం ఏవిధంగా జరుగుతుంది? జగన్ రెడ్డి చట్టం భారత వారసత్వ చట్టం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 246, 300లకు విరుద్ధంగా ఉంది. భూయాజమాన్య హక్కులను రెవెన్యూ అధికారులు నిర్ణయించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉంది. ఏ రాష్ట్రమూ ఇంతటి ప్రమాదకరమైన చట్టం చేయలేదు. భూవివాదాల సత్వర పరిష్కారానికి కోర్టులు, జడ్జీల సంఖ్య పెంచాలిగాని ఇలా పెనం పైనుంచి పొయ్యిలో పడేస్తారా?కొత్త విధానాల్లో ఉన్న లోపాలను సరిదిద్దకుండా హడావుడిగా అమలుచేయడంలో కుట్రకోణం దాగిఉంది. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కేవలం నెల రోజులు మాత్రమే అధికారంలో ఉంటారు. ఈ వ్యవధిలోనే ఇల్లు చక్కదిద్దుకోవాలని చూస్తున్నారు. జగన్ రెడ్డి అండ్ కో ఇష్టానుసార దోపిడీతో ఇప్పటికే వేలాదికోట్లు అక్రమార్జన చేశారు. ఈ అవినీతి సొమ్మును భూములు, పరిశ్రమ ల్లోకి తరలించడానికి సివిల్ కోర్టులు




అడ్డంగా ఉన్నాయి. పౌరుల భూహక్కుల్ని సివిల్ కోర్టులు రక్షిస్తున్నాయి. కోర్టుల రక్షణను తొలగిం చడానికే రెవెన్యూ అధికారులకు కోర్టు అధికారాలు కట్టబెడుతూ రాజ్యాంగ విరుద్ధ చట్టం తెచ్చారు. భూములన్నీ టెరిటోరియల్ రెవెన్యూ ఆఫీసర్(టీఆర్వో) చేతిలోకి వెళ్తాయి. టీఆర్వోగా ఎవరినైనా నియమించవచ్చు. ఈ చట్టం వల్ల భూయజమానులు సివిల్ కోర్టుకు వెళ్లే అవకాశం ఉండదు. టీఆర్వో ఒకరి ఆస్తిని ఇంకొకరికి బదిలీ చేసే అవకాశం ఉంది. అభ్యంతరాలు ఉంటే రెండేళ్లలోపు భూమిపై అర్జీ ఇచ్చి టీఆర్వో సర్టిఫికెట్ పొందనట్లయితే టీఆర్వో నిర్ణయమే తుది నిర్ణయం అవుతుంది.వివాదాస్పదమైన చట్టాల వల్ల ప్రజల ప్రయోజనాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోతుంది. సివిల్ కోర్టుల్లో స్థిరాస్తి వివాదాలపై దాఖలు చేసిన దావాలను తిరస్కరించకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. జగన్ రెడ్డి, ఆయన ముఠా భూముల్ని కారుచౌకగా, ఇష్టారీతిన గుంజుకోవడానికే ఈ నల్లచట్టం తీసుకువచ్చారు. ఈ చట్టంలో ఎలాంటి పారదర్శకత లేదు. చట్టంతో సమూలంగా మార్పు తీసుకువస్తామని ప్రభుత్వం చెబుతోంది. సమూలంగా నాశనం చేయడంలో భాగంగానే సివిల్ కోర్టులను దూరం చేసింది. ఇప్పటికే సివిల్ కోర్టుల్లో కొన్ని వేల భూవివాదాలు ఉన్నాయి. వాటికి పరిష్కార మార్గాలు కనుగొనకుండా ఈ చట్టం ద్వారా సమూలమైన మార్పులు తీసుకువస్తామని నమ్మబలుకుతున్నారు. ప్రజలను అమాయకులగా భావిస్తూ తాము ఎలాంటి చట్టాలు చేసినా ప్రజామోదం లభిస్తుందనే గుడ్డి నమ్మకంతో ఉన్నారు.జగన్ రెడ్డి ప్రజాశ్రేయస్సు కంటే కూడా తమ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకే పెద్దపీట వేశారు. ప్రభుత్వాలు చేసే చట్టాలు ప్రజలకు మేలు చేసేలా ఉండాలి. ప్రజలకు ఆమోదయోగ్యంగా, సరళంగా, పారదర్శకంగా ఉండాలి. చట్టం పాలకపక్షానికి చుట్టంగా మారితే.. న్యాయం సామాన్యులకు దూరమవుతుంది. ఇప్పటికే పాస్ బుక్ పై జగన్ రెడ్డి ఫోటో వేసుకున్నారు. తర్వాత సర్వేరాళ్లపై వేసుకున్నారు. ఇప్పుడు ప్రజల ఆస్తులకు సంబంధించిన ఒరిజనల్ పత్రాలు ఇవ్వ కుండా జిరాక్స్ ఇస్తామంటున్నారు. రేపు ప్రజల భూములు, స్థలాలు కబ్జా చేస్తే కోర్టుకు వెళ్లకూడదు, తానే సెటిల్ చేస్తా అంటున్నారు. అందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చానని చెబుతు న్నారు. జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలకు సంబంధించిన స్థలాలు, భూములన్నీ తనవే అంటారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి.

# కేసీఆర్ కుటుంబసభ్యులు పోటీ చేయని ఎన్నికలు ఇవే

- బీఆర్ఎస్ నాయకత్వానికి కనిపిస్తున్న పెద్దలోటు
- బీఆర్ఎస్ అన్ని సమస్యలను పది సీట్లు తీర్చేస్తాయా ?
- కేటీఆర్, కేసీఆర్ అంచనాలు పెంచుకుంటున్నారా ?
- కేసీఆర్ సహా పలువురు పోటీ చేస్తారని ప్రచారం
- లోక్‌సభకు పలుమార్లు పోటీ చేసిన కేసీఆర్, కవిత
- ఓడిపోతే సమస్య అవుతుందని అందర్నీ దూరం పెట్టారా ?
- అభ్యర్థిగా ప్రకటించి ఉంటే కవితకు బెయిల్ దక్కి ఉండేదా ?


బి.వెంకట రమణ
94407 40015


తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా కేసీఆర్ కుటుంబసభ్యులది కీలక పాత్ర. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీని స్థాపించిన తర్వాత ఆయన కుటుంబసభ్యులు ఎన్నికల్లో పాల్గొనని సందర్భం లేదు. మొదటిసారిగా ఆ కుటుంబం నుంచి ఎన్నికల బరిలో నిలబడలేదు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం తర్వాత 2004 నుంచి 2019 వరకు జరిగిన అన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ఆ కుటుంబం నుంచి ఎవరో ఒకరు పోటీలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అయితే చెప్పాల్సిన పని లేదు. రాష్ట్రంలోని 17 స్థానా లకు గాను హైదరాబాద్ మినహాయించి మిగతా 16 స్థానాల్లో ముక్కోణ పోటీ జరుగుతోంది. బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత కేసీఆర్ కుటుంబం పోటీలో లేకుండా మొదటి సారిగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయి. ఉప ఎన్నికలను కలుపుకుని పదేండ్లలో కేసీఆర్ మొత్తం ఐదు సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2004లో జరిగిన ఎన్నికల్లో సిద్దిపేట ఎమ్మె ల్యేగా, కరీంనగర్ ఎంపీగా పోటీ చేసి రెండు చోట్ల గెలుపొందారు. అనంతరం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా కొనసాగారు. యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పని చేశారు. తెలంగాణ ఏర్పాటు కోసం యూపీఏ నుంచి బయటకు వచ్చి ఎంపీ పదవికి రాజీనామా చేశారు.2006, 2008 ఉప ఎన్నికల్లో ఎంపీగా ఆయన వరుసగా విజయం సాధిం చారు.2009లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ పొత్తుతో మహబూబ్ నగర్ నుంచి విజయం సాధించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో మెదక్ ఎంపీ స్థానానికి గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసిన ఆయన రెండు చోట్ల గెలుపొందారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో ఎంపీ పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్యేగా కొనసాగారు. ఇక అదే సమయంలో కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. 2019లో జరిగిన లోక్ సభ సాధారణ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి మరోసారి పోటీ చేసిన కవిత బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత నిజామాబాద్ జిల్లా నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. మరోసారి పోటీ చేయడానికి ఆమె సన్నాహాలు చేసుకున్నారు. కానీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత మారిపోయిన పరిస్థితులతో మనసు మార్చుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో పలువురు పోటీ చేస్తారన్న ప్రచారం జరిగింది. అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉండటం కంటే ఢిల్లీలోరాజకీయాలు చేయడం బెటరని కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా మెదక్ నుంచి పోటీ చేస్తారని అనుకున్నారు. మెదక్ కాకపోయినా కరీంనగర్ నుంచి అయినా పోటీ చేస్తారని భావించారు. కవిత ఖచ్చితంగా నిజామాబాద్ నుంచి పోటీ చేస్తారని అంచనా వేశారు. ఇక కేటీఆర్ పేరు మల్కాజిగిరి నుంచి ప్రచారంలోకి వచ్చింది. పలు సందర్భాల్లో ఆయన రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు . మల్కాజిగిరి నుంచి పోటీ చేద్దాం రమ్మని సవాల్ చేశారు. అయితే టిక్కెట్ల కసరత్తులో మాత్రం పూర్తిగా కేసీఆర్ కుటుంబసభ్యులను దూరం పెట్టారు. అసుల పరిగణనలోకి తీసుకోలేదు. బలమైన పార్టీ నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయినా కేసీఆర్,కేటీఆర్, కవిత వంటి వారి పోటీ గురించి ఎలాంటి ఆలోచన చేయలేదు. వీలైనంత బలమున్న ఇతర నేతల్ని పోటీకి పెట్టారు. ఎన్నికల ప్రక్రియ ఇంకా ప్రారంభం కాక ముందే ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత అరెస్టు అయ్యారు. అప్పటికే ఆమెకు అభ్యర్థిత్వం వద్దని.. పోటీకి కవిత దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నిజామాబాద్ నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి



గోవర్ధన్‌ను బరిలోకి దింపింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లో తన కుటుంబ సభ్యులు పోటీ చేసి ఓడిపోతే రాజకీ యంగా నష్టం జరుతుందని భావించిన ఆయన తన కుటుంబాన్ని ఎన్నికలకు కావాలనే దూరంగా ఉంచారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత జైలులో ఉండటం, రాష్ట్రంలో అధికారంలో లేక పోవడం తదితర కారణాలతో పాటు ఓటమి పాలైతే పార్టీ శ్రేణుల్లో ఆత్మస్థైర్యం దెబ్బతింటుందనే భయంతో మొదటి సారి బీఆర్ఎస్ అధినేత కుటుంబం పోటీకి దూరంగా ఉందని భావిస్తున్నారు.అయితే కవితకు అభ్యర్థిగా ఖరారు చేసినట్లయితే కవితకు బెయిల్ వచ్చేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. విచారణ పూర్తయ్యే వరకూ ఈ బెయిల్ ఉంటుంది. ఆయన తన రాజకీయ అవసరాలను దెబ్బకొట్టేందుకు .. ఎన్నికల్లో పోటీ, ప్రచారం చేయకుండా చేసేందుకు కేసులో ఇరికించిందని కోర్టు ముందు బలంగా వాదించారు. అదే సమయంలో సంజయ్ సింగ్ కు డబ్బు ఎలా చేరిందన్న దానిపై ఈడీ ఆధారాలు చూపించలేక పోయింది. దీంతో సంచలనాత్మక రీతిలో బెయిల్ మంజూరు అయింది . కవితకు కూడా లోక్‌సభ టిక్కెట్ ఇచ్చి ఉంటే..దాన్నే కారణంగా చూపి.. ఆమె కూడా బెయిల్ తెచ్చుకునే అవకాశం ఉండేదన్న అభిప్రాయం న్యాయవర్గాల్లో ఉంది. ఆమె సిట్టింగ్ ఎంపీ కానప్పటికీ.. .బీఆర్ఎస్ తరపున ప్రచారం చేయడంలో కీలకంగా ఉంటారు. ఆమె రాజకీయ అవకాశాలను నిరూపితం కాని కేసులో కస్టడీ కూడా పూర్తయిన తర్వాత జైల్లో ఉంచాల్సిన అవసరం లేదని..కవిత లాయర్లు వాదిస్తున్నారు. కారణం ఏదైనా కేసీఆర్ కుటుంబసభ్యులు పోటీ చేయని ఎన్నికలు.. ఆసక్తికరంగా మారాయి

# ఓటరుకు దొరికిన ప్రత్యామ్నాయ అవకాశం నోటా


మేకల రవికుమార్
8247479824


పరోక్ష ప్రజాస్వామ్యం లో ఎన్నుకున్న ప్రభుత్వం సక్రమంగా పనిచేయనప్పుడు రీకాల్ కు అవకాశం లేదు. ప్రభుత్వం పై అసంతృప్తి తెలుపుదాం అనుకునే ఓటర్ కు దొరికే ఏకైక అవకాశం తదుపరి ఎన్నికలే. అయితే ఆ ఎన్నికల్లో దొరికే ప్రత్యన్మాయ పార్టీలు/ అభ్యర్థులు ఆశాజనకంగా లేనప్పుడు ఓట్ వేయకుండా ఉండటం మినహా ఓటర్ కు తన అసంతృప్తి ని తెలిపే అవకాశం పెద్దగా ఉండేది కాదు.ఈ లోటు ను భర్తీ చేయడానికే అభ్యర్థులపై అసంతృప్తిని తెలిపే నోటా పై వారెవరు కాదు అనే ప్రత్యన్మాయం తీసుకువచ్చారు .నిజానికి అభ్యర్థులను నిరాకరించే హక్కు.. నోటా ను ప్రవేశపెట్టిన 14 వ దేశం భారతదేశం. భారతదేశం లో నోటా ను ప్రవేశపెట్టడానికి ముందే కండక్ట్ ఆఫ్ ఎలెక్షన్ రూల్స్. సెక్షన్ 49 (ఓ)ప్రకారం ఇచ్చారు.అయితే పోలింగ్ అధికారిని సంప్రదించి ఈ హక్కును వినియోగించుకోవాల్సి ఉండేది .ఈ క్రమంలో ఓటింగ్ లో గోప్యత హక్కును కోల్పోయే వారు.ఒక తతంగం తో కూడిన వారు కావడం వల్ల ఈ విధానం పెద్దగా ప్రాచుర్యం లోకి రాలేదు. (ఈ విధానంలో తాను ఓట్ వేయదల్చుకునే విషయాన్ని పోలింగ్ అధికారి వద్ద రికార్డ్ చేయిస్తాడు).2013 లో ఈ విధానం రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీంకోర్టు ప్రకటించడంతో ఎలెక్షన్ కమిషన్ దీనిని తొలగించింది.2013 లో పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టిస్ వర్సెస్ యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కేసులో దాఖలు చేసిన రిట్ పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పునిస్తూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లో నోటా బటన్ ను అదనంగా ఏర్పాటు చేయవలసిందిగా ఎలెక్షన్ కమిషన్ ను ఆదేశించింది. ఈ నోటా అవకాశం కల్పించడం వలన అభ్యర్థులలో ఎవరూ ఓటర్ కు నచ్చని పక్షంలో వారిని తిరస్కరించే హక్కు వారికి కల్పించినట్లు అవుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. 2013 లో అయిదు రాష్ట్రాలలో జరిగిన ( ఢిల్లీ, చత్తీస్ ఘడ్,మిజోరాం, రాజస్థాన్ ,మధ్యప్రదేశ్,)లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తొలిసారి ఈవిఎం లలో నోటా బటన్ ను ఏర్పాటు చేసి నోటాకు అవకాశం ఇచ్చారు. అనంతరం 2014 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో దేశవ్యాప్తంగా ఈ అవకాశాన్ని కల్పించారు..క్రమంగా ఓటర్లలో ఆసక్తి పెరగడంతో 2017 లో గుజరాత్,2018 లో కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లలో జరిగిన ఎన్నికలలో మెజారిటీ మార్జిన్ (మొదటి రెండు) స్థానాలలో నిలిచిన అభ్యర్థుల మధ్య గల ఓట్ల తేడా కంటే అధికంగా నోటా కు ఓట్లు పోలయ్యాయి.

2014 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో నోటాకు 1.1%ఓట్లు నమోదు అయ్యాయి. దాదాపు అరవై లక్షల మంది నోటాను వినియోగించుకున్నారు. ఇది దాదాపు 21 పార్టీల పాలైన ఓట్ల కంటే ఎక్కువ.

2019 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 1.04% నోటా ఓట్లు దాదాపు అరవైఐదు లక్షల ఓట్లు నోటాకు పోల్ అయ్యాయి. బీహార్,అస్సాం వంటి రాష్ట్రాలలో అత్యధికంగా 2.08% నోటా ఓట్లు వేశారు.అయితే ఈ నోటా ఓట్లు భారతదేశంలో కేవలం పోటీ చేస్తున్న అభ్యర్థి పై ఓటర్ కు గల అసంతృప్తి ని తెలియజేసే మార్గంగా మాత్రమే ఉపయోగపడుతుంది. అవి పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలకు /నాయకులకు హెచ్చరిక సంకేతాలను మాత్రమే పంపగలుగుతున్నాయి.కానీ వారిని ఎన్నిక కాకుండా నివరించలేక పోతున్నాయి..




ఎలెక్షన్ నియమావళి ప్రకారం అందరు అభ్యర్థుల కన్నా నోటాకు లభించిన ఓట్లు ఎక్కువ ఉన్నప్పటికీ ఆ ఎన్నికను రద్దు చేయరు. ఆ తరువాతి స్థానంలో అత్యధిక ఓట్లు సాధించిన వ్యక్తి గెలిచినట్టు ప్రకటిస్తారు అని పేర్కొంది. ఈ నిబంధన వలన నోటా ప్రశ్నార్థకమైంది . ప్రత్యేక్ష ప్రయోజనం లేనందున కాలక్రమంలో నోటా ఓటర్ కూడా పోలింగ్ పై ఆసక్తి చూపకపోయే ప్రమాదం ఉంది. అంతేగాక విజ్ఞులైన వారు నోటా ను ఆశ్రయించడం వల్ల ఓట్ చీలి కుటిల నేతలు ఎన్నికల్లో విజయం సాధించడం మరింత సులువు అవుతుందనే వాదన ఉంది. అందువలన కొన్ని చట్టపర మార్పుల ద్వారా నోటాను మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్ద డానికి నిపుణులు కొన్ని సూచనలు ఇస్తున్నారు..

1)అభ్యర్థులందరి కన్నా అధికంగా నోటా కి ఓట్లు పోలైనప్పుడు (లేదా) మెజారిటీ మార్జిన్ కన్నా అత్యధిక స్థాయిలో నోటా ఓట్లు ఉన్నప్పుడు రీ ఎలెక్షన్ నిర్వహించాలి.

2) ఆ అభ్యర్థులను ప్రజలు తిరస్కరించారు కావున రీ ఎలెక్షన్ తో పాటు వారు భవిష్యత్ లో కొంత కాలం పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా బహిష్కరించాలి. దీని వలన రాజకీయ పార్టీలు నెరచరితులకు,అవినీతి పరులకు ,అసమర్థులకు టిక్కెట్లు ఇవ్వకుండా జాగ్రత్తపడుతాయి.

3) నోటా పై ప్రజలలో అవగాహన మరింత పెంచాలి.తద్వారా వారు అందుబాటులో ఉన్న అభ్యర్థులలో ఎవరినో ఒకరిని ఎన్నుకోవాల్సిన నిర్బంధ పరిస్థితి కి గురికాకుండా ఉంటారు.

4) నోటా ఓట్లు మెజారిటీ మార్జిన్ కన్నా ఎక్కువ ఉన్నప్పుడు తదుపరి అభ్యర్థుల కోసం ప్రస్తుతం మనం అనుసరిస్తున్న ఫస్ట్ పాస్ట్ ద పోస్ట్ సిస్టమ్ కి బదులుగా నైష్పత్తిక ప్రాతినిధ్య ఓట్ ద్వారా ఓట్ల బదలాయింపు ఆధారంగా మెజారిటీ ఓట్లు సాధించిన అభ్యర్థి ని ఎంపిక చేయడం మరింత సమంజసంగా ఉంటుంది.

చాలా దేశాలలో నోటా శక్తివంతంగా ఉండగా భారత్ లో మాత్రం కేవలం ప్రజా నిరసన వేదికగానే ఉంది. అయితే 2018 లో మహారాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహించిన అధ్యయనంలో గడిచిన రెండేళ్లలో స్థానిక ఎన్నికల్లో చాలా స్థానాలలో గెలిచిన అభ్యర్థుల కంటే నోటా కె ఎక్కువ ఓట్లు పొలయ్యాయని తెలిసింది. పూణే జిల్లాలోని భోరి గ్రామపంచాయతీ లో 85.57% ఓట్లు నోటాకి పొలయ్యాయి. ఈ సంఘటన వల్ల మహారాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటాకి సంబంధించిన చట్టాన్ని పున: సమీక్షించాలని భావించింది. తదుపరి స్థానిక ఎన్నికల్లో నోటా కు అధిక ఓట్లు వస్తే రీ ఎలెక్షన్ నిర్వహిస్తామని పేర్కొంది. అయితే రీ ఎలెక్షన్ లో కూడా నోటా కె ఎక్కువ ఓట్లు వస్తే నోటా తర్వాతి స్థానంలో ఉన్న వ్యక్తిని గెలిచినట్టు ప్రకటిస్తారని పేర్కొంది. తిరస్కరణకు గురైన అభ్యర్థులు రీ ఎలెక్షన్ లో పోటీ చేయరాదనే నిబంధన విధించలేదు.అదే విధంగా 2018 హర్యానా ఎలెక్షన్ కమిషన్ కూడా నోటా ను ఒక ఊహాత్మక అభ్యర్థిగా పరిగణిస్తూ నోటాకు ఎక్కువ ఓట్లు వచ్చిన పక్షంలో రీ ఎలెక్షన్ నిర్వహిస్తామని పేర్కొంది. అయితే ఈ మార్పును దేశ వ్యాప్తంగా తీసుకురావడం తో పాటు స్థానిక ఎన్నికల్లోనే కాకుండా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో తీసుకురావాల్సిన అవసరం ఉంది. మరీ ముఖ్యంగా తిరస్కరించిన అభ్యర్థులను తదుపరి ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించాలి.అయితే ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లి అధ్యయనం ప్రకారం 2013 ,2016 మధ్య పోలైన ఓట్లలో అధికశాతం ట్రైబల్ ప్రాంతాలలో పోలైనవే ఉన్నాయి. ముఖ్యంగా షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోసం రిజర్వ్ చేసిన స్థానాలలో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి కారణం వేర్పాటువాద భావజాలం . నిమ్న కులాలకు అధికారం కల్పించేలా స్థానాలు రిజర్వ్ చేయడం జీర్ణించుకోలేని కొందరు ఇతర కులాల వారు నోటా ను ఆశ్రయించడం జరిగింది.అంతేకాక ఎలెక్షన్లు భారతదేశంలో అత్యంత ఖర్చుతో కూడుకున్న అంశమని నోటా కారణంగా రీ ఎలెక్షన్ నిర్వహించడం దేశంపై ఆర్థికంగా చాలా భారం మోపుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ రెండు ఉందంతాలు నోటాకు మరో ఉదంతాన్ని చూపుతున్నాయి..

# కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై 48గంటల పాటు ఈసీ నిషేధం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని భారాస అధినేత కేసీఆర్పై కాంగ్రెస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. 48 గంటల పాటు కేసీఆర్ ప్రచారం చేయకుండా నిషేధం విధించింది.
సిరిసిల్లలో ఏప్రిల్ 5న నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ, నేతలను ఉద్దేశించి కేసీఆర్ తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని, ఎన్నికల నియమావళికి పూర్తిగా విరుద్ధమని కాంగ్రెస్ నేత నిరంజన్రెడ్డి ఈసీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టిన ఎన్నికల సంఘం కేసీఆర్ నుంచి వివరణ కూడా తీసుకుంది. స్థానిక అధికారులు తెలంగాణ మాండలికాన్ని పూర్తి స్థాయిలో అర్థం చేసుకోలేక పోయారని వివరణ ఇచ్చారు. దీనిపై సంతృప్తి చెందని ఈసీ.. భారాస స్టార్ క్యాంపెయినర్గా ఉన్న కేసీఆర్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని భావించింది. ఈ రోజు రాత్రి 8గంటల నుంచి 48 గంటల పాటు కేసీఆర్ లోక్సభ ఎన్నికల ప్రచారం చేయకూడదని స్పష్టం చేసింది.. ఈసీ చర్యలపై స్పందించిన కేసీఆర్ తన ఎన్నికల ప్రచారాన్ని 48గంటల పాటు నిలిపియాలని ఈసీ జారీ చేసిన ఆదేశాలపై భారాస అధినేత కేసీఆర్ స్పందించారు. తన మాటలను అధికారులు సరిగా అర్థం చేసుకోలేదు. స్థానిక మాండలికాన్ని పూర్తిగా తెలుసుకోలేకపోయారు. కాంగ్రెస్ నేతలు కొన్ని వ్యాఖ్యలను ఎంపిక చేసుకొని వాటిపై ఫిర్యాదు చేశారు. నా వ్యాఖ్యలకు ఆంగ్ల అనువాదం సరికాదు. కాంగ్రెస్ విధానాలు, హామీల అమల్లో వైఫల్యాన్నే ప్రస్తావించా. నా మాటలను కాంగ్రెస్ నేతలు ట్విస్ట్ చేశారుఅని కేసీఆర్ తెలిపారు.



# మే 13న మోడీ నామినేషన్..



- ముహూర్తం ఖరారు చేసిన బిజేపి
- వారణాసి నుంచి బరిలో దిగనున్న ప్రధాని
- ముచ్చటగా మూడో సారి పోటీ
- గెలుపు నల్లేరు మీద నడకేనంటున్న కమలనాథులు

న్యూఢిల్లీ, : ఉత్తర్రపదేశ్లోని వారణాసి లోక్సభ స్థానం నుంచి ముచ్చటగా మూడో సారి ప్రధాని నరేంద్ర మోదీ పోటీ చేస్తున్నారు. ఆ క్రమంలో ఆయన నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు అయింది. మే 13వ తేదీ ఆయన నామినేషన్ వేయనున్నట్లు ఉత్తర్రపదేశ్ రాష్ట్ర బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే ఆ రోజు ర్యాలీలో పాల్గొనే ముందు ప్రధాని మోదీ.. కాశీ విశ్వేశ్వరుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.
అనంతరం ఆయన వారణాసిలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. 2014 ఎన్నికల నుంచి వారణాసిలో మోదీ ఎన్నికవుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ప్రత్యర్థిగా యూపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు.
వారణాసి లోక్సభ స్థానానికి ఎన్నికల చివర దశ.. అంటే ఏడో దశలో.. జూన్ 1వ తేదీన పోలింగ్ జరగనుంది. అందుకోసం మే 7వ తేదీన నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ నెల 14వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అందుకు ఒక రోజు ముందు మోదీ నామినేషన్ వేయనున్నారు. ప్రధాని మోదీ నామినేషన్ కోసం ఇప్పటికే పార్టీ రాష్ట్ర యూనిట్ను ఏర్పాటు చేసింది.

# డిల్లీ హైకోర్టుకు డీప్ఫేక్ వ్యవహారం

### ఫేక్ వీడియోల వ్యాప్తిని అరికట్టాలని పిటిషన్




డిల్లీ: సార్వత్రిక ఎన్నికల వేళ డీప్ఫేక్ వీడియోలు తీవ్ర కలకలం సృాఎష్టిస్తున్నాయి. ఇటీవల కేంద్రమంత్రి అమిత్ షా సహా పలువురి నకిలీ వీడియోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై తాజాగా దిల్లీ హైకోర్టు లో పిటిషన్ దాఖలైంది.
లోక్సభ ఎన్నికలు జరుగుతున్నందున ఈ డీప్ఫేక్ వీడియోల వ్యాప్తిని అరికట్టేలా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ న్యాయవాదుల బృాఎందం ఈ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. ఇందుకు ధర్మాసనం స్పందిస్తూ.. సామాజిక మాధ్యమ వేదికలకు గ్రీవెన్స్ అధికారులు ఉన్నారని, పిటిషనర్లు వారిని సంప్రదించారా? అని ప్రశ్నించింది.
దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. మేం చేయగలిగినదంతా చేశాం. గ్రీవెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తే రెస్పాన్స్ సమయం 24 నుంచి 48 గంటల మధ్య ఉంది. వారు చర్యలు తీసుకుని, ఆ వీడియోలను తొలగించేలోగా జరగాల్సిన నష్టం జరుగుతుంది అని కోర్టుకు తెలిపారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామన్న ధర్మాసనం.. పిటిషన్పై గురువారం విచారణ జరుపుతామని వెల్లడించింది.

# రష్యా క్షిపణి దాడిలో హ్యారీపోటర్ కోట ధ్వంసం..!

- ఉక్రెయిన్ తీరప్రాంత నగరమైన ఒడెస్సాలో టూరిస్ట్స్పాట్
- విద్యాలయ భవనంగా గొప్పపేరు
- ఇసికందర్ క్షిపణిపై క్లస్టర్ వార్హెడ్ను అమర్చినట్లు అనుమానాలు

ఒడెస్సా... ఉక్రెయిన్లోని అత్యంత సుందర భవనాల్లో ఒక దానిని రష్యా తన క్షిపణి దాడిలో ధ్వంసం చేసింది. నల్ల సముద్ర తీరంలోని ఒడెస్సా నగరంలో హ్యారీపోటర్ కోట గా ప్రసిద్ధి చెందిన ఓ విద్యా సంస్థ భవనంపై క్షిపణితో దాడి చేసింది. ఇందుకోసం ఇసికందర్ క్షిపణిపై క్లస్టర్ వార్హెడ్ను అమర్చి మాస్కో ప్రయోగించినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో ఐదుగురు చనిపోగా.. మరో 30 మంది గాయపడినట్లు ఉక్రెయిన్ అధికారులు ప్రకటించారు. ఈ క్షిపణి పడిన చోటు నుంచి 1.5 కిలోమీటర్ల వరకు శకలాలు పడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. 20 భవనాల వరకు దెబ్బతిన్నాయి. ఈ దాడికి సంబంధించిన చిత్రాలను ఉక్రెయిన్ ప్రాసిక్యూటర్ జనరల్ విడుదల చేశారు. దీనిలో ఓ సుందర భవనం అగ్నికీలల్లో దహనమవుతున్న దృాఎశ్యాలున్నాయి. మరోవైపు క్రిమియాలోని తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ కొన్ని క్షిపణులు, డ్రోన్లను గాల్లోనే ధ్వంసం చేసిందని రష్యా పేర్కొంది. ఈ దాడిలో అమెరికా సరఫరా చేసిన ఆర్మీ టాక్టికల్ మిసైల్ సిస్టమ్కు చెందిన ఆయుధాలున్నట్లు వెల్లడించింది. వీటితోపాటు 10 డ్రోన్లు కూడా ఉన్నాయన్నారు. మరోవైపు ఖర్కీవ్ నగరంలోని ఓ రైల్వే లైన్పై రష్యా గైడెడ్ బాంబ్తో దాడి చేసింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. ఇది ఉక్రెయిన్లో రెండో అతిపెద్ద నగరం.ఇక రష్యా ఆక్రమిత దొనెట్స్క్ నుంచి తప్పించుకొని 97 ఏళ్ల వృాఎద్ధురాలు తమ ప్రాంతానికి వచ్చిందని ఉక్రెయిన్ సైన్యం చెప్పింది. ఆమెపేరు స్టెపనోవాగా వెల్లడించింది. ఫిరంగి గుళ్ల దాడిని తప్పించుకొంటూ దాదాపు 10 కిలోమీటర్ల మేర కాలినడకన ఆమె ప్రయాణించినట్లు పేర్కొంది.



# ఆ ఫేక్ వీడియోతో నాకు సంబంధం లేదు



- సీఎంకు నాలుగు వారాల గడువు కావాలి
- ఢిల్లీ పోలీసులకు తేల్చేసిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై ఫేక్ వీడియో వ్యవహారంలో తనకు సంబంధం లేదని ఢిల్లీ పోలీసులకు తెలంగాణ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమాధానం పంపారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తెలంగాణ ట్విట్టర్ ఖాతాను తాను నిర్వహించడం లేదని రేవంత్ స్పష్టం చేశారు.తాను రెండు ట్విట్టర్ ఖాతాలను (సీఎంవో తెలంగాణ, వ్యక్తిగత ఖాతా) మాత్రమే వినియోగిస్తున్నానని రేవంత్ పోలీసులకు తన సమాధానంలో పేర్కొన్నారు. రిజర్వేషన్లపై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి సోషల్ మీడియాలో ఫేక్ వీడియో వైరల్ చేశారన్న ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.తాజాగా, ఆ నోటీసులపై సీఎం రేవంత్ రెడ్డి తరవున న్యాయవాది సౌమ్య గుప్తా వివరణ ఇచ్చారు. అమిత్ షా నకిలీ వీడియో షేర్ వెనుక తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తనకు ఐఎన్సీ తెలంగాణ ట్విట్టర్ ఖాతాకు సంబంధం లేదన్నారు. రేవంత్ రెడ్డి సమాధానాన్ని ఢిల్లీ పోలీసులకు అందజేసినట్లు లాయర్ సౌమ్య గుప్తా తెలిపారు.

**సీఎంకు నాలుగు వారాల గడువు కావాలి...**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఢిల్లీ పోలీసులు ఇచ్చిన నోటీసులపై పీసీసీ లీగల్ సెల్ నేతలు వివరణ ఇచ్చారు. లోక్సభ ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్ అయిన సీఎం రేవంత్ రెడ్డి తీరిక లేకుండా ఉన్నందున నాలుగు వారాల గడువు కావాలని ఢిల్లీ పోలీసులను కోరినట్లు లీగల్ సెల్ నాయకులు తెలిపారు. అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఇటీవలే గాంధీభవన్లో పోలీసులు నోటీసులిచ్చారు. రేవంత్ రెడ్డి సహ పీసీసీ సోషల్ మీడియా ఛైర్మన్ మన్నె సతీశ్, నవీన్, శివకుమార్, అస్మా తస్లీమ్కి ఢిల్లీ పోలీసులు నోటీసులు అందించారు.
అయితే సాంకేతికపర అంశాలని పూర్తిస్థాయిలో పరిశీలన చేయాల్సి ఉన్నందున లీగల్ సెల్ ఛైర్మన్ మన్నే సతీశ్, మరో ముగ్గురికి రెండు వారాలు గడువు కావాలని కోరినట్లు సమాచారం. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి లోక్సభ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్గా తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ప్రచారం చేస్తున్నందున నేడు విచారణకు రాలేరని తెలిపారు. సీఎం విచారణకు హాజరయ్యేందుకు నాలుగు వారాల గడువు కావాలని కోరినట్లు కాంగ్రెస్ లీగల్ సెల్ ఇంఛార్జ్ రామచంద్రరెడ్డి తెలిపారు.

**ఆమె ఫోన్ సీజ్...**

మరోవైపు, కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ గీత ఫోన్ ను ఢిల్లీ పోలీసులు సీజ్ చేశారు. సికింద్రాబాద్ శాంతినగర్ కు చెందిన గీతకి సీఆర్పీసీ 41ఏ కింద నోటీసులిచ్చారు. మే 5న తమ ఎదుట హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు.

### అయోధ్య రామమందిరంలో

# రాష్ట్రపతి ప్రత్యేక పూజలు

- ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో అయోధ్య ఎయిర్ పోర్ట్కు రాక
- స్వాగతం పలికిన యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్



అయోధ్య, : అయోధ్యలో కొలువు తీరిన శ్రీరాముడిని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం దర్శించుకున్నారు. ఆ క్రమంలో శ్రీరాముడికి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ముర్మ అయోధ్య ఎయిర్ పోర్ట్కు చేరుకున్నారు.
ఆమెకు యూపీ గవర్నర్ అనందిబెన్ పటేల్, రాష్ట్ర మంత్రి సూర్య ప్రతాప్ షాహి స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్పోర్ట్ నుంచి నేరుగా అయోధ్యలోని హనుమాన్ ఘరీ దేవాలయాన్ని వెళ్లి.. హనుమంతుని దర్శించుకున్నారు. అనంతరం అయోధ్యలోని రామ మందిరానికి వెళ్లారు. అయితే సాయంత్రం సూర్య మహా హరతి కార్యక్రమంలో ద్రౌపది ముర్ము పాల్గొంటారు. అనంతరం ముర్ము తిరిగి ఢిల్లీకి పయనమవుతారు.
అయితే అయోధ్యకి వెళ్లిన భారత రాష్ట్రపతుల్లో ముర్ము మూడో వారు. అయోధ్యకు వెళ్లిన తొలి రాష్ట్రపతి జ్ఞానీ జైలు సింగ్. 1983లో భారత రాష్ట్రపతిగా జ్ఞానీ జైలు సింగ్.. అయోధ్యకు వెళ్లారు. స్థానిక హనుమాన్ ఘరీ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక రెండో రాష్ట్రపతి రామనాథ్ కోవింద్. 2021లో ఆయన అయోధ్యలోని రామ్ లల్లాలో రామనాథ్ కోవింద్ సందర్శించుకొని.. ప్రార్థనలు చేశారు. ఇక అయోధ్యను సందర్శించిన మూడో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.

# అధిక ఉష్ణోగ్రతతో అల్లాడుతున్న జనం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణపై భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. సూర్యుడి భగభగలకు జీవజాతులు మొత్తం అల్లాడిపోతున్నాయి. ఒకవైపు అధిక ఉష్ణోగ్రతలు, మరోవైపు వడగాల్పులతో జనం అల్లాడిపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గరిష్ఠ స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. జగిత్యాల, నల్గొండ జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.భానుడి ఉగ్రరూపానికి రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. 8 జిల్లాల్లో 45.5కు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43.2 డిగ్రీలు దాటాయి. తీవ్రమైన వడగాల్పుల ప్రభావానికి జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ ఎండ వేడిమి తీవ్రంగా ఇబ్బందులు పెట్టింది. ఉదయం 9 గంటల నుంచే భానుడు ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు.ఏప్రిల్లోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే, మే నెలలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మే నెలలో ఉష్ణోగ్రతలు 48 నుంచి 49 వరకు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో ఎండలకు తోడు వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుంది. గత రెండు రోజులుగా తీవ్రమైన వడగాల్పులు వీచాయి. మరో 5 రోజుల పాటు వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. బుధ, గురువారాల్లో నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్బాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని తెలిపింది. మే 3వ తేదీన నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని పేర్కొంది. మే 4వ తేదీన ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. 5వ తేదీన ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వీచే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. వృాఎద్ధులు, చిన్న పిల్లలపై ఉష్ణోగ్రతలు, వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు బయటకు రావద్దని హెచ్చరించింది. అత్యవసర పరిస్థితుల్లో రావాల్సి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు హెచ్చరించారు. తలపై ఎండ తగలకుండా ఉండేందుకు గొడుగు, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, గ్లూకోజ్ నీళ్లను వెంట తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎండ దెబ్బ వల్ల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులతో పాటు ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది.

# కేంద్రం కక్ష సాధింపు

- ప్రధాని తీరు విడ్డూరం
- మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో ఛోటా భాయ్ డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని అన్న ప్రధాని మోదీ, మరి ఛోటా భాయ్ నిర్వాకాన్ని ఎందుకు క్షమిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. డబుల్ ఇంజిన్ సర్కార్కు సహకరిస్తారని ఆయన్ను వదిలేస్తున్నారా? అని అడిగారు.తెలంగాణలో ఛోటా భాయ్ అక్రమంగా డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తుంటే, కేంద్రంలో అధికారంలో ఉన్న మీరేం చేస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. మెదక్ సభలో ప్రధాని చేసిన వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. రాజకీయ ప్రత్యర్థులపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారని, మరి ఛోటా భాయ్ నిర్వాకాన్ని మాత్రం ఎందుకు క్షమిస్తున్నారని నిలదీశారు.బడే భాయ్, ఛోటా భాయ్ ది ఒకే మాట : ఛోటా భాయ్ అక్రమాలు, డబుల్ ఆర్ ట్యాక్స్ వసూళ్లను చూసీ చూడనట్టు వదిలేస్తే, రేపు డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటుకు మీకు సహకరిస్తారనా అని కేటీఆర్ మోదీని ప్రశ్నించారు. తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా, బడే భాయ్, ఛోటా భాయ్ ది ఒకే మాట ఒకే బాట అని విమర్శించారు. ఒకరు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును బలి చేయాలని చూస్తుంటే, మరొకరు తమిళనాడు కోసం తాకట్టుపెట్టాలని ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆక్షేపించారు. 'గోదావరి జలాలను తరలించుకుని పోవాలనేనా కాళేశ్వరంపై ఈ కక్ష?. ప్రధానికి, కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రైతులపై ఎందుకీ వివక్ష. లోక్సభ ఎన్నికల వేళ రాష్ట్రానికి వచ్చారని, మరి అదే పార్లమెంట్లో ఇచ్చిన హామీలకు ఎందుకు పాతరేశారు. పదేళ్లు గడిచినా తెలంగాణ విభజన హక్కులను ఎందుకు కాలరాశారు. అత్యున్నత చట్టసభలో ఇచ్చిన హామీలకే దిక్కులేకపోతే, బహిరంగ సభల్లో బీజేపీ వాగ్దానాలను ప్రజలెలా విశ్వసిస్తారని' కేటీఆర్ ప్రశ్నించారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని దెబ్బతీసే, ఈ ఫెవికాల్ బంధంపై యుద్ధానికి తెలంగాణ సమాజం సిద్ధమని కేటీఆర్ తెలిపారు. అచ్చే దిన్, సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్ అంటూ, ఇచ్చిన నినాదాలు ఎందుకు విధానాలుగా మారలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్ల బీజేపీ పాలన తర్వాత కూడా ఉచిత రేషన్ పథకం కింద దేశంలో రూ.80 కోట్ల మంది పేదలు ఎందుకు ఉన్నారో వివరించాలని ప్రశ్నించారు. వికసిత్ భారత్ ఎలా సాధ్యమో సెలవివ్వాలని కేటీఆర్ అడిగారు.దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసిన కాంగ్రెస్కు ఏ దుస్థితి పట్టిందో, త్వరలో బీజేపీకి కూడా దేశ ప్రజానీకం అదే గుణపాఠం చెప్పి తీరుతుందని కేటీఆర్ విమర్శించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి, అదే రాజ్యాంగాన్ని కాలరాయడం భావ్యమా అని ప్రశ్నించారు. అవే రాజ్యాంగ సంస్థలను దెబ్బతీయడం ధర్మమా అని అడిగారు. నాడు హస్తం పార్టీ పాలనలో దేశం ఎమర్జెన్సీని చూసిందని, నేడు భారతీయ జనతా పార్టీ హయాంలో అనధికార ఎమర్జెన్సీని చవిచూస్తోందని ఆరోపించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా, ఇంకెన్ని నిర్బంధాలు విధించినా, రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని, తెలంగాణ హక్కులను కాపాడుకుంటామని కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# కార్మిక వ్యతిరేక ప్రభుత్వమిది

### సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న మోదీ ప్రభుత్వాన్ని లోక్ సభ ఎన్నికల్లో గద్దె దించాలని కార్మికులకు సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. అనేక పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సవరించి, కార్పొరేట్, బడా బడా వ్యాపార వేతలకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటుందని వారు విమర్శించారు.138 వ మేడే' ను పురస్కరించుకుని ఏఐటియుసి హైదరాబాద్ జిల్లా సమితి అధ్వర్యంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు హైదరాబాద్లో బుధవారం భారీ ప్రదర్శన నిర్వహించారు.హైదరాబాద్ హిమాయత్ నగర్, ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణ రెడ్డి భవన్ నుంచి నారాయణగూడ చౌరస్తా, అక్కడి నుండి తిరిగి ఏఐటియుసి కార్యాలయం వరకు కార్మికులు ఎర్రజెండాలను చేతబూని కదం తొక్కారు. ఈ ప్రదర్శనలో సిపిఐ జాతీయ కార్యదర్శులు డా. కె. నారాయణ, సయ్యిద్ అజీజ్ పాషా, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులూ ఉజ్జిని రత్నాకర్ రావు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ, తెలంగాణ ప్రజానాట్య మండలి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, పల్లె నరసింహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ అనేక పోరాటాలు,త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను,మోదీ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఒక్కక్కొటి పోతున్నాయని, కార్మిక 40 చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసారని, కార్మికుల హక్కులు, కనీస వేతనాలు కూడా పోయాయయని దుయ్యబట్టారు. ఎనిమిది గంటల పనిదీనం కాస్త 12గంటలకు మారిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు విక్రయిస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన సిఎం రేవంత్ నోటీసులు ఇచ్చారని, ఆయనను అరెస్ట్ చేస్తే, రేవంత్ ప్రతిష్టపెరిగి, మోదీ ప్రతిష్ట దిగజారుతుందని తెలిపారు. కార్మిక సమస్యలను పరిష్కారం కావాలంటే నిరంకుశ మోదీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు.
సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ, సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ మహిళల మంగళసూత్రం గురించి మాట్లాడుతున్న ప్రధాని మోదీ పేదలు బంగారు మంగళసూత్రాను ధరించకుండా ఉండే పరిస్థితికి తీసుకొచ్చారని, ఒక్కసారిగా బంగారం ధరలు రూ.75వేలు మించిందని విమర్శించారు. రైతులు, కార్మికులు, పేదలకు రుణమాఫీ చేయని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు తీసుకున్న రుణాలను మాత్రం మాఫీ చేశారని మండిపడ్డారు. అంబానీ, అదానీ సూచనలతోనే మోదీ పాలన కొనసాగుతోందని విమర్శించారు. రైతుల ఆదాయన్ని రెట్టింపు చేస్తానని, అందుకు భిన్నంగా రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చారని దుయ్యబట్టారు.
ఏఐటియసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్మికులను విస్మరించిందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ఓడించి, 'ఇండియా' కూటమిని గెలిపించాలని కోరారు.

**నిరసనను, ఆగ్రహాన్ని ఓటు రూపంలో చపండి : కూనంనేని**

ప్రజలు,కార్మికులు తమ ఆగ్రహాన్ని, నిరసనను ఎన్నికల సమయంలో ఓటు హక్కు రూపంలో వ్యక్తం చేయాలని సిపిఐ రాష్ర కార్యదర్శి, శాసనసభాపక్షం నేత కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు.
జీతాలు ఇవ్వకపోతే తమపైనున్న వారితో పోరాటం చేస్తామని, కానీ ఈ కోపాన్ని,బాధను ఎన్నికల సమయంలో వ్యక్తం చేయాలన్నారు. కార్మిక, రైతు, ఉద్యోగ ఇలా అనేక పోరాటంలో విజయం సాధిస్తున్నామని, ఓటు పోరాటంలో కూడా మనమే గెలువాలని తెలిపారు. అనేక పోరాటాల్లో ముందు ఉంటున్నామని, రాజకీయ పోరాటంలో ముందు ఉండడం లేదని, పేదల వర్గాల పక్షాన నిలబడే ఎర్ర జెండా వైపు ప్రజలు నిలబడాలని సూచించారు. ఎర్ర జెండా ఎక్కడున్నప్పటికీ పేద వర్గాలు ఓటు వేయాలని, ఎర్రజెండా కనిపిస్తే చాలు కార్మికులంతా ఎర్రజెండా వైపు నిలబడాలని పిలుపునిచ్చారు.
పేదలకు ఏ కష్టమొచ్చినా నిలడేదే ఎర్ర జెండా అని, చివరు రామారావు, కృాఎష్ణ నటించిన సినిమాల్లో కూడా వారు ఎర్రజెండాలనే చూవుతారని కూనంనేని గుర్తు చేశారు. కార్మికులను కార్మికులే పాలించుకునే రోజులు రావాలని ఆయన అన్నారు. నీళ్లు పల్లానికి వస్తాయని, ఏం చేసినా చివరకు న్యాయం, ధర్మం గెలుస్తుందని, అలాగే చివరకు కమ్యూనిస్టులు, కార్మికులే విజయం సాధిస్తారని చెప్పారు.
కమ్యూనిస్టు పార్టీ , అనుబంధ సంఘాలలో సభ్యత్వం ఉన్నంత మాత్రాన భయపడేదే లేదని, కమ్యూనిస్టు గుండెల్లో భయం ఉండకూడదని సూచించారు. ఫినిక్స్ ప్రతిరూపమే కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. పట్టణాల్లో రూ.31 దాటితే, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 25ల ఆదాయం దాటితే పేదరకిం లెనట్టుగా ప్రదాని మోదీ భావిస్తున్నారని, ఈ లెక్కల ఆధారంగానే పేదరికం తగ్గిందని చెబుతున్నారన్నారు. 90 శాతం మంది జనాభా ఆదాయం కేవలం పది శాతం మందిచేతిలోనే ఉన్నదని, అంతరాలు విపరీతంగాపెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ సభకు ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి ఆహ్వానించగా, కార్యనిర్వాహక అధ్యక్షులు పి.వెంకటయ్య సభాధ్యక్షత వహించారు. ఈ సభలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు ఎం. నరసింహ, బి. వెంకటేశం, ఉపాధ్యక్షులు పి. ప్రేమ్ పావని, నందూరి కరుణ కుమారి, భావన నిర్మాణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా నాయకులూ షేక్ హసీనా, లక్ష్మి బాయి, రమేష్, కొంరెల్లి బాబు, సిహెచ్. శ్రీనివాస్, ఎన్. నరసింహ, బి. రాజు గౌడ్, ఎండి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది : కోదండ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో మోడీ పురుష పదజాలం వాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదండ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. హోమ్ మినిస్టర్ ఎందుకు బాధపడుతున్నారో అర్థం కాట్లేదు. కాంగ్రెస్ ను బలహీన పరచడానికి బీజేపీ వాళ్ళు నోటీసులు పంపారు

**బీజేపీ తీరు అందరికి అనుమానంగా ఉందిః నిరంజన్**

బీజేపీ తీరు అందరికీ అనుమానంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. మోడీ మళ్ళీ గెలవడానికి కుట్రలు చేస్తున్నాడు. అమిత్ షా మీద ఫేక్ వీడియో బీజేపీ సృష్టి. నోటీసులలో గీత పేరు లేదు. ఆమె ఫోన్ ఎందుకు సీజ్ చేశారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ పోలీసులు ఏమి చేస్తున్నారు డిజీపీ సమాధానం చెప్పాలి.



## కార్యకర్తల కోసం నా ప్రాణాలైనా ఇస్తా : కోమటిరెడ్డి భావోద్వేగ ప్రసంగం

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భావోద్వేగంగా ప్రసంగించారు. గల్లీ నుంచి నన్ను ఢిల్లీ వరకు పంపిన మీకు నా చర్మం వలిచి చెప్పులు కుట్టించినా తక్కువే. కాంగ్రెస్ కార్యకర్తల కోసం నా ప్రాణాలైన ఇస్తా. నాకు కొడుకు లేడు.. మీరే నా వారసులు.. నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో నా సొంత డబ్బులతో 35 ఏసీలు పెట్టించిన. సీఎం వద్ద ఏ పని కావాలన్నా నేను చేసుకొస్తా.. భారీ మెజార్టీ మీరు ఇవ్వండి. కాబోయే ఎంపీ రఘు వీర్‌తో కలిసి సర్పంచ్ ఎన్నికల్లో మీ కోసం పని చేస్తాం. పేద పిల్లల చదువు బాధ్యత ప్రతీక్ పౌండేషన్ తీసుకుంటుంది అని మంత్రి తెలిపారు.నీటి కరువుకు కారణం బీఆర్ఎస్ పార్టీనే అని ఆరోపించారు. 2004లో 33 కిలోమీటర్ల ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తే కేసీఆర్ ఆ ప్రాజెక్టును పక్కన పెట్టేశారని విమర్శించారు.
మూడేళ్లలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో రెండు వందల ఎకరాల్లో పది వేల ఇల్లు కడుతామన్నారు. కేటీఆర్, కేసీఆర్ మానసిక పరిస్థితి దిగజారి పోయిందని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసిలో వేసినట్టే అని అన్నారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతుందని, రాహుల్ ప్రధాని అవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఆగష్టు పదిహేనులోపు రైతు రుణమాఫీ చేయకపోతే దేనికైనా సిద్ధమే అని సవాల్ విసిరారు.
అగ్గిపెట్టె రావు మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# బిజెపిపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం



- రిజర్వేషన్లు తీస్తారంటూ సీఎం రేవంత్ రెడ్డి
- రాజ్యాంగాన్ని మారుస్తారంటూ జాతీయ కాంగ్రెస్ నేతలు
- అబద్ధాల పునాదులపై నిర్మాణమైంది కాంగ్రెస్ పార్టీ
- మాజీ ప్రధాని మన్మోహన్‌ను అవమానించింది కాంగ్రెస్ పార్టీ
- బిజెపిపై అనవసరపు విమర్శలు చేస్తున్నారు
- దేశంలో వచ్చేది ఎన్‌డిఏనే మూడోసారి ప్రధాని మోడీయే
- రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారంపై బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్ చేస్తున్న అవాస్తవ ప్రచారంలో ఆర్ఎస్ఎస్ ను లాగడంపైనా ఫైరయ్యారు. దీనిపై ఆర్ఎస్ఎస్ చీఫ్ స్వయంగా తాము రాజ్యాంగా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు. పదేళ్ల ప్రధాని మోదీ పాలనపై విమర్శలు చేసేందుకు అవకాశం లేక కాంగ్రెస్ సర్కార్ అబద్దాలు చెప్పి బురదజల్లే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం స్థాయికి తగ్గట్లు వ్యవహరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతో ఫేక్ వీడియోలు తయారు చేసి బిజెపి పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిపై రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచి ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిందన్నారు. ఫేక్ వీడియోతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సిగ్గుతో తలదించుకునేలా చేశారని నిప్పులు చెరిగారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ యూపీఏ హయాంలో వాళ్ల తప్పిదాలను కప్పివుచ్చుకోవడానికి భయానక చట్టాలను తీసుకొచ్చారు.అవినీతిని వెలుగులోకి రానియ్యకుండా వార్తాపత్రికలు, విలేకరులు, ప్రతిపక్షాల మీద ఆంక్షలు విధించారు. ఈ చరిత్రను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుసుకోవాలన్నారు. వార్తాపత్రికలు, విలేకరులు, ప్రతిపక్షాలు తిరగబడడంతో వెనక్కి తగ్గిన చరిత్రను రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి.పార్లమెంటు అంటే ప్రజాస్వామ్యానికి ప్రతీక. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని పత్రికాముఖంగా, విలేకరుల సమావేశంలో ఆ బిల్లును చించివేసిన చరిత్ర రాహుల్ గాంధీది. మన్మోహన్ సింగ్ ని అవనమానపరిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.నెహ్రూ నుండి రాహుల్ గాంధీ వరకు రాజ్యాంగం పట్ల వ్యవహరించిన తీరును రేవంత్ రెడ్డి గమనించాలి.
అబద్దాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గారి కల్పిత కథనాలను ప్రజలు విశ్వసించడంలేదని ఫేక్ విడియోలను తయారు చేస్తున్నారు. కేంద్ర హోంమంత్రి మీద మార్ఫింగ్ వీడియోలు చేస్తున్నారంటే దీని వెనకాల ఎవరున్నారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.
స్వయంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండే ఈ వీడియోలు బయటికి వచ్చాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని తప్పుడు ప్రచారం చేసి, ప్రజలను మభ్యపెట్టి లాభం పొందారు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో కూడా ఇలానే లబ్ది పొందాలని చూస్తున్నారు. రిజర్వేషన్లు, రాజ్యాంగం రద్దు అనే విప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.అంబేద్కర్ దూరదృష్టితో మతపరమైన రిజర్వేషన్లను రాజ్యాంగంలో పొందుపర్చలేదు. సామాజిక వివక్షకు గురైన ఎస్సీ, బీసీ, ఎస్టీ వాళ్లకు మాత్రమే రిజర్వేషన్లు కొనసాగాలని ప్రతిపాదిస్తే దానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తూట్లు పొడిచారు.

## కార్మికులకు ముఖ్యమంత్రి మే డే శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: మే డే సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తుందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి తప్పకుండా దోహదపడుతుందని అన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమం నాటి నుంచి తెలంగాణ పునర్నిర్మాణానికి అలుపెరగకుండా శ్రమిస్తున్న కార్మికులందరికీ ముఖ్యమంత్రి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

### కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు షాక్

## హైకోర్టు నోటీసులు జారీ



తెలంగాణ బ్యూరో[ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కౌంటర్ దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటిషన్‌ను ప్రభుత్వం తరవు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈ నోటీసుల వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల్పై అనర్హత వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కె.పి. వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది.
గతేడాది నవంబర్ చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. దాంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య పేరును ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కానీ తాను బీఆర్ఎస్ తరఫున ఎన్నికల బరిలో నిలబడడం లేదంటూ.. అందుకు కారణాలు వివరిస్తూ.. కేసీఆర్‌కు ఆమె లేఖ రాసింది. అనంతరం కడియం శ్రీహరితోపాటు ఆయన కుమార్తె కావ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి.. రేవంత్ రెడ్డి సమక్షంలో మూడు రంగుల కండువా కప్పుకున్నారు. ఇక వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. మరోవైపు భద్రాచలం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావు సైతం ఆ పార్టీ రాజీనామా చేసి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# దానం నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



- కేడర్‌ను పటిష్ఠం చేస్తాం
- ఇంటింటి ప్రచారం నిర్వహిస్తాం
- పిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సంపత్ కుమార్ గౌడ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆ నియోజకవర్గ సేవాదళ్ ఇంచార్జ్ డి.సంపత్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేడర్ ను సమన్వయపరిచి, ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 24న దానం నాగేందర్ నామినేషన్ సికింద్రాబాద్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే మాజీ మంత్రి దానం నాగేందర్ నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా సంపత్ కుమార్ మీడియాతో మాట్లాడారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ లో పునరుత్తేజాన్ని కల్పించి విజయవంతమవుతామని ఆయన స్పష్టం చేశారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్ విజయానికి కృషి చేస్తామని ఎంపీ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ ఇన్చార్జిగా నియమితులైన సంపత్ కుమార్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో టిపిసిసి సేవాదళ్ చైర్మన్ మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గంలోని బూత్ స్థాయిలలో కూడా పార్టీ క్యాడర్ ను సమాయత్త పరుస్తామని, ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించే విధంగా కసరత్తు చేయడం తమ కర్తవ్యం అని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమై పార్టీ క్యాడర్ ను, శ్రేణులను ఆ దిశగా సమాయత్తం చేయడమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్న విశ్వాసాన్ని సంపత్ కుమార్ గౌడ్ వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని పకడ్బందీగా నిర్వహించడం ఆ దిశగా సమాయత్తం చేయడం, కాంగ్రెస్ పాజిటివ్ ప్రభంజనాన్ని ఓట్ల రూపంలో మార్చుకోవడం తమ కర్తవమని కూడా తెలిపారు. అదేవిధంగా పార్టీ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక స్కీములను ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారికి వివరించడం జరుగు తుందని చెప్పారు. అభివృద్ధి సంక్షేమ రంగాలలో తెలంగాణ రాష్ట్రం గాని, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం గాని ప్రగతి పథంలో పయనించాలంటే ఖచ్చితంగా కాంగ్రెస్ ను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన చారిత్రాత్మకమైన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని సంపత్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# ప్రయాణికులకు శుభవార్త చెప్పిన ఆర్టీసీ.. 10 శాతం రాయితీ..!

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త చెప్పింది.హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వారికి డిస్కౌంట్ ప్రకటించింది. ఈ రూట్ లో ప్రయాణించే ప్రయాణికులకు టికెట్ పై 10 శాతం రాయితీ ప్రకటించింది. అయితే ముందుగా బుక్ చేసుకున్న వారికే ఈ రాయితీ వర్తించనుంది. డిస్కౌంట్ ఆఫర్ తిరుగు ప్రయాణానికి కూడా వర్తిస్తుందని ఆర్టీసీ ప్రకటించింది. ప్రయాణికుల రద్దీ దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.
సాధారణంగా హైదరాబాద్ నుంచి విజయవాడ, విజయవాడ నుంచి హైదరాబాద్ ప్రయాణికులు పెద్ద సంఖ్యలో ప్రయాణం చేస్తుంటారు. ఈ మార్గల్లో ఆర్టీసీ బస్సులు సరిగా ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. అయితే ప్రైవేట్ వాహనదారులు ప్రయాణికుల వద్ద భారీగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల భారం తగ్గించడానికి ఆర్టీసీ అధిక సంఖ్యలో బస్సులు నడపడంతో పాటు రాయితీని ప్రకటించింది.
తెలంగాణ ఆర్టీసీ నిర్ణయంతో విజయవాడ రూట్లో ఒక్కో ప్రయాణికుడికి రూ.100 అదా కానుంది. తెలంగాణ ఆర్టీసీ హైదరాబాద్ విజయవాడ మార్గంలో భారీగా బస్సులను పెంచింది. ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సును టీఎస్ ఆర్టీసీ నడువుతోంది. ఈ రూటులో రోజు 120కి పైగా బస్సులను నడువుతోంది. ఈ బస్సుల్లో లహరి ఏసీ స్లీపర్ బస్సులు 2, నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ 2, ఈ గరుడ బస్సులు 10, గరుడ ప్లస్ 9, రాజధాని 41, సూపర్ లగ్జరీ 62 బస్సులు ఉన్నాయి. ఇందుకు సంబంధించి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ లో పోస్ట్ చేశారు.హైదరాబాద్-విజయవాడ రూట్ లో వెళ్లే ప్రయాణికుల కోసం ప్రతి 10 నిమిషాలకో బస్సును అందుబాటులో ఉంచింది. ఆ మార్గంలో ప్రతిరోజు 120కి పైగా బస్సులను సంస్థ నడువుతోంది. అందులో లహరి ఏసీ స్లీపర్ 2, నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ 2, ఈ-గరుడ 10, గరుడ ప్లస్ 9, రాజధాని 41, సూపర్ లగ్జరీ 62 బస్సులున్నాయి. ఈ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే వారికి 10 శాతం రాయితీని సంస్థ కల్పించింది. తిరుగుప్రయాణ టికెట్ పై ఈ డిస్కౌంట్ వర్తిస్తుంది. టీఎస్ఆర్టీసీ బస్సుల్లో అడ్వాన్స్ రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్ సైట్ ://. ని సంప్రదించండి అని సజ్జనార్ ట్వీట్ చేశారు.




### బీఆర్ఎస్‌కు గుర్తుల గుబులు

**భయపెడుతున్న రోడ్ రోలర్, చపాతి మేకర్**



తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ప్రధాన పార్టీల అభ్యర్థులకు గుర్తులు గుబులు పుట్టిస్తున్నాయి. తమ పార్టీ గుర్తును పోలిన గుర్తులు పలు పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించడంతో ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అభ్యర్థులను గతంలోలానే రోడ్ రోలర్, చపాతి మేకర్ గుర్తులు ఆందోళన కలిగిస్తున్నాయి. యుగ తులసి పార్టీకి ఎన్నికల సంఘం అధికారికంగా రోడ్ రోలర్ గుర్తు కేటాయించగా.. మరో స్వతంత్ర అభ్యర్థికి చపాతి మేకర్ గుర్తు దక్కింది. బ్యాలెట్‌లో నాలుగో అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి పోటి చేస్తోన్న టీ పద్మారావుగౌడ్ ఉండగా.. ఐదో అభ్యర్థిగా రోడ్ రోలర్ గుర్తున్న యుగ తులసి పార్టీ అభ్యర్థి కొలిశెట్టి శివకుమార్ ఉన్నారు. కారును పోలిన గుర్తులు బ్యాలెట్‌లో ఒకే చోట ఉండడంతో ఓటర్లు అయోమయానికి గురవుతారన్న భయం బీఆర్ఎస్ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. హైదరాబాద్()లో స్వతంత్ర అభ్యర్థికి చపాతి మేకర్ గుర్తు కేటాయించారు. రోడ్ రోలర్, చపాతి మేకర్ గుర్తులను ఏ పార్టీకి, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించకుండా ఆదేశాలు జారీ చేయాలని అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది.

# తెలంగాణలో పోలింగ్ సమయం పెంపు




- ఉత్తర్వులు జారీ చేసిన ఎన్నికల సంఘం
- రాజకీయ పార్టీల అభ్యర్థన నేపథ్యం
- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్న పోలింగ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణలో లోక్సభ ఎన్నికల పోలింగ్ సమయం పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మే 13 జరిగే పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.వడగాలులు, ఎండ తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయం పెంచినట్లు ఈసీ వెల్లడించింది. ఓటింగ్ శాతం పెంచేందుకు కూడా ఈ నిర్ణయం దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నామినేషన్ల దరఖాస్తులను పరిశీలించి 525 మంది అభ్యర్థులు లోక్సభ ఎన్నికల్లో పోటీలో ఉన్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్రాజ్తెలిపారు. హైదరాబాద్లోని ఎన్నికల భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
అత్యధికంగా సికింద్రాబాద్లోక్సభ నియోజకవర్గంలో 45 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. ఆదిలాబాద్లో అత్యల్పంగా 12 మంది పోటీలో ఉన్నారన్నారు. అలాగే 285 మంది స్వతంత్రులు లోక్సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని వికాస్ రాజ్ వివరించారు.
రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్సభ నియోజకవర్గాల్లో ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు ఉపయోగించనున్నట్లు ఈసీ వికాస్రాజ్తెలిపారు. ఆదిలాబాద్లోక్సభ స్థానంలో ఒక్క ఈవీఎం మాత్రమే సరిపోతుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘానికి చెప్పి అదనంగా కొన్ని ఈవీఎంలు రప్పిస్తున్నామని తెలిపారు. పోస్టల్బ్యాలెట్లు జిల్లాల్లో ప్రింట్చేస్తున్నారని ఎన్నికల ప్రధానాధికారి వికాస్రాజ్చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని ఎన్నికల ప్రధానాధికారి వికాస్రాజ్తెలిపారు.
హైదరాబాద్లో 3,986 పోలింగ్బూత్లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నామని, పోలింగ్కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని ఈసీ వికాస్రాజ్వివరించారు.మరోవైపు, ఎన్నికల ఫిర్యాదులకు టోల్ఫ్రీ నంబరు 1950 ఏర్పాటు చేశామని వికాస్ రాజ్ తెలిపారు. టోల్ఫ్రీ నంబరు ద్వారా ఇప్పటివరకు 1,227 ఫిర్యాదులు వచ్చాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35,809 పోలింగ్స్టేషన్లు ఉన్నాయని, 15 వేల మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని తెలిపారు. శుక్రవారం నుంచి హోం ఓటింగ్ ప్రారంభం అవుతుందన్నారు.

# అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

- కాంగ్రెస్ నాయకులను భయ పెట్టాలని చూస్తే ఖబడ్దార్
- విభజన రాజకీయాలు చేస్తున్న బీజేపీ, ఎంఐఎం..
- హైదరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సమీరుల్లా

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, రాజకీయంగా మార్పు రావాలనే ఆకాంక్షను సూచిస్తున్నట్లు హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ వలీవుల్లా సమీర్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల తదుపరి దశ ఎన్నికల ప్రచారంపై బుధవారం పార్టీ నేతలు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం వలీవుల్లా సమీర్ మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ లోక్‌లోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో తన ప్రచారానికి బలమైన స్పందన లభించిందని పేర్కొన్నారు. చార్మినార్, బహదూర్‌పురా, యాకుత్‌పురా, మలక్‌పేట్, గోషా మహల్, చాంద్రాయణ గుట్ట, కార్వాన్ నియోజకవర్గాల్లో ప్రచారం జోరుగా సాగుతోంది. వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ బైక్ ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. హాత్ బద్లేగా హలాత్," అని వివరించారు. 1984 నుంచి హైదరాబాద్ పీఠాన్ని కైవసం చేసుకున్న ఎంఐఎం పాతబస్తీని నిర్లక్ష్యం చేసిందని, సమాజ అవసరాలు తీర్చడంలో విఫలమైందని సమీర్ విమర్శించారు. బీజేపీ కూడా తన వాగ్దానాలకు గండికొట్టిందన్నారు. చార్మినార్ నుండి కుతుబ్ షాహీ టూంబ్స్ వరకు, హైదరాబాద్ వారసత్వంలోని ప్రతి అంశాన్ని స్వార్థ రాజకీయ నాయకుల నిర్లక్ష్యానికి చూపిస్తుంది అన్నారు. హైదరాబాద్ గుండె ఇప్పుడు మార్పు కోసం కొట్టుకుంటుంది, ఖాళీ వాగ్దానాల కోసం కాదు. అని ఆయన అన్నారు. ఎంఐఎం, బిజెపి రెండింటి సంకుచిత రాజకీయ అజెండాలతో హైదరాబాద్‌కు పర్యాటక కేంద్రంగా అవకాశం ఉంది. హైదరాబాద్‌లోని ఓల్డ్‌సిటీలో నివసించే ప్రజలు పురాతన మైలురాళ్ల కంటే ఎక్కువ అర్హులు – వారు ఈ సాంస్కృతిక సంపన్నుల చైతన్యాన్ని ప్రతిబింబించే సజీవ, ఆధునిక సమాజానికి అర్హులు. పాత నగరాన్ని పునరుజ్జీవింపజేసి, దశాబ్దాల నాటి వాగ్దానాలు ఇప్పటికీ మన వీధుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి మాటలే కాదు చర్య హైదరాబాద్‌ను మారుస్తుంది అని ఆయన అన్నారు. ఎంఐఎం, బీజేపీ రెండూ చేస్తున్న విభజన రాజకీయాలతో చాలా మంది హైదరాబాదీలు విసుగు చెందుతున్నారని సమీర్ ఎత్తిచూపారు. విభజన వాక్చాతుర్యం యొక్క శృంఖలాల నుండి బయటపడాలంటే, ఐక్యత కోసం నిలబడే, ధ్రువణత కంటే పురోగతికి ప్రాధాన్యత ఇచ్చే నాయకుడు మనకు కావాలి అని ఆయన అన్నారు. 1984 నుండి నిలకడగా హైదరాబాద్ స్థానాన్ని గెలుచుకుంది, కానీ నియోజకవర్గం గత 40 సంవత్సరాలుగా స్తబ్దుగా ఉంది. మౌలిక సదుపాయాలు, అక్షరాస్యత రేట్లు, ప్రాథమిక సౌకర్యాలు, ఉపాధి లేదా ఇతర కీలకమైన సూచికలలో ఎటువంటి మెరుగుదల లేదు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే చేయగలదు. హైదరాబాద్‌లో అవసరమైన మార్పు తీసుకురావాలని ఆయన అన్నారు. భారతీయ ముస్లింల ఏకైక గొంతుకగా తరచుగా తనను తాను ప్రదర్శించుకునే అసదుద్దీన్ ఒవైసీ తన విభజన వాక్చాతుర్యం ద్వారా సమాజానికి గణనీయమైన హాని చేసాడు. అతని ప్రకటనలు అనుకోకుండా దేశవ్యాప్తంగా బిజెపి మరియు సంఘ్ పరివార్‌ను బలపరిచాయి. ఎన్నికల డేటా కలిగి ఉందని చూపిస్తుంది. ఈ సందర్భంగా పలు నియోజకవర్గాల్లో బీజేపీ విజయాన్ని సులభతరం చేసింది అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం అభ్యర్థులకు తగినన్ని టిక్కెట్లు కేటాయించకపోవడాన్ని ఖండిస్తూ ఇటీవల ఒవైసీ చేసిన వ్యాఖ్యలను సమీర్ విమర్శించారు. కాంగ్రెస్ మతం ప్రాతిపదికన టిక్కెట్ల పంపిణీ చేయదని, అభ్యర్థి గెలుపు అవకాశాలతో సహా పలు అంశాలను పరిగణనలోకి తీసుకుంటుందని ఆయన వివరించారు. సమీర్ ప్రకారం, యొక్క విధానం తెలంగాణలో ఇతర రాజకీయ పార్టీల నుండి ముస్లిం నాయకుల ఎదుగుదలను అణచివేసిందని, వారి ఎదుగుదలను అణిచివేసేందుకు దూకుడు వ్యూహాలను ఉపయోగిస్తుంది. మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రులు కూడా కీలక పాత్రల్లో పనిచేసిన ముస్లిం నేతలను పెంచి పోషించిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని ఆయన పేర్కొన్నారు. కి భిన్నంగా, కాంగ్రెస్ పార్టీ మత నాయకత్వాన్ని ప్రోత్సహించదు కానీ ముస్లింలు లేదా హిందువులకే కాకుండా అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.
రాజకీయాలను విభజించే విధానం కోసం ఎంఐఎం, బీజేపీలను హైదరాబాద్ ప్రజలు తిరస్కరించాలని సమీర్ కోరారు. బిజెపి హిందుత్వ సర్టిఫికేట్లు పంచడంలో బిజీగా ఉంది, ఎంఐఎం ఇతర పార్టీలలో ముస్లిం నాయకత్వాన్ని చెల్లుబాటు చేస్తోంది అని ఆయన అన్నారు. మత విభజనలను ప్రోత్సహించే ఈ ప్రమాదకరమైన ఆచారం అంతం కావాలి.
హైదరాబాద్ నియోజకవర్గం లోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేస్తుందని ఆయన ప్రకటించారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో జరిగే ప్రచారంలో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లోని పలువురు కాంగ్రెస్ అగ్రనేతలు పాల్గొంటారని ఆయన అన్నారు.

## బీఆర్ఎస్‌పై దుష్ప్రచారం చేస్తే సహించం



**బీజేపీ అభ్యర్థిపై హరీష్ ఫైర్**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుపై మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు దుబ్బాక ఎన్నికల సమయంలో కూడా ఫేక్ న్యూస్ ప్రచారం చేశారని మండిపడ్డారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోనీ 35,36 వార్డులలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. వెంకట్రామిరెడ్డిపైన రఘునందన్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గ్లోబల్స్ ప్రచారం చేసి గెలవడం రఘునందన్ రావుకు అలవాటని వ్యాఖ్యలు చేశారు. వెంకట్రామిరెడ్డి పైన ఒక దొంగ వీడియో క్రియేట్ చేసి ఆయన పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వెంకట్రాం రెడ్డి వ్యక్తిగతంగా మంచి వ్యక్తి అని.. మచ్చలేని మంచి మనిషి అని అన్నారు. రాజకీయాల్లోకి అందరు వచ్చి డబ్బులు సంపాదించుకుంటారు కానీ వెంకట్రాంరెడ్డి తన సొంత డబ్బులు పెట్టి సేవ చేస్తా అంటున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో బీజేపీ వాళ్లు మరింత ఫేక్ వీడియోలు తయారు చేసే అవకాశం ఉందన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు ప్రజలు నమ్మవద్దని కోరారు. ఎన్నికల కమిషన్‌కు, పోలీస్ స్టేషన్లో కూడా తప్పుడు ప్రచారాలపై ఫిర్యాదు చేస్తామని హరీష్‌రావు పేర్కొన్నారు

## బీజేపీ చట్టవ్యతిరేక విధానాలకు పాల్పడుతుంది

**టిపిసిసి లీగల్ సెల్ ఇంచార్జ్ రవిచంద్రా రెడ్డి**

తెలంగాణ బ్యూరో[ప్రతినిధిః బీజేపీ చట్టవ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని టిపిసిసి లీగల్ సెల్ ఇంచార్జ్ రవిచంద్రా రెడ్డి ఆరోపించారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం ఢిల్లీ పోలీసులు గాంధీ భవన్ కు వచ్చి నోటీసులు ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ గా ఉన్నారు. అందుకే 15 రోజులు టైం అడుగుతున్నాం. పోలీసులు ఇచ్చిన లింక్ ను పూర్తిగా పరిశీలంచడానికి 4వారాల టైం అడిగాము. కాంగ్రెస్ కార్యకర్త గీతా ఇంటికి వెళ్లి ఫోన్ ని సీజ్ చేశారు. ఆమెను భయభ్రాంతులకు గురి చేయాల్సిన అవసరం ఏముంది. మహిళ దగ్గరికి మహిళ పోలీసులు వెళ్ళాలి కానీ మగ పోలీసులు వెళ్లారు. ఇది మహిళ హక్కులకు భంగం కలిగించే విషయం
మేల్ పోలీసులను ఎందుకు పంపారు. 41 నోటీసులు ఇచ్చి కాంగ్రెస్ కార్యకర్త లను భయ పెడుతున్నరు. పరిధి దాటి ప్రవర్తించే వారిపై చట్ట పరమైన చర్యలు కాంగ్రెస్ తీసుకుంటుందని రవిచంద్రా రెడ్డి అన్నారు.

## మానుకోటలో
# రాజకీయం రసవత్తరం

### కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ మధ్యే యుద్ధం
### బోణీ కొట్టే యత్నంలో కమలదళం

*మానుకోటలో రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎసలు మహబూబాబాద్ సీటును ఎలాగైనా తమ ఖాతాలో వేసుకోవాలని గట్టిగా పోరాడుతున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరింటిని కాంగ్రెస్ దక్కించుకుంది. భద్రాచలంలో మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు విజయం సాధించారు. అయితే ఆయన కూడా ఇటీవల కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో రాజకీయ సమీకరణలు మారిపోయాయి. తన సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ పార్టీ శతవిధాల పోరాడుతుండగా ఒక్కసారి కూడా విజయం సాధించని బీజేపీ ఈ ఎన్నికల్లో గెలిచి బోణీ కొట్టాలని భావిస్తోంది.*

### కాంగ్రెస్‌కి జైకొడుతున్న బిఆర్ఎస్ నేతలు



మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి రావడంతో ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లోనూ విజయం సాధించి తీరాలని ఆ పార్టీ నాయకులు వ్యూహాలు రచిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వారే ఉ ఒడటం తమకు కలిసి వచ్చే అంశంగా ఆ పార్టీ నాయకత్వం భావిస్తోంది. అలాగే అన్ని సెగ్మెంట్ల పరిధిలో వివిధ కారణాలతో పార్టీని వీడిన నాయకులతోపాటు బీఆర్ఎసలో ప్రభావం చూపే నాయకులు హస్తం గూటికి చేరేలా చర్యలు చేపట్టారు. ఈ విషయంలో ఇప్పటికే సత్ఫలితాలు సాధించామని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, బీఆర్ఎస్ పాలనలో అధికార, నిధుల దుర్వినియోగంపై విస్తృతంగా ప్రచారం చేస్తే బలరాం విజయం నల్లేరుపై నడకేనని ఆ పార్టీ విశ్వసిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నియోజకవర్గ బాధ్యుడిగా వ్యవహరిస్తున్న తుమ్మల నాగేశ్వరరావుల వ్యూహరచనతోపాటు రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రజాపాలన సాగుతోందని, ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.ఏది ఏమైనప్పటికీ గిరిజనులు, ఆదివాసీలు అత్యధికంగా ఉన్న మానుకోట పార్లమెంటు సెగ్మెంట్ లో మెజారిటీ ప్రజలు బలరాం కే జై కొట్టనున్నారని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి.

### హాట్రిక్ కోసం గులాబీ ప్రయత్నం



ఈ ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించలని గులాబీ పార్టీ నేతలు తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో సిట్టింగ్ ఎంపీ మాలోతు కవితను మరో సారి బరిలో నిలపడంతో ఎలాగైనా హ్యాట్రిక్ నమోదు చేయాలని ఆ పార్టీ నాయకులు గట్టిగా కృషి చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఆరు గ్యారంటీ లను అమలుచేయడం లేదనే అంశాన్ని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత ప్రధానాస్త్రంగా చేసుకుని ప్రజాక్షేత్రంలో ప్రచారం నిర్వహిస్తున్నారు.జిల్లా స్థాయి, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి లీడర్లు కారు దిగడంతో,ఉన్న క్యాడర్ ను సంసిద్ధం చేయకుండా మండలానికో నలుగురు ఏజెంట్లని వెంటబెట్టుకొని ప్రచార బాధ్యతలు కొంత ఇబ్బందులకు గురి చేసే అవకాశం ఉ ఒటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ద్వితీయ శ్రేణి లీడర్ల పై ఉన్న వ్యతిరేకత తోనే భారీ నష్టం చేకూరినా, మళ్ళీ వారినే ముందు వరుసలో ఉంచడంతో ఈ సారి సీన్ రివర్స్ అయ్యేలా అవకాశం లేకపోలేదు.కవితకు సొంత క్యాడర్ తో నెట్టుకరావడం గగనమే అంటున్నారు మానుకోట పరిధిలోని భద్రాచలం అసెంబ్లీ స్థానంలో మొన్నటి ఎన్నికల్లో తమ పార్టీ నుంచి గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు ఇటీవల కాంగ్రెసలో చేరడంతో ఆ పార్టీ నాయకులు కొంత నిరుత్సాహానికి గురయ్యారు.

### మోదీ చరిష్మాపైనే నమ్మకం



ఈ లోక్‌సభ స్థానానికి ఇప్పటివరకు మూడుసార్లు ఎన్నికలు జరిగినా ఒక్కసారి కూడా బీజేపీ విజయం సాధించలేదు. 2019లో కమలం పార్టీ నుంచి జాటోత్ హుస్సేన్ నాయక్ బరిలో ఉండగా ఆయనకు 25,487 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇటీవల బీఆర్ఎస్ నుంచి వచ్చిన మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్‌ను అభ్యర్థిగా ఎంపిక చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెసలు ప్రజలను మోసపూరిత పాలన, వాగ్దానాలతో వంచించా యని, మోదీ చరిష్మాతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, స్వచ్ఛమైన పాలనతో ఇక్కడ గెలిచి బోణీ కొడతామని పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తు న్నారు. .బిజేపి పార్టీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ గత అనుభవం,కొంత పరిచయస్తు లున్నా పదవిలో ఉన్నప్పుడు చుట్టపు చూపుగా రాకపోకలు సాగించడం,క్యాడర్‌ను పట్టించు కోకుండా స్వస్వార్థానికి వాడుకు న్నా రనే అపవాదు తో పోటీల్లో దరిదాపుల్లో కూడా రాలేరని విశ్లేషకులు భావిస్తున్నారు.

## సికింద్రాబాద్ త్రిముఖపోరులో
# సికిందర్ ఎవరో?

### బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యే ప్రధాన పోటీ

*తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు హెూరా హెూరీగా జరుగుతున్నాయి. 17 ఎంపీ స్థానాల్లోఅత్యధిక సీట్లు గెలుచుకుని ఆధిపత్యం కొనసాగించేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ విశ్వప్రయత్నం చేస్తున్నాయి. డబుల్ డిజిట్ సాధిస్తామని ఆయా పార్టీల అధినేతలు ఘంటాపథంగా సాటి చెబుతున్నారు. 17 సీట్లలో ఏ పార్టీ ఎక్కువ సాధిస్తుందో ఆ పార్టీకి మరింత ఆధరణ పెరిగే అవకాశం కూడా ఉంది. ఒక్కోఎంపీ నియోజకవర్గంలో ఆయా పార్టీల అధినేతలు విస్తృత ప్రచారం నిర్వహిస్తూ..పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక సికింద్రాబాద్ ఎంపీ సీటు కోసం త్రిముఖ పోరు నడుస్తోంది. 45 మంది అభ్యర్థులు బరిలో నిలిచినా.. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ జరుగనుంది. సిట్టింగ్ ఎంపీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బీజేపీ నుంచి మరోసారి రంగంలోకి దిగగా..బీఆర్ఎస్ నుంచి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు పోటీ చేస్తున్నారు.*

### ప్రచారంలో దూసుకు పోతున్న దానం నాగేందర్



ఇటీవల బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన దానం నాగేందర్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే హస్తం పార్టీ పై ఎంపీగా పోటీ చేస్తున్నారు..సిట్టింగ్ ఎంపీ కిషన్ రెడ్డికి ఎదురు గాలి వీస్తోంది. సొంత పార్టీలోనే క్యాడర్ ఆయన దూరంగా ఉంది. బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న పద్మారావు ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో 7 ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయి. ఏడుగురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు చెందిన వారే..కాగా ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన తరువాత ఆయన హస్తం తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేస్తున్నారు. గ్రేటర్‌లో బీఆర్ఎస్ మంచి పట్టుంది. అలాగే ఏడు ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో కూడా గణనీయమైన ఓటు బ్యాంకు ఉంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకు కూడా బీఆర్ఎస్‌కు కలిసి వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ రేవంత్ మంత్రాంగం పై గంపెడాశలు పెట్టుకున్నారు. గ్రేటర్‌లో కాంగ్రెస్ నుంచి ఒక్క ఎమ్మెల్యే కూడా గెలువక పోయినా..రేవంత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీకి ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ పథకాలు ఎంత వరకు పనిచేస్తాయో చూడాలి.

### కిషన్ రెడ్డికి మళ్లీ ఛాన్స్



తెలంగాణలో అత్యధిక సీట్లను గెలుచుకునేలా బీజేపీ అధిష్టానం యోచిస్తోంది. మోడీ ఛరిష్మా, రామాలయ మందిర నిర్మాణం తమ పార్టీకి కలిసి వస్తాయని ఆ పార్టీ భావిస్తోంది. కానీ అందుకు భిన్నంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పరిస్థితులు కనిపిస్తున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సిట్టింగ్ ఎంపీగా కొనసాగుతున్నారు. అయితే గత 5 ఏళ్లుగా నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని, ముఖ్యంగా సీనియర్ పార్టీ నేతలు, కార్యకర్తలను కూడా దూరం పెట్టారనే విమర్శలు ఉన్నాయి. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ మంత్రి సి.కృష్ణాయాద్ గెలుపు పై నిర్లక్ష్యం వహించారని ఆ పార్టీలో గుసగుసలు వినిపించాయి. కిషన్ రెడ్డి ఇక్కడి నుండి రెండోసారి పోటీ చేస్తున్నారు. అయితే మొదటి సారి 2019లో ఇదే నియోజకవర్గంలో నుంచి కిషన్ రెడ్డి విజయం సాధించారు. ఆ తర్వాత కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డి గత ఐదేళ్లుగా ఢిల్లీకి పరిమితమై నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. అదేవిధంగా పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధిపై ఆయన శ్రద్ధ చూపలేదనే ఆరోపణలు ఉ న్నాయి. అలాగే పార్టీ క్యాడర్ తీసుకెళ్లిన పనులపై ఆయన సహకరించ లేదని, వారి యోగక్షేమాలను పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. ఈ క్రమంలో ఈసారి ఎన్నికల్లో పార్టీ క్యాడర్ ఎంత మేరకు పనిచేస్తుందో. ప్రజల మద్దతు ఎంతవరకు ఉంటుందోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం తన పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు సెగ్మెట్లలో పోటీ చేసిన బిజెపి అభ్యర్థులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గెలిపించుకోలేకపోయారు.

### పద్మారావు గౌడ్



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి భారతీయ రాష్ట్రీయ సమితి (బిఆర్ఎస్) పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి పద్మారావుగౌడ్ పోటీ చేస్తారని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు (కెసిఆర్) శనివారం ప్రకటించారు. గౌడ్ అభ్యర్థిత్వానికి సంబంధించి నియోజకవర్గం నుండి నాయకులతో సంప్రదింపులు జరిపి, రాబోయే ఎన్నికలకు ఆయన నామినేషన్‌ను ధృవీకరించిన తర్వాత నిర్ణయం తీసుకున్నారు.గతంలో 1991 వరకు కాంగ్రెస్ కార్పొరేటర్‌గా పనిచేసిన గౌడ్, 2001లో బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్ పార్టీ అధ్యక్షుడిగా, 2002లో బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా గెలుపొందిన ఆయన పార్టీలో పలు పదవులు చేపట్టారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్‌గా గౌడ్ ఎన్నికయ్యారు. 2004లో ఎమ్మెల్యే అయితే 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ నేత మర్రి శశిధర్‌రెడ్డిపై ఓడిపోయారు. మరో పర్యాయం తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

# మల్కాజ్‌గిరిలో త్రిముఖ పోరు

*దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ సెగ్మెంట్ అయినా మల్కాజ్ గిరిలో త్రిముఖ పరు నెలకొంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంకావడం అందులో సిట్టింగ్ ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో మల్కాజ్‌గిరిన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కాంగ్రెస్ పార్టీ.*

### కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి



మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డిని ఖరారు చేశారు. సునీత మహేందర్ రెడ్డి రెండుసార్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్తు ఛైర్పర్సన్ గా, ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్ ర్సన్ గా కొనసాగుతున్నారు. తెలుగుదేశం టిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన సునీత మహేందర్ రెడ్డి భర్త పట్నం మహేందర్ రెడ్డి సైతం రాష్ట్ర మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ఆయన ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో రెడ్డిల ప్రాబల్యం ఉండడంతోపాటు రాజకీయాల్లో చక్రం తిప్పే రెడ్డిలు ఎక్కువ శాతం సునీత మహేందర్ రెడ్డికి మద్దతు తెలపడంతో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకెళ్తుంది.
ఇప్పటికే మల్కాజ్గిరి పార్లమెంట్ సెగ్మెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి తో పాటు పలువురు సీనియర్ నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మరోవైపు సునీత మహేందర్ రెడ్డి కుమార్తె కుమారుడు కూడా ప్రచారంలో కొనసాగుతున్నారు.

**సెటిలర్స్ పై కాంగ్రెస్ దృష్టి ..** సునీత మహేందర్ రెడ్డి కి దగ్గర బంధుగా ఉన్నటువంటి శేరి సతీష్ రెడ్డి తనదైన శైలిలో ప్రచారాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా సెటిలర్స్ అధికంగా నివాసముండే కూకట్ పల్లి నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ప్రారంభించి ఇంటింటికి ప్రచారాన్ని చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేయడంతో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ప్రజల నుండి అణువ్య స్పందన లభిస్తుంది. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు కరెంట్ బిల్లు ఉచితంగా ఇవ్వడం, ఐదు లక్షల నుండి పది లక్షలకు రాజీవ్ ఆరోగ్యశ్రీని పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహకారం అందించడం తోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే నోటిఫికేషన్లు వేయడం లాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీకి ప్లస్సుగా కనిపిస్తున్నాయి.

### ఉద్యమకారులపైనే రాగిడి ఆశలు



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏకైక లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి తరపున పోటీ చేస్తున్న మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఉద్యమకారులపైనే ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు గత ఎన్నికల్లో ముస్లిం క్రిస్టియన్ మైనార్టీ ఓటర్లు భారత రాష్ట్ర సమితి కి మద్దతు తెలిపినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఓటర్లు కాంగ్రెస్ వైపే మద్దతు ఇస్తారని తెలుస్తోంది. దీంతో రాగిడి లక్ష్మారెడ్డి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కోసం కేసీఆర్ పార్టీని స్థాపించారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడేంతవరకు అవిశ్రాంతంగా పోరాటం చేశారని బీఆర్ఏ అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును కాంక్షిస్తూ టిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ లు రాగిడి లక్ష్మారెడ్డి తరఫున ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ లో టిఆర్ఎస్ చెందిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు రాగిడి లక్ష్మారెడ్డి కోసం ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇక కంటోన్మెంట్ ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆ అసెంబ్లీ స్థానానికి సైతం ఎన్నికలు జరుగుతున్నాయి. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీలు పోటీ పడడంతో పోటీ రసవత్తరంగా మారింది. అయితే సెటిలర్ ఓటర్స్ పైన దృష్టి సారించిన కాంగ్రెస్ పార్టీ అదే రోజు ఆంధ్రప్రదేశ్ లో సైతం సార్వత్రిక ఎన్నికలు ఉండడంతో టిడిపి వైసిపి అభిమానులు ఆంధ్రప్రదేశ్ కు వెళ్లే అవకాశం మెండుగా కనిపిస్తుంది. ఇదే గనక జరిగితే కాంగ్రెస్ పార్టీ వెనుకబడి భారతీయ జనతా పార్టీ ముందు వరుసలో ఉండే అవకాశం కనిపిస్తోంది.




**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో**

### బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్



జనతా పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు నిర్వహించిన మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ను భారతీయ జనతా పార్టీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. ఈటెల రాజేందర్ సైతం రాష్ట్ర మంత్రిగా పలు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉండడంతో మల్కాజిగిరి నియోజకవర్గం లో ఎట్టి పరిస్థితుల్లోనైనా గెలుపొందాలని చాలెంజ్ తో పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజు కార్మికులు, కర్షకులు, విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, సైనిక ఉద్యోగులు, కుల సంఘాలతో సమావేశమై భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని గెలిపించాలని కోరుతున్నారు.

**బీసీ కార్డు ఉపయోగిస్తున్న ఈటల**

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బీసీ ముఖ్యమంత్రి ప్రకటించడంతో మల్కాజ్ గిరి పార్లమెంట్ సెగ్మెంట్ లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ బీసీ కార్డును సైతం ఉపయోగిస్తున్నారు. ఇందులో భాగంగా గత 30 సంవత్సరాలుగా బీసీ వర్గాల కోసం పోరాటం చేస్తున్న సంస్థలను కలిసి బీసీ అభ్యర్థిని తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. గత 30 ఏళ్లకు పైగా బీసీ సమాజ్ పేరుతో బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న బీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంగెం సూర్యా రావు సైతం మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఏకైక బీసీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కావడంతో ఆయనకు సంగెం సూర్యా రావు పూర్తి మద్దతు ఇస్తున్నారు. బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఇప్పటికే 80 కులాలకు పైగా ఉన్న కుల ప్రతినిధులను సంగెం సూర్యారావు కలిసి ఈటెల కు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు వారి నుండి కూడా సానుకూల స్పందన లభిస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ఉత్తర భారతదేశానికి సంబంధించిన ఓటర్లను సైతం కలిసి ఈటల రాజేందర్ తనకు మద్దతు ఇవ్వాలని కోరడంతో వారి మద్దతు కూడా లభిస్తుంది.



## రోహిత్ హార్దిక్ గొడవలే ముంబై ఓటమికి కారణం : మాజీ క్రికెటర్

ఐపీఎల్లో అత్యంత బలమైన జట్లలో ముంబై ఇండియన్స్ ఒక్కటి. అయిదు సార్లు ఛాంపియన్గా నిలిచింది. కానీ ఐపీఎల్-2024లో మాత్రం ముంబై పేలవ ప్రదర్శన చేస్తోంది. సీజన్ ఆరంభంలో ఆలస్యంగా గెలువు రుచి చూసిన ముంబై తాజాగా మరోసారి హ్యాట్రిక్ పరాజయాల్ని చవిచూసింది. పది మ్యాచ్లు ఆడిన హార్దిక్ సేన కేవలం మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నుంచి రెండో స్థానంలో నిలిచింది. రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి స్టార్ ప్లేయర్లు ముంబై జట్టులో ఉన్నారు. అయినప్పటికీ గెలువురుచి చూడటానికి తీవ్రంగా కష్టాలు పడాల్సి వస్తోంది. అయితే ముంబై ఓటమికి రోహిత్-హార్దిక్ గొడవలే కారణమని ఆస్ట్రేలియా మాజీ క్రికెట్ మైకేల్ క్లార్క్ పరోక్షంగా సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముంబై జట్టు గ్రూపులుగా విడిపోయిందని ఆరోపించాడు. ట్రేడింగ్లో భాగంగా గుజరాత్ టైటాన్స్ నుంచి హార్దిక్ పాండ్య తిరిగి ముంబై గూటికి చేరిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అయిదు టైటిళ్లు సాధించిన రోహిత్ను కాదని హార్దిక్కు జట్టు పగ్గాలను ముంబై ఫ్రాంచైజీ అప్పగించింది.

ఈ నిర్ణయం ముంబై జట్టులో ప్రకంపనలు సృష్టించింది. రోహిత్కు మద్దతుగా బుమ్రా, సూర్య, తిలక్ వర్మ ఓ గ్రూప్గా, హార్దిక్కు అండగా ఇషాన్ కిషన్ మరో గ్రూప్గా ఏర్పడ్డారని కథనాలు వచ్చాయి. ఈ విషయాన్ని మైకేల్ క్లార్క్ బహిరంగంగా ప్రస్తావించాడు."ముంబై ఇండియన్స్ జట్టు లోపల మనం ఊహించిన దానికంటే చాలా జరుగుతుందని అనిపిస్తోంది. ఎంతోమంది గొప్ప ప్లేయర్లు నిలకడగా ఆడట్లేదు. నాకు తెలిసి ముంబై డ్రెస్సింగ్ రూమ్లో గ్రూప్లు ఉన్నాయి. అదే ముంబైను దెబ్బతీస్తుందనిపిస్తోంది. వాళ్లు సమష్టిగా ఉండట్లేదు. జట్టుగా ఆడట్లేదు. వ్యక్తిగత ప్రదర్శన దీన్ని అధిగమించలేదు" అని క్లార్క్ అన్నాడు.

### టీ20 వరల్డ్ కప్ కోసం జట్లను ప్రకటించిన కొన్ని దేశాలు..

# స్క్వాడ్ ప్రకటనకు ఇవాళే ఆఖరి గడువు!

మరో నెల రోజుల్లో ఐసీసీ టీ20 వరల్డ్కప్ తెరలేవనుంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ టోర్నీ జూన్ 1 నుంచి 29వ తేదీ వరకు జరగనుంది. ఇవాళ్టితో ఈ టోర్నీలో పాల్గొనే 20 జట్లు తమ స్క్వాడ్ను ప్రకటించడానికి గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే భారత్ సహా పలు దేశాలు తమ జట్లను ప్రకటించాయి. కాగా, ప్రకటించిన స్క్వాడ్లలో మార్పులు చేసుకునేందుకు ఈ నెల 25వ తేదీ వరకు అవకాశం ఉంది.

ఇక ఈసారి 20 జట్లు, 5 గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. ఈ 20 జట్ల నుంచి ఎనిమిది సూపర్ 8కు చేరుకుంటాయి. అక్కడ నాలుగు జట్లు, రెండు గ్రూపులుగా ఏర్పడి సెమీస్ బెర్త్ కోసం పోటీ పడతాయి. ఈ ఎనిమిది జట్ల నుంచి నాలుగు సెమీ ఫైనల్ కు వెళ్తాయి. ఇప్పటివరకు 20 జట్లలో కొన్ని తమ స్క్వాడ్ను ప్రకటించాయి. ఆయా దేశాల స్క్వాడ్పై ఓ లుక్కేద్దాం.

1. ఆఫ్ఘనిస్తాన్ స్క్వాడ్: రహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), ఇబ్రహీం జద్రాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, నజీబుల్లా జద్రాన్, మహ్మద్ ఇషాక్, మహ్మద్ నబీ, గుల్బాదిన్ నాయబ్, కరీం జనత్, రషీద్ ఖాన్ (కెప్టెన్), నంగ్యాల్ ఖరోటీ, ముజీబ్ ఉర్ రహ్మాన్, నోవీన్ ఉర్ రహ్మాన్, హక్, ఫజల్హక్ ఫరూకీ, ఫరీద్ అహ్మద్ మాలిక్

రిజర్వ్ ఆటగాళ్లు: సెదిక్ అటల్, హజ్రతుల్లా జజాయ్, సలీమ్ సఫీ.

2. ఆస్ట్రేలియా జట్టు: ఆస్టన్ అగర్, ప్యాట్ కమిన్స్, టిమ్ డేవిడ్, నాథన్ ఎల్లిస్, కామెరూన్ గ్రీన్, జోష్ హేజిల్వుడ్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్ (కెప్టెన్), జోష్ ఇంగ్లిస్, గ్లెన్ మ్యాక్స్వెల్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోయినిస్, మాథ్యూ వేడ్, డేవిడ్ వార్నర్, ఆడమ్ జంపా.

3. ఇంగ్లండ్ జట్టు: జోస్ బట్లర్ (కెప్టెన్), బెన్ డకెట్, ఫిల్ సాల్ట్, విల్ జాక్స్, జానీ బెయిర్స్టో, హ్యారీ బ్రూక్, సామ్ కరన్, మోయిన్ అలీ, క్రిస్ జోర్డాన్, లియామ్ లివింగ్స్టోన్, ఆదిల్ రషీద్, టామ్ హర్ట్లే, జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, రీసే టాప్లే.



4. భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ (కీపర్), సంజు శాంసన్ (కీపర్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్.

రిజర్వ్ ఆటగాళ్లు: శుభమాన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

5. న్యూజిలాండ్ స్క్వాడ్: కేన్ విలియమ్సన్ (కెప్టెన్), ఫిన్ అలెన్, ట్రెంట్ బౌల్ట్, మైకెల్ బ్రేస్వెల్, మార్క్ చాప్మన్, లుకీ ఫెర్గుసన్, మ్యాట్ హెన్రీ, జిమ్మీ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ శాంట్నర్, ఇష్ సోధీ, టిమ్ సౌథీ,

ట్రావెలింగ్ రిజర్వ్: బెన్ సీర్స్

6. దక్షిణాఫ్రికా జట్టు: ఐడెన్ మెర్క్రామ్ (కెప్టెన్), ఒటినెల్ బార్ట్మన్, గెరాల్డ్ కోట్జీ, క్వింటన్ డి కాక్, బైరాన్ ఫార్చ్యూన్, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సన్, హెన్రిచ్ క్లాసెన్, కేశవ్ మహరాజ్, డేవిడ్ మిల్లర్, ఎన్రిక్యూ నార్కియా, తగిజ్బాటన్, తగిజ్బాటన్ షమ్సీ, ట్రిస్టన్ స్టబ్స్.

ట్రావెలింగ్ రిజర్వ్: బర్గర్, లుంగీ ఎంగిడి

ఇంకా బంగ్లాదేశ్, కెనడా, ఐర్లాండ్, నమిబీయా, నేపాల్, నెదర్లాండ్, ఒమాన్, పాకిస్థాన్, స్కాట్లాండ్, శ్రీలంక, ఉగాండా, అమెరికా, వెస్టిండీస్ తమ జట్లను ప్రకటించాల్సి ఉంది.

టీ20 ప్రపంచ కప్ 2024 గ్రూపులు

గ్రూప్ ఏ: ఇండియా, పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, యూఎస్ఏ

గ్రూప్ బీ: ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, నమీబియా, స్కాట్లాండ్, ఒమన్

గ్రూప్ సీ: న్యూజిలాండ్, వెస్టిండీస్, ఆఫ్ఘనిస్తాన్, ఉగాండా, పాపువా న్యూ గినియా

గ్రూప్ డీ: దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, నేపాల్

టీ 20 ప్రపంచకప్లో టీమిండియా షెడ్యూల్

ఇండియా ఐర్లాండ్ - జూన్ 5 (న్యూయార్క్)

ఇండియా పాకిస్థాన్ - జూన్ 9 ( న్యూయార్క్)

ఇండియా యూఎస్ఏ - జూన్ 12 (న్యూయార్క్)

ఇండియా కెనడా - జూన్ 15 (ఫ్లోరిడా)

## ధోనీ వల్ల కాదు.. అతని వల్లే భారత్కు వరల్డ్ కప్



మరో నెల రోజుల్లో టీ20 మహా సమరం ప్రారంభం కానుంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా టీ20 ప్రపంచకప్కు ఆతిథ్యం ఇస్తున్నాయి. 2007లో మొదలైన ఈ పొట్టి కప్ సమరంలో భారత్ తొలి విజేతగా నిలిచింది. సీనియర్లు లేకుండా మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలో వెళ్లిన యువ టీమిండియా ఛాంపియన్గా నిలిచింది. పసికూనలా బరిలోకి దిగిన భారత్ సమష్టిగా సత్తాచాటి విశ్వ విజేతగా నిలిచింది. అయితే టీమిండియా ప్రపంచకప్ గెలవడానికి ధోనీ కెప్టెన్సీ, ఫైనల్లో గౌతమ్ గంభీర్ స్పెషల్ ఇన్నింగ్స్, ఇర్ఫాన్ పఠాన్ అద్భుత బౌలింగ్, యువరాజ్ సింగ్ సంచలన ప్రదర్శ కారణాలుగా అభిమానులు, విశ్లేషకులు చెబుతుంటారు. కానీ భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడానికి రోహిత్ శర్మ ప్రత్యేక కారణమని గంభీర్ పేర్కొన్నాడు. పాకిస్థాన్తో జరిగిన ఫైనల్లో రోహిత్ ఇన్నింగ్స్ విజయంలో కీలకపాత్ర పోషించిందని తెలిపాడు. హిట్ మ్యాన్ 16 బంతుల్లో అజేయంగా 30 పరుగులు సాధించాడు. రెండు ఫోర్లు, ఒక సిక్సర్ బాదాడు."టీ20 వరల్డ్ కప్-2007 ఫైనల్లో నా ఇన్నింగ్స్, ఇర్ఫాన్ పఠాన్ గొప్ప స్పెల్ గురించి ప్రజలు మాట్లాడుతుంటారు. కానీ రోహిత్ శర్మ ఇన్నింగ్స్ తుదిపోరులో ఎంతో ప్రత్యేకమైనది. అతను సాధించిన పరుగులు టీమిండియాకు ఎంతో విలువైనవి" అని గంభీర్ పేర్కొన్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్లకు 157 పరుగులు చేసింది. గంభీర్ 54 బంతుల్లో 75 పరుగులు చేశాడు. అనంతర ఛేదనలో పాకిస్థాన్ 19.3 ఓవర్లలో 152 పరుగులకు ఆలౌటైంది.కాగా, తొలి టీ20 ప్రపంచకప్లో సత్తాచాటిన రోహిత్ శర్మ మరో టీ20 కప్ను భారత్కు అందించాలని పట్టుదలతో బరిలోకి దిగుతున్నాడు. 37 ఏళ్ల రోహిత్ శర్మ 2024 టీ20 వరల్డ్ కప్ తర్వాత మరో మెగాటోర్నీకి అందుబాటులో ఉండటం దాదాపు అనుమానమే. ఈ నేపథ్యంలో తన కెరీర్ను ప్రపంచకప్తో ఘనంగా ముగించాలని భావిస్తున్నాడు.

**టీ20 వరల్డ్ కప్కు ఎంపిక చేసిన టీమిండియా:**

రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్) సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, అర్ష్దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

రిజర్వ్ ప్లేయర్లు: శుబ్మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

# తనకు విరాట్ కోహ్లి అంటే చాలా ఇష్టమన్న బాలీవుడ్ బాద్షా



ఎన్నో హిట్ చిత్రాలలో నటించి ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న బాలీవుడ్ హీరో షారుఖ్ ఖాన్ ఇష్టమైన ఈ తరం క్రికెటర్ ఎవరో తెలుసా? ఇంకెవరో కాదు విరాట్ కోహ్లి. తనకు కోహ్లి అంటే చాలా ఇష్టమని, బాలీవుడ్కి అల్లుడిగా అతనిని పేర్కొంటూ ఉంటానని షారుఖ్ స్వయంగా చెప్పారు.

ఇంకా ఆయన మాట్లాడుతూ.. విరాట్ అంటే నాకు చాలా ఇష్టం. మా పరిశ్రమకు అల్లుడిగా అతనిని అభివర్ణిస్తుంటాను. ఇతర ఆటగాళ్లతో పోలిస్తే తనతోనే నాకు పరిచయమెక్కువ. ఎక్కువ సేపు కలిసి టైం పాస్ చేస్తుంటాం. అనుష్కతో నటిస్తున్న సమయంలో వారి డేటింగ్ గురించి తెలిసింది.

నా సినిమాల్లోని కొన్ని స్టెప్పులు కోహ్లికి నేర్పిస్తుంటా. ఇటీవల విడుదలైన పఠాన్ మూవీ టైటిల్ సాంగ్ డ్యాన్స్ నేర్పించా. ఒకసారి మైదానంలో రవీంద్ర జడేజాతో కలిసి విరాట్ స్టెప్పులు వేయడం చూశా. ఆ సమయంలో వారు చాలా వరెస్ట్గా డ్యాన్స్ చేస్తున్నారు. ఆ టైంలో ఆ ఇద్దరితో ఒకటే చెప్పాను.. మీకు కొన్ని సిగ్నేచర్ స్టెప్పులు నేర్పిస్తా.. తర్వాత మీరు వరల్డ్కప్, ఛాంపియన్స్ ట్రోఫీ ఇలా పెద్ద వేదికలపై డ్యాన్స్ చేసేటప్పుడు వాటిని ఫాలో అయితే బాగుటుంది అని చెప్పినట్లు షారుఖ్ తెలిపారు.

ఇక విరాట్ కోహ్లి భార్య నటి అనుష్క శర్మతో కలిసి రబ్ నే బనా ది జోడి (2008), జబ్ తక్ హై జాన్ (2012), ఏ దిల్ హై ముష్కిల్ (2016), జబ్ హ్యారీ మెట్ సెజల్ (2017), జీరో (2018) వంటి చిత్రాలలో షారుఖ్ ఖాన్ నటించారు. కాగా, అనుష్క శర్మ, విరాట్ కోహ్లీల వివాహం డిసెంబర్ 11, 2017లో ఇటలీలోని టుస్కానీలో అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే.

దాదాపు ఆరేళ్లపాటు సహజీవనం చేసిన తర్వాత ఈ జంట వివాహ బంధంతో ఒక్కటయింది.

ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు వామిక, అకాయ్ ఉన్నారు.

## రింకూకు గుడ్ న్యూస్ : మరో ఛాన్స్!



మహేంద్ర సింగ్ ధోనీ తర్వాత టీమిండియా ఫినిషర్ స్థానాన్ని భర్తీ చేయడం కోసం ఎంతో మంది ఆటగాళ్లు జట్టులోకి వచ్చారు. కానీ అంచనాలు అందుకోలేకపోయారు. ఆ స్థానంలో హార్దిక్ పాండ్య కొన్నిసార్లు అలరించినప్పటికీ నిలకడగా సత్తాచాటలేకపోయాడు. కానీ గత కొన్ని నెలలుగా భారత్కు నయా ఫినిషర్ దొరికాడని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు రింకూ సింగ్ను ప్రశంసలతో ముంచెత్తారు.టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సైతం రింకూను ప్రత్యేకంగా కొనియాడాడు. అఫ్గానిస్థాన్ సిరీస్లో అదరగొట్టిన రింకూను ప్రశంసిస్తూ.. ప్రశాంతతో ఉంటూ మ్యాచ్ను ముగించే ఇలాంటి కుర్రాళ్లనే తాను, రాహుల్ ద్రవిడ్ కోరుకుంటున్నామని హిట్మ్యాన్ అన్నాడు. టీ20 వరల్డ్ కప్లో రింకూ స్థానం ఖరారైనట్లుగా పరోక్షంగా ప్రకటించాడు. కానీ కట్ చేస్తే.. టీ20 ప్రపంచకప్కు ప్రకటించిన భారత జట్టులో రింకూ సింగ్కు చోటు దక్కలేదు. అతనికి సెలక్టర్లు మొండిచేయి చూపించారు. రింకూ లేకుండానే రోహిత్ సారథ్యంలో 15 మందితో కూడిన జట్టును బీసీసీఐ ప్రకటించింది. మరోవైపు సోషల్ మీడియాలో రింకూ మద్దతుగా పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. కొందరు మాజీ క్రికెటర్లు సైతం రింకూను జట్టులోకి చేర్చాల్సిందని అభిప్రాయపడుతున్నారు.అయితే టీ20 వరల్డ్ కప్ జట్టులో తిరిగి చోటు సంపాదించడానికి రింకూ సింగ్కు అవకాశాలు ఉన్నాయి. ఎలా అంటే.. ప్రకటించిన జట్టులో మార్పులు చేసుకోవడానికి మే 25వ తేదీ వరకు ఐసీసీ గడువు ఇచ్చింది. ఈ లోవు బీసీసీఐ తన మనసు మార్చుకుని రింకూ సింగ్ను ఎంపిక చేయవచ్చు. అలా జరగడం దాదాపు అసాధ్యం. కానీ జట్టులో ఎంపిక చేసిన ఆటగాళ్లు ఎవరైనా గాయపడితే రింకూకు కచ్చితంగా ఛాన్స్ ఉంటుంది. ప్రపంచకప్కు సెలక్ట్ అయిన ఆటగాళ్లందరూ ప్రస్తుతం ఐపీఎల్లోనే ఆడుతున్నారు. ఈ మెగా లీగ్లో దురదృష్టవశాత్తు ఎవరైనా గాయపడితే అది రింకూకు అదృష్టంగా మారినట్లే. ఒకవేళ ఐపీఎల్లో ఎవరూ గాయపడకపోయినా రింకూ ఛాన్స్ ఉంటుంది. జట్టులో చోటు దక్కనప్పటికీ రిజర్వ్ ప్లేయర్గా ఎంపికవ్వడంతో రింకూ టీమిండియాతోనే కలిసి అమెరికా,వెస్టిండీస్కు ఈ నెల ఆఖర్లో బయలుదేరాల్సి ఉంటుంది.సుదీర్ఘంగా సాగే ఈ వరల్డ్ కప్లోనూ ఆటగాళ్లు గాయపడే ఛాన్స్ ఉంటుంది.

### టీ20 వరల్డ్ కప్కు ఆస్ట్రేలియా జట్టు ఎంపిక...

# కెప్టెన్గా మిచెల్ మార్ష్



వచ్చే నెలలో జరిగే టీ20 వరల్డ్ కప్ కోసం 15 మంది సభ్యులతో కూడిన ఆస్ట్రేలియా జట్టును ప్రకటించారు. అమెరికా, వెస్టిండీస్ దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో ఆసీస్ జట్టుకు మిచెల్ మార్ష్ ను కెప్టెన్ గా నియమించారు. మాజీ సారథి స్టీవ్ స్మిత్ కు వరల్డ్ కప్ జట్టులో స్థానం లభించలేదు. గత ఫిబ్రవరిలో న్యూజిలాండ్ తో జరిగిన టీ20 సిరీస్ లో స్మిత్ పేలవంగా ఆడడమే అందుకు కారణం.

ఇక ఐపీఎల్ తాజా సీజన్ లో సంచలన బ్యాటింగ్ ప్రదర్శనలు నమోదు చేస్తున్న జేక్ ఫ్రేజర్ మెక్ గుర్క్ కు కూడా ఆసీస్ జాతీయ జట్టులో స్థానం లభించకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. ఇటీవల చెత్తగా ఆడుతున్న డేవిడ్ వార్నర్ జట్టులో స్థానం నిలువుకోవడం అంతకంటే ఆశ్చర్యం కలిగిస్తుంది.

టోటల్ గా జట్టు ఎంపిక చూస్తే అనుభవానికి పెద్దపీట వేశారని తెలుస్తోంది. ఆస్ట్రేలియా జట్టు 2021లో టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలవగా, నాటి జట్టులోని 11 మందికి నేడు ఎంపిక చేసిన జట్టులో స్థానం కల్పించారు.

జట్టులో ప్రధాన పేసర్లుగా పాట్ కమిన్స్, జోష్ హేజెల్ వుడ్ కొనసాగుతారు. ఆల్ రౌండర్ కోటాలో మార్కస్ స్టొయినిస్, కామెరాన్ గ్రీన్ కూడా బౌలింగ్ బాధ్యతలు పంచుకుంటారు. జోష్ ఇంగ్లిస్, మాథ్యూ వేడ్ రూపంలో జట్టులో ఇద్దరు వికెట్ కీపర్లను ఎంపిక చేశారు.

ఆస్ట్రేలియా జట్టు...

మిచెల్ మార్ష్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్, కామెరాన్ గ్రీన్, గ్లెన్ మ్యాక్స్ వెల్, టిమ్ డేవిడ్, ఆష్టన్ అగర్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ వేడ్, మార్కస్ స్టొయినిస్, నాథన్ ఎల్లిస్, పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజెల్ వుడ్, ఆడమ్ జంపా.

ఈసారి టీ20 టోర్నీలో ఏకంగా 20 జట్లు పాల్గొంటుండడం విశేషం. పలు ఐసీసీ అసోసియేట్ దేశాల జట్లకు కూడా ఈ మెగా టోర్నీలో ఆడే అవకాశం కల్పించారు. టీ20 వరల్డ్ కప్ జూన్ 1 నుంచి 29 వరకు అమెరికా, వెస్టిండీస్ దేశాల్లో వివిధ వేదికల్లో జరగనుంది.

## హార్దిక్కు బిగ్ షాక్..ముంబై ప్లేయర్లకు జరిమానా



లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన ముంబై ఇండియన్స్కు మరో షాక్ తగిలింది. స్లో ఓవర్ రేట్ కారణంగా ముంబై ప్లేయర్లకు జరిమానా విధించారు. మంగళవారం లక్నోతో జరిగిన మ్యాచ్లో ముంబై నాలుగు వికెట్ల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 144 పరుగులు చేసింది.నెహాల్ వదేరా (46; 41 బంతుల్లో, 44, 26), టిమ్ డేవిడ్ (35; 18 బంతుల్లో, 34, 16) టాప్ స్కోరర్లు. మోహ్సిన్ ఖాన్ రెండు వికెట్లు (2/36) తీశాడు. అనంతరం ఛేదనలో లక్నో సూపర్ జెయింట్స్ స్వల్ప లక్ష్యం కోసం చెమటోడ్చింది. 19.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. మార్కస్ స్టొయినిస్ (62; 45 బంతుల్లో, 74, 26) అర్ధశతకంతో రాణించాడు. ముంబై బౌలర్లలో హార్దిక్ పాండ్య రెండు వికెట్లు (2/26) పడగొట్టాడు. అయితే లక్నో మ్యాచ్లో స్లో ఓవర్ రేట్ కారణంగా ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యకు రూ.24 లక్షల జరిమానా విధించారు. ఈ సీజన్లో హార్దిక్పై ఫైన్ విధించడం ఇది రెండోసారి. పంజాబ్ కింగ్స్తో జరిగిన మ్యాచ్ను ఆలస్యంగా కొనసాగించినందుకు హార్దిక్కు రూ.12 లక్షల ఫైన్ వేశారు. ఈ పొరపాటును మరోసారి పునరావృతం కావడంతో జరిమానాను రెట్టింపు చేశారు. అంతేగాక ముంబై ప్లేయర్లపై కూడా కొరడా ఝుళిపించారు.ఇంపాక్ట్ ప్లేయర్తో సహా ముంబై ఇండియన్స్ తుది జట్టు సభ్యులకు కూడా ఫైన్ వేశారు. రూ. 6 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతంలో ఏదీ తక్కువగా ఉంటే దాన్ని జరిమానాగా విధించామని ఐపీఎల్ నిర్వాహకులు తెలిపారు. కాగా, ఈ సీజన్లో ముంబై టీమ్ పేలవ ప్రదర్శన కొనసాగిస్తోంది.

# మలయాళంలో సంజూ శాంసన్ ఎమోషనల్ పోస్ట్



టీ20 ప్రపంచకప్ కోసం బీసీసీఐ ప్రకటించిన జట్టులో చోటుదక్కడంతో మలయాళీ ఆటగాడు సంజూ శాంసన్ సోషల్ మీడియాలో తన మొదటి రియాక్షన్ ఇచ్చాడు. మలయాళంలో ఇటీవల సూపర్ హిట్ అయిన మంజుమ్మల్ బాయ్స్ సినిమాలోని చెమట, కష్టం కుట్టిన చొక్కా అంటూ మొదలయ్యే పాట లిరిక్స్ ని షేర్ చేస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. ఈ మేరకు లిరిక్స్ తో కూడిన సూపర్ హిట్ పాటను తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నాడు. దీనిపై నెటిజన్లు, శాంసన్ అభిమానులు స్పందించారు. ఈ పాట సంజూ కోసం రాసిన సాహిత్యంలా ఉందని కామెంట్లు పెట్టారు.

టీ20 ప్రపంచకప్లో పాల్గొనే 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును సెలక్టర్లు సోమవారం సాయంత్రం ప్రకటించడం తెలిసిందే. ఈ జట్టులో రిషబ్ పంత్తో పాటు వికెట్ కీపర్గా సంజూ శాంసన్ చోటు దక్కించుకున్నాడు. 2011 వన్డే ప్రపంచకప్ తర్వాత ఓ మలయాళీ ఆటగాడు భారత్ తరవున ప్రపంచకప్ ఆడనుండటం ఇదే తొలిసారి. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ గా, వికెట్ కీపర్ బ్యాట్స్మన్ గా శాంసన్ చేస్తున్న అద్భుత ప్రదర్శన అతనికి ప్రపంచకప్ జట్టులో చోటు కల్పించింది.

చివరి క్షణం వరకు ఉత్కంఠతో ప్రపంచకప్ జట్టును సెలక్టర్లు ప్రకటించారు. రిషబ్ పంత్తో పాటు మరో కీపర్ బ్యాట్స్ మన్ కె. ఎల్. రాహుల్ ప్రపంచ కప్ జట్టులోకి వస్తాడనే అంచనాలు ఉండగా వాటిని తలకిందులు చేస్తూ శాంసన్ భారత జట్టులో చోటు సంపాదించాడు.

శాంసన్ 2015లో జింబాబ్వేతో మ్యాచ్ ద్వారా టీ20 అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టాడు. అయితే ధోనీ, పంత్, కేఎల్ రాహుల్ లాంటి వికెట్ కీపర్ బ్యాట్స్ మెన్ బాగా ఆడటం వల్ల అతనికి పెద్దగా అవకాశాలు లభించలేదు. ఇప్పటివరకు 25 ఇంటర్నేషనల్ టీ20లలో శాంసన్ కేవలం 374 పరుగులే చేశాడు. అందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. అతని బ్యాటింగ్ సగటు 18.70కాగా స్ట్రైక్ రేట్ 133.09గా ఉంది. అతని అత్యుత్తమ స్కోర్ 77.

కానీ ఐపీఎల్ లో మాత్రం శాంసన్ అదరగొడుతున్నాడు. మొత్తం 161 మ్యాచ్ లలో 30.96 సగటుతో 4,273 పరుగులు సాధించాడు. ఇందులో 3 సెంచరీలు, 24 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని బెస్ట్ స్కోర్ 119. ఇక ఐపీఎల్ 2024లో తన బ్యాటింగ్ మెరువులతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇప్పటివరకు 9 మ్యాచ్ లలో 77 సగటుతో 385 పరుగులు చేశాడు. ఇందులో 4 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## హార్దిక్ వల్లే ముంబైకి కష్టాలు : ఇర్ఫాన్ పఠాన్



ఐపీఎల్-2024లో ముంబై ఇండియన్స్ పేలవ ప్రదర్శన కొనసాగిస్తోంది. సీజన్ ఆరంభంలో ఆలస్యంగా గెలువు రుచి చూసిన ముంబై తాజాగా మరోసారి హ్యాట్రిక్ పరాజయాల్ని చవిచూసింది. మంగళవారం లక్నో సూపర్ జెయింట్స్తో జరిగిన మ్యాచ్లో ముంబై నాలుగు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. పది మ్యాచ్లు ఆడిన హార్దిక్ సేన కేవలం మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో అట్టడుగున నుంచి రెండో స్థానంలో నిలిచింది.నిన్నటి మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 144 పరుగులు చేసింది. నెహాల్ వదేరా (46; 41 బంతుల్లో, 44, 26), టిమ్ డేవిడ్ (35; 18 బంతుల్లో, 34, 16) టాప్ స్కోరర్లు. మోహ్సిన్ ఖాన్ రెండు వికెట్లు (2/36) తీశాడు. అనంతరం ఛేదనలో లక్నో సూపర్ జెయింట్స్ స్వల్ప లక్ష్యం కోసం చెమటోడ్చింది. 19.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. మార్కస్ స్టొయినిస్ (62; 45 బంతుల్లో, 74, 26) అర్ధశతకంతో రాణించాడు. ముంబై బౌలర్లలో హార్దిక్ పాండ్య రెండు వికెట్లు (2/26) పడగొట్టాడు. వికెట్ సాధించినప్పటికీ బుమ్రా నాలుగు ఓవర్లలో 17 పరుగులే ఇచ్చాడు. కాగా, ముంబై వరుస ఓటముల గురించి మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. గత సీజన్లో బుమ్రా లేనప్పటికీ ముంబై ప్లేఆఫ్స్ సీజన్ చేరిందని, కానీ ఈ సీజన్లో స్టార్ బౌలర్ ఉన్నప్పటికీ ఆ జట్టు విజయాలు సాధించలేకపోతుందని అన్నాడు. ముంబై పరాజయాలకు కెప్టెన్ హార్దిక్ పాండ్య కారణమని పఠాన్ పేర్కొన్నాడు.

## నవీన్ చంద్రకు దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ అవార్డు



ఇంపాక్ట్ స్టార్ నవీన్ చంద్ర మరో అద్భుతమైన ఘనత సాధించారు. ఈ ఏడాది దాదాసాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నారు. మంత్ ఆఫ్ మధు సినిమాలోని ఆయన అద్భుతమైన నటనకు గాను ఈ ప్రతిష్టాత్మకమైన పురస్కారం లభించింది. భారతీయ సినిమా చరిత్రలో దిగ్గజాలైన దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ పేరిట ఇవ్వబడే ఈ అవార్డు అందుకోవడం నవీన్ చంద్ర సత్తా ఏంటో నిరూపించింది. ఈ మంత్ అఫ్ మధు అమెజాన్ ప్రైమ్ అలాగే ఆహాలో స్ట్రీమింగ్ అవుతుంది. ఇది కేవలం అవార్డు మాత్రమే కాదు, నవీన్ చంద్ర టాలెంట్కు, సినిమా పట్ల ఆయనకున్న అంకితభావానికి గుర్తింపు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఆల్రెడీ ఒక స్టార్ అయిన నవీన్ చంద్ర.. 2011లో అందాల రాక్షసి సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత కంటెంట్లో బలం ఉన్న కథలనే ఎంచుకుంటూ, తెలుగు సినిమా ఫీల్డ్ని ఏలారు. ప్రస్తుతం గేమ్ ఛేంజర్ వంటి పాన్ ఇండియా సినిమాతో పాటు మరికొన్ని సినిమాల్లో నటిస్తూ దూసుకుపోతున్నారు. అంతేకాకుండా అమెజాన్ ప్రైమ్ లో విడుదలైన ఇన్స్పెక్టర్ రుషి వెబ్ సిరీస్తో డిజిటల్ వరల్డ్ని కూడా షేక్ చేస్తున్నారు. ఆయన ఇంకా ఎన్నో అద్భుతమైన పాత్రలతో, సినిమాలతో మనల్ని అలరించబోతున్నారు అందులో ఎటువంటి సందేహం లేదు.

## సమ్మర్‌కి పెర్ఫెక్ట్ ట్రీట్ 'ఆ ఒక్కటీ అడక్కు'



'ఆ ఒక్కటీ అడక్కు' ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా ఎంజాయ్ చేసే క్లీన్ ఎంటర్ టైనర్. ఈ సమ్మర్ కి పర్ఫెక్ట్ ట్రీట్. ఇందులోని కంటెంట్ ప్రేక్షకులని నవ్విస్తూనే ఎమోషనల్ గా కనెక్ట్ అవుతుంది: హీరో అల్లరి నరేష్

కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' తో రాబోతున్నారు. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తున్నారు. స్టార్ రైటర్ అబ్బూరి రవి చిత్రానికి డైలాగ్స్ అందించారు. అల్లరి నరేష్ చాలా కాలం తర్వాత చేస్తున్న కామెడీ ఎంటర్ టైనర్ కావడంతో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఈ సినిమా టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మే 3న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానున్న నేపథ్యంలో హీరో అల్లరి నరేష్ విలేకరులు సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.

**ఈ సినిమాకి నాన్నగారి క్లాసిక్ సినిమా 'ఆ ఒక్కటీ అడక్కు' టైటిల్ పెట్టడం ఎలా అనిపించింది ?**

-ఖచ్చితంగా బరువుగా వుంటుంది. ఆ సినిమాకి, దీనికి పోలిక పెడతారేమో అని కాస్త ఒత్తిడిగా అనిపించింది. అయితే ఆ సినిమాకి, ఈ సినిమాకి ఎటువంటి సంబంధం లేదు. రకరకాల పేర్లు అనుకున్నప్పుడు.. ఒక సందర్భంలో సడన్ గా 'ఆ ఒక్కటీ అడక్కు'అని వచ్చింది. నిజానికి ఈ కథకి ఈ టైటిల్ యాప్ట్. ఇందులో హీరోకి ఏజ్ బార్ అయినప్పటికీ పెళ్లి కాదు. అందరూ తనని పెళ్లి ఎప్పుడు, పప్పు అన్నం ఎప్పుడు పెడుతున్నావ్ అంటే చిరాకుతో చెప్పే డైలాగ్ 'ఆ ఒక్కటీ అడక్కు'.

**మళ్ళీ కామెడీ సబ్జెక్ట్ చేయడానికి కారణం ?**

-అన్నీ సమాంతరంగా చేయాలనే అలోచనతోనే వున్నాను. నాంది, మారేడుమిల్లి, ఉగ్రం, నా సామిరంగా దేనికవే భిన్నమైన సినిమాలు. కామెడీ కథలు బాగా నచ్చితేనే చేయాలని భావించాను. ప్రేక్షకుల అభిరుచి కూడా మారింది. కథలో కామెడీ వుంటేనే ప్రేక్షకులు ఆస్వాదిస్తున్నారు. ఇలాంటి సమయంలో మల్లి గారు ఈ కథతో వచ్చారు. నాకు చాలా నచ్చింది. పెళ్లి ని ఇప్పటివరకూ ఫన్ తో చూపించారు. ఐతే ఇందులో దాని వెనుక ఒక సమస్య, స్కామ్, పెళ్లి చుట్టూ జరుగుతున్న కోట్ల వ్యాపారంను వినోదాత్మకంగా చూపిస్తూనే మంచి సందేశం వుంటుంది. సినిమా అంతా ఎంటర్ టైనర్ గా వుంటుంది. చివరి రెండు రీళ్లలో ఎమోషనల్ టచ్ వుంటుంది.

**కొత్త దర్శకుడు ఈ కథ చెప్పినవుడు ఎలా అనిపించింది?**

-దర్శకుడు మల్లి ఈ కథ చెప్పినవుడు అందులోని పాయింట్ కి చాలా కనెక్ట్ అయ్యాను. నిజజీవితంలో జరిగిన చాలా సంఘటనలని పరిశోధించే ఈ కథని తయారు చేశారు. కథలో సహజత్వం వుట్టిపడుతుంది. కామెడీ లోనే చక్కని సందేశం వుంది. ప్రస్తుతం పెళ్లి చుట్టూ ఎలాంటి స్కామ్స్ జరుగుతున్నాయనేది ఇందులో చూపించిన తీరు ప్రేక్షకులని ఆలోజింపచేసేలా వుంటుంది. మల్లి ఈ కథని చాలా బలంగా రాసుకున్నారు. దీనికి రచయితగా అబ్బూరి రవిగారు తోడయ్యారు. కామెడీ, ఎమోషన్ అద్భుతంగా రాశారు.

**కామెడీ, మెసేజ్ ని ఎలా బ్యాలెన్స్ చేశారు ?**

-సినిమా ఆద్యంతం నవ్వులు పంచినప్పటికీ చివర్లో ఎదో మంచి సందేశం వుండాలి. కితకితలు కామెడీ సినిమానే. కానీ అందులో చూపించిన 'ఇన్నర్ బ్యూటీ' సందేశం ప్రేక్షకులకు అద్భుతంగా కనెక్ట్ అయ్యింది. నాన్నగారి సినిమాల్లో కూడా అంతర్లీనంగా మంచి సందేశం వుంటుంది. ఈ సినిమాలో చూపించే సందేశం కూడా ప్రేక్షకులని కదిలించేలా వుంటుంది.

**హీరోయిన్ ఫారియా అబ్దుల్లా గురించి ?**

-మల్లి గారు ఈ కథ అనుకున్నప్పుడే హీరోయిన్ ఫారియా అయితే జోడి బావుంటుందని అనుకున్నారు. ఫారియాకి కథ చెప్పడం, కథ నచ్చి చేయడం జరిగింది. తను సెట్స్ కి వచ్చిన తర్వాత అందరూ మా ఇద్దరి హైట్ గురించి మాట్లాడుకున్నారు. తొలిసారి యాపిల్ బాక్స్ ఎత్తు లేకుండా చేసిన సినిమా ఇది( నవ్వుతూ). తను అద్భుతమైన నటి. మంచి డ్యాన్సర్. చిన్న చిన్న కౌంటర్లు కామికల్ గా ఇచ్చిన తీరు నన్ను సర్ ప్రైజ్ చేసింది. తనకి మంచి కామెడీ సెన్స్ వుంది. మా జోడి కూడా చాలా బావుటుంది.

**చాలా రోజుల తర్వాత కామెడీ సినిమా చేయడం ఎలా అనిపించింది ?**

-కామెడీ చేసి నవ్వించడం చాలా కష్టం. ఈ మధ్య కొంచెం ఫైట్లు చేసి బెండు తీరిపోయింది ( నవ్వుతూ). మళ్ళీ కామెడీ చేయడం చాలా హ్యాపీగా వుంది. మళ్ళీ కామెడీ సినిమా చేయడం హోమ్ గ్రౌండ్ లో ఆడినట్లుగా వుంది(నవ్వుతూ). కామెడీకి ఇదివరకటికంటే ఆదరణ పెరిగింది. సామజవరగమన, డీజే టిల్లు లాంటి హ్యూమర్ వున్న సినిమాలు బాగా వర్క్ అవుట్ అవుతున్నాయి. కంటెంట్, హ్యూమర్ బావుంటే ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తున్నారు.

**నాన్న గారి 'ఆ ఒక్కటీ అడక్కు'లో బాల నటుడిగా చేశారు కదా మళ్ళీ ఆ టైటిల్ తో హీరోగా చేయడం ఎలా అనిపించింది ?**

-సమ్మర్ హాలీడేస్ కి నాన్నగారు షూటింగ్ లో వుంటే వైజాగ్ వెళ్లాను. అప్పుడు ఏమీ తెలీదు. నటించమంటే చేసేశాను. తర్వాత సినిమాల్లోకి వచ్చాను. ఈ రోజు అదే టైటిల్ తో సినిమా చేయడం ఫుల్ సర్కిల్ లా అనిపించింది. ఇప్పుడు చాల మంది అది ఈవీవీ గారి సూపర్ హిట్ టైటిల్ తెలుసా?అంటే.. నాకే కొంచెం టెన్షన్ వస్తుంది. అయితే టైటిల్ తప్పా ఆ సినిమాకి దీనికి ఎటువంటి సంబంధం లేదు. ఇందులో హీరో క్యారెక్టర్ చాలా గమ్మత్తుగా వుంటుంది. మ్యారేజ్ రిజిస్టర్ ఆఫీస్ లో పని చేస్తుంటాడు. అందరికీ పెళ్లిళ్ళు చేస్తుంటాడు కానీ తనకి పెళ్లి కాదు. అది ఇంకా ఫ్రస్ట్రేషన్ (నవ్వుతూ)

**కొత్తగా చేస్తున్న సినిమాలు ?**

-బచ్చల మల్లి షూటింగ్ జరుగుతోంది. మరో రెండు ప్రాజెక్ట్స్ కమిట్ అయ్యాను. త్వరలోనే చెబుతాను.

**డైరెక్షన్ ఎప్పుడు చేస్తారు ?**

-ప్రస్తుతం నా ద్రుష్టి నటనపైనే వుంది. దర్శకత్వం చేసే ఆలోచనలు ప్రస్తుతానికి లేవు. అందరూ సుడిగాడు 2 కోసం అడుగుతున్నారు. ఓ ఐడియా వచ్చింది. అది రాస్తున్నా.

**'పెళ్లి' అనేది యూనివర్సల్ పాయింట్ కదా.. ఈ సినిమా మిగతా భాషల్లో చేసే ఆలోచన ఉందా ?**

-నిజానికి రాజీవ్ గారికి ఈ ఆలోచన వుంది. బాలీవుడ్‌లో చేయాలని అనుకున్నారు.

# పుష్ప... పుష్ప... పుష్ప... పుష్పరాజ్ విడుదల

అదిరిపోయే సంగీతం... మెస్మరైజ్ చేసే విజువల్స్... హైక్లాస్ మేకింగ్.. ఊరమాస్ స్టెప్స్... క్లాప్ కొట్టించే ఐకాన్స్టార్ స్వాగ్... వినగానే వావ్ అనిపించే లిరిక్స్.. ఇలా ఒకటేమిటి.. వుష్ప... వుష్ప...వుష్ప.. వుష్పరాజ్.. నువ్వ గడ్డం అట్టా సవరిస్తుంటే.. దేశం దద్దరిలే.. ఈ పాట వింటూంటే అందరికి గూజ్బంప్స్.. ఇక ఐకాన్స్టార్ అభిమానుల సంబరం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.. ఎస్... అందరూ ఎంతో ఎదురుచూస్తున్న వుష్ప-2 ది రూల్ లోని తొలి లిరికల్ వీడియో వస్తున్న అప్డేట్ అది.. వుష్ప... వుష్ప...వుష్ప.. వుష్పరాజ్.. నువ్వ గడ్డం అట్టా సవరిస్తుంటే.. దేశం దద్దరిలే.. అనే లిరికల్ వీడియోను బుధవారం విడుదల చేశారు మేకర్స్... చంద్రబోస్ లిరిక్స్ అందించిన ఈ పాట హై మాసివ్గా పూర్తి కమర్షియల్గా సాంగ్గా వుంది. చిత్రంలో వుష్ప ది రూల్ను ఎలివేట్ చేసే విధంగా, వుష్ప క్యారెక్టరైజేషన్ మీద సాంగ్ వుంది. వినగానే అందరికి ఈ పాట ఎంతో నచ్చే విధంగా వుంది. విజయ్ పొల్లంకి, శ్రేష్టి వర్మ కొరియోగ్రఫీ అందించిన ఈ పాటను తెలుగుతో పాటు హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ భాషల్లో కూడా విడుదల చేశారు. తాజాగా వదిలిన ఈ పాటతో అటు ఐకాన్స్టార్ అభిమానులు, ఇటు వుష్ప ప్రేమికులు సంబరాల్లో వున్నారు.



## మహిమ చేసే మహిరా (మహిరా శర్మ)



బాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలైన మహిరా శర్మ ఏక్తా కపూర్ తో 2018 లో అరంగేట్రం చేసింది. గత ఏడాది వచ్చిన లెహంబర్గిన్ని లోని నటనకు గాను విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. అంతే కాకుండా గత ఏడాది వెబ్ షో బజావో లో కూడా సందడి చేసి ఓటీటీ ప్రేక్షకులను ఉర్రూతలూగించిన విషయం అందరికి తెల్సిందే. బుల్లి తెర సూపర్ హిట్ రియాల్టీ షో హిందీ బిగ్ బాస్ సీజన్ 13 లో కూడా ఈ అమ్మడు సందడి చేసింది. అంతే కాకుండా సీజన్ లో మహిరా ఫైనలిస్ట్ గా కూడా నిలిచింది. బిగ్ బాస్ కి ముందు కూడా బుల్లితెర ప్రేక్షకులకు మహిరా వినోదాల విందును సీరియల్స్ ద్వారా అందించి ఆకట్టుకుంది. నాగిన్, ఏక్తా కపూర్ షో లతో పాటు ఎన్నో మ్యూజిక్ వీడియోల్లో కనిపించింది. రెగ్యులర్ గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేస్తూ నెటిజన్స్ ను ఆకట్టుకునే మహిరా మరోసారి తన క్లీ వేజ్ షో అందాలను చూపిస్తూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. ఈసారి సైడ్ యాంగిల్ లో స్కిన్ షో చేసి చూపు తిప్పుకోనివ్వడం లేదు. ముద్దుగుమ్మ మహిరా శర్మ యొక్క ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నటిగా మెల్ల మెల్లగా ఇండస్ట్రీలో బిజీ అవుతున్న ఈ అమ్మడు ఇప్పుడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా సినిమాలతో కూడా బిజీ అయ్యే అకవాశాలు ఉన్నాయి.

## పడమటి కొండల్లో హీరోయిన్ యశస్వి శ్రీనివాస్ ఫస్ట్ లుక్



శ్రీదేవి క్రియేషన్స్ బ్యానర్ పై విన్విత ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ ద్వారా జయకృష్ణ దురుగడ్డ నిర్మాతగా ఈ పడమటి కొండల్లో చిత్ర నిర్మాణం జరిగింది. ఈ సినిమాకి దర్శకత్వం వహించిన నరేష్ పెంట, సంగీతాన్ని కూడా అందించారు. ఈ సినిమాకి సంబంధించిన హీరో ఫస్ట్ లుక్ పోస్టర్ని ఇటీవలే సాయిధరమ్ తేజ్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన హీరోయిన్ యశస్వి శ్రీనివాస్ ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. యశస్వి శ్రీనివాస్ ఈ సినిమాలో మైన పాత్రలో కనిపించబోతున్నారు. ఎర్ర రంగు చీరలో జుట్టు విరబోసుకుని చేతిలో కత్తి పట్టుకున్న కాళీమాత లాగా ఉన్న శ్రావ్య రెడ్డి ఫస్ట్ లుక్ సినిమా పైన అంచనాలను పెంచేస్తోంది. పడమటి కొండల్లో సినిమాతో సరి కొత్త ఎక్స్పీరియన్స్ ని ప్రేక్షకులు పొందుతారని, ఈ చిత్రానికి ఒక మార్క్ ఉంటుంది అని, భవిష్యత్తులో మరిన్ని అప్డేట్స్ తో ప్రేక్షకుల ముందుకు వస్తామని చిత్ర యూనిట్ వెల్లడించింది.

## యూనిక్ కాన్సెప్ట్‌తో రియల్ కమర్షియల్ మూవీ 'ప్రసన్న వదనం'

యంగ్ ట్యాలెంటెడ్ సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్ ప్రసన్న వదనం'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్ గా పని చేసిన అర్జున్ వై కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని జెఎస్ మణికంఠ, టి ఆర్ ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాధాకృష్ణ, రాశి సింగ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల ఈ సినిమా టీజర్, ట్రైలర్ సాంగ్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మే3న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా హీరో సుహాస్ మాట్లాడుతూ..ప్రసన్న వదనం మే3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. నిన్ననే ఫస్ట్ కాపీ చూశాం. సినిమా థౌజండ్ పర్సెంట్ బ్లాక్ బస్టర్. ఇందులో డౌట్ లేదు. చాలా కాన్ఫిడెంట్ గా వున్నాం. నా సినిమాలు మౌత్ టాక్ వలన వెళ్తాయి కాబట్టి తొందరగా ఎవరికి కుదిరితే వారు సినిమా చూసి మిగతా వారికి చెప్పాలి. ఇంతకుముందు సినిమాల కంటే ఈ సినిమా చాలా బాగా రన్ అవుతుందని భావిస్తున్నాను. ప్రేక్షులకు చాలా తృప్తిని ఇచ్చే సినిమా ఇది. సీట్ ఎడ్జ్ లో కూర్చుని సినిమా చూస్తారు. అదిరిపోయిందని క్లాప్స్ కొడతారు' అన్నారు. దర్శకుడు అర్జున్ మాట్లాడుతూ.. ఇది దర్శకుడిగా నా మొదటి చిత్రం. సినిమా చాలా బావొచ్చింది. ఫస్ట్ కాపీ చూశాం. థియేటర్స్ లో చూడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఇది యూనిక్ కాన్సెప్ట్ తో రియల్ కమర్షియల్ ఫిల్మ్. ఫన్, థ్రిల్ రోమాన్స్, ఎమోషన్స్ అన్ని ఎలిమెంట్స్ వుంటాయి. సుహాస్ అద్భుతంగా చేశారు. సినిమా తప్పకుండా అందరినీ అలరిస్తుంది. అందరూ వచ్చి థియేటర్స్ లో చూడాలి' అని కోరారు.



## మే 10న ఆరంభం విడుదల



మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటించిన సినిమా ఆరంభం. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మించారు. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహించారు. ఎమోషనల్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఆరంభం సినిమా మే 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఇవాళ ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు అజయ్ నాగ్ మాట్లాడుతూ – కన్నడ నవల ఆధారంగా ఈ మూవీకి స్క్రిప్ట్ చేశాను. ఆ నవల రాసింది నా మిత్రుడే. లాక్ డౌన్ టైమ్ లో మా సొంతూరు వెళ్లి కథ సిద్ధం చేసుకున్నా. ప్రొడ్యూసర్ గురించి చూస్తున్న టైమ్ లో నా కామన్ ఫ్రెండ్ ద్వారా అభిషేక్ పరిచయం అయ్యారు. అలా ఈ మూవీ బిగిన్ అయ్యింది. మేమంతా కొత్త వాళ్లం. షూటింగ్ ఎలా చేయాలో తెలుసు గానీ ఆర్టిస్టులను కంఫర్ట్ గా ఉంచడం ఎలాగో తెలియదు. వెస్ట్రన్ ఘాట్స్ లొకేషన్స్ లో షూట్ చేశాం. మా కొత్త టీమ్ తో ఇబ్బందులు ఉన్నా ఆర్టిస్టులు అంతా సపోర్ట్ చేశారు. ఆరంభం సినిమా కథను లైన్ గా చెప్పాలంటే ఇద్దరు ఖైదీలు జైలు నుంచి తప్పించుకుంటారు. వారి కేసు ఇన్వెస్టిగేషన్ కోసం ఇద్దరు డిటెక్టివ్ లు రంగంలోకి దిగుతారు. వారికి ఒక డైరీ దొరుకుతుంది. ఖైదీల గురించి ఆ డైరీలో ఏముంది. వాళ్లు దొరికారా లేదా అనే ఇంట్రెస్టింగ్ గా సాగే స్టోరీ. మెయిన్ గా సినిమాలో డ్రామా ఉంటుంది. ఒక జానర్ లో కాకుండా వివిధ జానర్స్ లో ఉండే మూవీ ఇది. కన్నడలో ఈ నవల పాపులర్ అందుకే కన్నడలో కాకుండా తెలుగులో ఈ సినిమా చేశాం. తెలుగులో రిలీజ్ తర్వాత ఇతర భాషల్లోకి సినిమాను తీసుకెళ్తాం. అన్నారు.

## దర్శిని ట్రైలర్ విడుదల

వి 4 సినీ క్రియేషన్స్ పతాకం పై వికాస్ మరియు శాంతి హీరో హీరోయిన్ గా డాక్టర్ ప్రదీప్ అల్లు దర్శకత్వం లో డాక్టర్ ఎల్ వి సూర్యం నిర్మించిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ చిత్రం దర్శిని. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో విడుదలకు సిద్ధంగా ఉంది. అయితే ఈ రోజు ఈ చిత్రం యొక్క థియేట్రికల్ ట్రైలర్ ను కె ఎల్ దామోదర్ ప్రసాద్ గారు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల క్రితం ఈ దర్శిని టీం వాళ్ళు ఫిలిం ఛాంబర్ దగ్గర నన్ను కలిశారు. ఉన్నత చదువులు చదివి డాక్టరేట్ పొంది ప్రొఫెసర్స్ గా రాణించి ఇప్పుడు దర్శిని అనే ఒక సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ చిత్రం తో చిత్ర పరిశ్రమకు పరిచయం కాబోతున్నారు. నన్ను మొదటి పోస్టర్ ను విడుదల చేయమన్నారు. వైజాగ్ లో ఒక ఈవెంట్ లో దర్శిని చిత్ర మొదటి పోస్టర్ ను విడుదల చేశాను. తర్వాత వీళ్ళ ప్యాషన్ నచ్చి సినిమా చూసాను, కాన్సెప్ట్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. తక్కువ బడ్జెట్ లో చాలా మంచి సినిమా తీశారు. త్వరలో విడుదల కాబోతుంది, విజయం సాధించాలి అని కోరుకున్నారు. నిర్మాత డాక్టర్ ఎల్ వి సూర్యం మాట్లాడుతూ మాకు ఈ సినిమా ఫీల్డ్ కొత్త, కానీ సినిమా మీద ఉన్న ప్యాషన్ తో దర్శిని చిత్రాన్ని నిర్మించాం. ఈ ప్రయాణంలో మాకు బాగా సపోర్ట్ గా నిలిచిన మొదటి వ్యక్తి కె ఎల్ దామోదర్ ప్రసాద్ గారు. మాకు సపోర్ట్ గా నిలిచిన దామోదర్ ప్రసాద్ గారికి ధన్యవాదాలు. మా దర్శకుడు డాక్టర్ ప్రదీప్ అల్లు ఈ చిత్రానికి ప్రాణం పెట్టి పని చేసాడు. మంచి టాలెంట్ ఉన్న దర్శకుడు. ఈ దర్శిని చిత్రంలో మూడు ముఖ్య పాత్రలు, జీవితం మీద అసంతృప్తిగా ఉన్న ముగ్గురు కి ఎలాంటి పరిస్థితులు వచ్చాయి అనేదే మా చిత్ర కథ. సినిమా చాలా బాగా వచ్చింది. మంచి కామెడీ, ఎమోషన్, లవ్ అని అంశాలు మా చిత్రాల్లో ఉన్నాయి. మే నెలలో విడుదల చేస్తాం అని తెలిపారు. దర్శకుడు డాక్టర్ ప్రదీప్ అల్లు మాట్లాడుతూ కె ఎల్ దామోదర్ ప్రసాద్ గారు మా గాడ్ ఫాథర్. మాకు చాలా బాగా సపోర్ట్ చేశారు. మా నిర్మాత, మా కో డైరెక్టర్, మా హీరో, హీరోయిన్ మేము అందరం ఇప్పుడు ఒక ఫామిలీ. అందరం సొంత సినిమా గా పని చేసాం. సినిమా చాలా బాగా వచ్చింది, మే నెలలో విడుదల అవుతుంది. అందరికి నచ్చుతుంది అని కోరుకున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.